సంపుటి-1, సంచిక-4
15వ శాసనసభ
11వ సమావేశము

వెల : రూ.17-00
సెప్టెంబరు 27, 2023
బుధవారం
(శక సంవత్సరము-1945
భాద్రపద-13)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

విషయసూచిక


| క్రమ సంఖ్య | విషయం | | పేజీ నం. |
|---|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు)<br>(COMMENCEMENT OF THE HOUSE) | ..... | 1 |
| 2. | ప్రశ్నోత్తరాలు<br>(QUESTION HOUR) | ..... | 2 – 51 |
| 3. | గౌరవ సభాపతిచే ప్రకటన<br>(ANNOUNCEMENT BY THE HON'BLE SPEAKER) | ..... | 51 |
| 4. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు<br>(PAPERS LAID ON THE TABLE) | ..... | 52 – 54 |
| 5. | 2023-2024 సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాలు<br>(SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2023-24) | ..... | 54 |
| 6. | ప్రభుత్వ బిల్లులు<br>(GOVERNMENT BILLS) | ..... | 55 – 82 |
| 7. | ప్రభుత్వ తీర్మానం<br>(GOVERNMENT RESOLUTION) | ..... | 82 – 84 |
| 8. | గౌరవ సభాపతిచే ప్రకటన<br>(ANNOUNCEMENT BY THE HON'BLE SPEAKER) | ..... | 84 |
| 9. | లఘు చర్చ<br>(సీఆర్‌డీఏ-అంతరవలయ రహదారి వరుస (అలైన్‌మెంట్) మార్చుటలో అవినీతి)<br>(SHORT DISCUSSION)<br>(CRDA – CORRUPTION IN CHAINGING THE ALIGNMENT OF INNER RING ROAD) | ..... | 84 – 109 |


J.No. 43/89

10. గణాంకాల పట్టిక ..... 110
(STATISTICS)
11. సభ నిరవధిక వాయిదా (సా.గం.4.52ని.లకు) ..... 110
(SINE DIE)
12. అనుబంధం (ANNEXURE) .....111 - 158

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రిసైడింగ్ ఆఫీసర్స్

| | | |
|---|---|---|
| గౌరవ సభాపతి | : | శ్రీ తమ్మినేని సీతారాం |
| గౌరవ ఉప సభాపతి | : | శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి |
| ప్యానల్ చైర్మెన్ | : | శ్రీ యన్.ప్రసన్న కుమార్‌రెడ్డి |
| | | శ్రీ చింతల రామచంద్రారెడ్డి |
| | | శ్రీమతి విశ్వాసరాయి కళావతి |
| | | డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి |

## శాసనమండలి అధికారులు

| | | |
|---|---|---|
| సెక్రటరీ జనరల్ | : | డా.పి.పి.కె.రామాచార్యులు |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎం.విజయరాజు |
| | | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ కె.రాజ కుమార్ |
| | | శ్రీమతి ఆర్.వనితారాణి |
| | | శ్రీ కె.వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి.జగన్‌మోహన్‌రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి కె.భారతి |
| | | శ్రీమతి డి.విజయ కుమారి |
| | | శ్రీమతి జి.భారతలక్ష్మి |
| | | శ్రీ ఆర్.శ్రీనివాసరావు |
| | | శ్రీమతి వై.వి.రజని |
| | | శ్రీ వి.విశ్వనాధం |
| | | శ్రీ ఎం.ఈశ్వరరావు |
| | | శ్రీమతి ఎస్.ఇందిరా కుమారి |
| | | శ్రీ డి.వి.రమణయ్య |
| | | శ్రీ వి.బిక్షం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ బబ్బూరి వెంకటకృష్ణ |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## బుధవారం, సెప్టెంబరు 27, 2023

(సభ ఉ.9.00 గం.లకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

****

<u>ప్రశ్నోత్తరాలు (QUESTION HOUR):</u>

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER):** ఈరోజు చాలా బిజినెస్ ఉంది. I am requesting the House. టీడీపీవారు రాలేదు కాబట్టి ఇప్పుడున్న క్వశ్చన్స్ ఆటోమేటిగ్గా అయిపోతాయి. రెండవది జీరో అవర్ కొరకు సభ్యుల నుంచి ఒత్తిడి ఉంది కాబట్టి అందరూ సహకరిస్తే జీరో అవర్‌కు టైం ఇవ్వవలసిన అవసరముంది. ఎవరైతే క్వశ్చన్స్ వేశారో, వారు సింగిల్ సప్లిమెంటరీతో క్వశ్చన్ అవర్ పూర్తి చేస్తే జీరో అవర్‌కు వెళదామని ఆలోచిస్తున్నాను. మీరు ok అంటే I will go ahead. ప్రశ్న నం.2028

**అల్పసంఖ్యాక వర్గాలకు సంక్షేమ పథకాలు**

**WELFARE SCHEMES FOR MINORITIES**

**ప్రశ్న నం.2028(41)**

**సర్వశ్రీ అబ్దుల్ హాఫీజ్ ఖాన్, మొహమ్మద్ ముస్తఫా షేక్, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, ఎం.నవాజ్ బాషా, ఎమ్మెల్యేలు.**

**SARVASRI ABDUL HAFEEZ KHAN, MOHAMMAD MUSTHAFA SHAIK, RACHAMALLU SIVAPRASADREDDY, M.NAWAZ BASHA, MLAs.**

**గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (మైనారిటీల సంక్షేమం)గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

(అ) రాష్ట్రంలోని అల్పసంఖ్యాక వర్గాల వారికి ఏవైనా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

(ఇ) 2019 నుండి ఇప్పటివరకు అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమానికి ఖర్చు చేసిన మొత్తం ఎంత?

**గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి, మైనారిటీల సంక్షేమం (శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి) :**

**HON'BLE DEPUTY CHIEF MINISTER (MINORITIES WELFARE) (SRI AMZATH BASHA SHAIK BEPARI):**

(అ) అవునండీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం ఇమామ్‌లు, మౌజాన్‌లు, పాస్టర్లకు గౌరవవేతనం/ప్రోత్సాహకాల వంటివి, నవరత్నాల పథకాల క్రింద జగనన్న

అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన, జగనన్న విదేశీ విద్యాదీవెన, షాదీతోఫా, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత మొదలగు పథకాలను అమలు చేస్తున్నది.

(ఆ) వివరాలను అనుబంధంగా సభాసమక్షంలో ఉంచడమైనది.

(ఇ) 2019 నుండి 2023 వరకు సుమారు 50,07,259 మంది మైనారిటీ లబ్ధిదారులు ప్రయోజనం పొందారు, ₹23,167.93కోట్లు (డీబీటీ విధానంలో ₹12,366.91కోట్లు + నాన్–డీబీటీ విధానంలో ₹10,801.02కోట్లు) మొత్తం మైనారిటీల సంక్షేమ కోసం ఖర్చు చేయడమైనది.

**అనుబంధం**

| వరుస సంఖ్య | పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | మొత్తం (₹కోట్లలో) |
|---|---|---|---|
| **ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ)** | | | |
| 1 | జగనన్న అమ్మఒడి | 306078 | 1806.27 |
| 2 | జగనన్న విద్యాదీవెన | 199527 | 736.15 |
| 3 | జగనన్న వసతిదీవెన | 183850 | 302.05 |
| 4 | జగనన్న విదేశీ విద్యాదీవెన | 134 | 23.27 |
| 5 | వైఎస్ఆర్ రైతు భరోసా | 65481 | 1025.80 |
| 6 | వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు (రైతులు) | 103536 | 26.89 |
| 7 | డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉచిత పంట బీమా | 54903 | 141.11 |
| 8 | రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 19422 | 41.62 |
| 9 | మత్స్యకార భరోసా | 850 | 1.79 |
| 10 | వైఎస్ఆర్ 'సున్నా' వడ్డీ (ఎస్ హెచ్ జీలు) | 421462 | 317.29 |
| 11 | వై.ఎస్.ఆర్ పింఛను కానుక | 346310 | 4309.79 |
| 12 | వైఎస్ఆర్ చేయూత | 220978 | 1192.66 |
| 13 | వైఎస్ఆర్ ఆసరా | 169412 | 1019.91 |
| 14 | వైఎస్ఆర్ బీమా | 8836 | 131.46 |
| 15 | వైఎస్ఆర్ నేతన్న నేస్తం | 3458 | 22.66 |
| 16 | జగనన్న చేదోడు (రజకులు, దర్జీలు, నాయీబ్రాహ్మణులు) | 17434 | 53.04 |
| 17 | వైఎస్ఆర్ లా నేస్తం | 112 | 0.56 |

| | | | |
|---|---|---|---|
| 18 | వైఎస్ఆర్ వాహనమిత్ర | 30165 | 108.84 |
| 19 | డా.వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా | 85427 | 65.99 |
| 20 | అగ్రిగోల్డ్ | 43680 | 38.03 |
| 21 | ఇమామ్‌లు, మౌజాన్ (మసీదులు)లకు గౌరవవేతనం | 4980 | 300.68 |
| 22 | పాస్టర్‌లకు గౌరవ వేతనం (చర్చ్‌లకు) | 8427 | 48.21 |
| 23 | హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం | 3529 | 19.54 |
| 24 | జెరూసలేం యాత్రికులకు ఆర్థిక సహాయం | 1192 | 6.84 |
| 25 | అర్చకులకు/ఇమామ్‌లకు/మౌజాన్‌లకు/పాస్టర్లకు ఒకసారి ఆర్థిక సహాయం | 43487 | 20.74 |
| 26 | తెల్లరేషన్ కార్డుదారులకు ప్రత్యేక కొవిడ్ సహాయం | 810320 | 81.03 |
| 27 | డా.వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ | 151232 | 486.22 |
| 28 | వైఎస్ఆర్ కళ్యాణమస్తు/షాదీతోఫా | 3994 | 38.47 |
| **డీబీటీ మొత్తం** | | 3308216 | 12366.91 |
| **నాన్ డీబీటీ** | | | |
| **29** | జగనన్న తోడు (రుణం, వడ్డీ) | 9944 | 14.70 |
| **30** | జగనన్న గోరుముద్ద | 216339 | 139.83 |
| **31** | వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ | 263785 | 513.46 |
| **32** | జగనన్న విద్యాకానుక | 325562 | 225.47 |
| **33** | గృహనిర్మాణం | 136888 | 3519.20 |
| **34** | ఇంటి స్థలాలకు భూసేకరణ, అభివృద్ధికి పరిహారం చెల్లించబడింది | 252232 | 6305.80 |
| **35** | వైఎస్ఆర్ కంటి వెలుగు | 456466 | 6.48 |
| **36** | బైజూస్ కంటెంట్‌తో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ | 23965 | 31.69 |
| **37** | మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్స్ | 556 | 31.45 |
| **38** | విద్యాభివృద్ధి, ఉపాధి కల్పన కోసం వివిధ శిక్షణా కార్యక్రమాలను చేపట్టేందుకు ఏపీసీఇడీఎంకు ఆర్థిక సహాయం | 13306 | 12.94 |
| **నాన్–డీబీటీ మొత్తం** | | 1699043 | 10801.02 |
| **వెరశి మొత్తం(డీబీటీ + నాన్‌డీబీటీ)** | | 5007259 | 23167.93 |

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి (SRI CHINTALA RAMACHANDRAREDDY) (పీలేరు):** అధ్యక్షా, వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారు మైనారిటీల జీవితాలలో వెలుగును నింపారు. అనుబంధంలో చూస్తే మైనారిటీ కుటుంబాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 38 పథకాలు అమలుచేస్తోంది. శాసనసభ్యులు నియోజకవర్గంలోని గ్రామాలకు వెళ్ళినప్పుడు మైనారిటీ సోదరుల కుటుంబాలు, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారు తప్ప మైనారిటీలను ఏ ప్రభుత్వమూ గుర్తించలేదు, ఆయన మైనారిటీలకు సముచిత స్థానం కల్పించారంటున్నారు. ఇంతవరకు మసీదులలో ప్రార్థనలు చేసే ఇమామ్‌లకు, మౌజాన్‌లకు, చర్చ్‌లలో పాస్టర్లకు ఏ ప్రభుత్వమూ ఇవ్వని గౌరవ వేతనం ఇవ్వడం ద్వారా ప్రార్థనా మందిరాల నిర్వహణ సజావుగా జరుగుతుందనే ఉద్దేశం చాలా గొప్పది, అది అభినందనీయం. మైనారిటీ కుటుంబాల్లోని పిల్లలు పాఠశాలలకు వెళుతున్నారంటే అందుకు ప్రధాన కారణం జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన, జగనన్న విదేశీ విద్యాదీవెన. ఆ పథకాలు వారికి చాలా దోహదపడుతున్నాయి. మైనారిటీలలో పిల్లలను ఐదారు తరగతులలోనే చదువు నిలిపేసేవారు. జగన్మోహన్ రెడ్డిగారు పథకాలు ప్రారంభించిన తరవాత మైనారిటీలు వారి పిల్లలు కూడా చదువుకొని ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని, వారి జీవితాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని, జీవనప్రమాణాలు పెంచుకోవాలనే ఆశ వారికి జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం వచ్చాక కలిగిందనడం నిస్పష్టం. ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలను నిర్వహించడం చాలా గొప్ప విషయం. అనుబంధంలో 38 అంశాలు ఉన్నాయి.

**మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER):** ప్రశ్న రూపంలో అడగండి.

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి (SRI CHINTALA RAMACHANDRAREDDY):** అధ్యక్షా, పీలేరు నియోజకవర్గంలో సుమారు 35,000 మంది మైనారిటీ ఓటర్లు ఉన్నారు. పీలేరు నియోజకవర్గ కేంద్రంలో ప్రధానంగా బాలికలు ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుకోవాలంటే తిరుపతి, విజయవాడ, ఇతర దూరప్రాంతాలకు లేదా కార్పొరేట్ కళాశాలకు వెళ్ళాలి. ప్రధానంగా పీలేరులోని మైనారిటీ బాలికలకు రెసిడెన్షియల్ పాఠశాల కావాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముస్లిం బాలికలను భద్రత ఉండదని చదువు కోసం బయటకు పంపించడం తక్కువ. రెసిడెన్షియల్ కళాశాలలు ప్రారంభిస్తే వారు ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుకోవడానికి సౌకర్యంగా ఉంటుందని తమ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. పీలేరు నియోజకవర్గ కేంద్రంలో మైనారిటీ బాలికలకు గురుకుల కళాశాలను కచ్చితంగా ప్రారంభించాలని మనవిచేస్తున్నాను. మంత్రిగారు దయతో దీని మీద ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని మన్నించాలని మనవిచేస్తున్నాను.

**శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI):** అధ్యక్షా, మైనారిటీ సంక్షేమమంటే మనందరికీ గుర్తొచ్చేది నాడు దివంగత మహానేత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డిగారు, నేడు మనందరి ప్రియతమ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్

పథకం కింద 134మందికి ₹23.27కోట్లు, వై.ఎస్సార్ రైతు భరోసా కింద 65,481మంది రైతు సోదరులకు ₹1,025.80కోట్లు, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాల కింద 1,03,536మందికి గాను ₹26.89కోట్లు, వైఎస్సార్ ఉచిత పంట బీమా కింద 54,903 మందికి ₹104.11కోట్లు, వైఎస్సార్ ఇన్‌పుట్ సబ్సిడీ కింద 19,422 మందికి గాను 41.62కోట్లు, మత్స్యకార భరోసా కింద 850మందికి 1.79కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద 4,21,462 మందికి గాను ₹317.29కోట్లు, వైఎస్సార్ పింఛను కానుక కింద ప్రతి నెలా 3,46,310 మంది అవ్వ తాతలకు, వితంతువులకు, వికలాంగులకు, అందరికీ ₹4,309.79కోట్లు, వైఎస్సార్ చేయూత పథకం కింద 2,20,978మందికి ₹1192.66కోట్లు, వైఎస్సార్ ఆసరా పథకం కింద 1,69,412 మందికి ₹1,019.91కోట్లు, వైఎస్సార్ బీమా కింద 8,836మందికి ₹131.46కోట్లు, వైఎస్సార్ నేతన్న నేస్తం కింద 3,458 మందికి ₹22.66కోట్లు, జగనన్న చేదోడు పథకం కింద 17,434మందికి ₹53.04కోట్లు, వైఎస్సార్ లా నేస్తం కింద 112మందికి ₹56లక్షలు, వైఎస్సార్ వాహనమిత్ర పథకం కింద 30,165మందికి ₹108.84కోట్లు, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద 85,427మందికి ₹65.99కోట్లు, అగ్రి గోల్డ్ బాధితులకు ఆర్థిక సహాయం కింద 43,680మందికి ₹38కోట్లు విడుదల చేయడం జరిగింది. మసీదులలో సేవలు అందించే ఇమామ్‌లు, మౌజాన్‌లకు నెలసరి గౌరవ వేతనం కింద గత ప్రభుత్వం వదలివేసిన ₹12కోట్ల బకాయిలు చెల్లిస్తూ ప్రతి నెల 5000 మసీదులకు ₹300కోట్లు విడుదల చేయడం జరిగింది. చర్చిలలో సేవలందించే పాస్టర్లకు కూడా మొట్టమొదటిసారిగా గౌరవవేతనం కింద 8,427 చర్చిలకు ₹48.21కోట్లు విడుదల చేయడం జరిగింది.

అధ్యక్షా, పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఆర్థిక సహాయం కింద 3,529మందికి ₹19.54కోట్లు, పవిత్ర జెరూసలెం యాత్రికులకు ఆర్థిక సహాయం కింద 1,192మందికి గాను ₹6.84కోట్లు, కొవిడ్ కష్టకాలంలో కూడా సేవలందించిన ఇమామ్‌లు, మౌజాన్‌లకు, పాస్టర్లకు ఒన్‌టైమ్ అసిస్టెంట్ కింద 43,487మందికి గాను ₹20.74కోట్లు విడుదల చేయడమైంది. కొవిడ్ కష్టకాలంలో తెల్లకార్డు కలిగిన 8,10,320 మైనారిటీల కుటుంబాలకు ₹81.03కోట్లు విడుదల చేయడమైంది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద 1,51,232మందికి ₹486.22కోట్లు, వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీతోఫా కింద 3,994 మందికి గాను ₹38.47కోట్లు మొత్తం డీబీటీ కింద ఖర్చు చేశాం.

అధ్యక్షా, అంతేకాకుండా నాన్-డీబీటీ ద్వారా జగనన్న తోడు కింద 9,944 మందికి ₹14.70కోట్లు, జగనన్న గోరుముద్ద పథకం కింద 2,16,339 మంది విద్యార్థులకు ₹139.83కోట్లు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద 2,63,785 గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ₹513.46కోట్లు, జగనన్న విద్యాకానుక కింద 3,25,562 మంది విద్యార్థులకు ₹225.47కోట్లు, జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 1,36,888 లబ్ధిదారులకు ₹3,519కోట్లు ఖర్చు చేశాం. గతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటే ప్రభుత్వ స్థలాలు ఉంటేనే ఇళ్ల పట్టాలు ఇచ్చే పరిస్థితి ఉండేది. జగనన్న కాలనీల స్థల సేకరణలో చరిత్రలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా పట్టాభూములు కొనుగోలు చేసి

పథకం కింద 134మందికి ₹23.27కోట్లు, వై.ఎస్సార్ రైతు భరోసా కింద 65,481మంది రైతు సోదరులకు ₹1,025.80కోట్లు, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాల కింద 1,03,536మందికి గాను ₹26.89కోట్లు, వైఎస్సార్ ఉచిత పంట బీమా కింద 54,903 మందికి ₹104.11కోట్లు, వైఎస్సార్ ఇన్‌పుట్ సబ్సిడీ కింద 19,422 మందికి గాను 41.62కోట్లు, మత్స్యకార భరోసా కింద 850మందికి 1.79కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద 4,21,462 మందికి గాను ₹317.29కోట్లు, వైఎస్సార్ పింఛను కానుక కింద ప్రతి నెలా 3,46,310 మంది అవ్వ తాతలకు, వితంతువులకు, వికలాంగులకు, అందరికీ ₹4,309.79కోట్లు, వైఎస్సార్ చేయూత పథకం కింద 2,20,978మందికి ₹1192.66కోట్లు, వైఎస్సార్ ఆసరా పథకం కింద 1,69,412 మందికి ₹1,019.91కోట్లు, వైఎస్సార్ బీమా కింద 8,836మందికి ₹131.46కోట్లు, వైఎస్సార్ నేతన్న నేస్తం కింద 3,458 మందికి ₹22.66కోట్లు, జగనన్న చేదోడు పథకం కింద 17,434మందికి ₹53.04కోట్లు, వైఎస్సార్ లా నేస్తం కింద 112మందికి ₹56లక్షలు, వైఎస్సార్ వాహనమిత్ర పథకం కింద 30,165మందికి ₹108.84కోట్లు, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద 85,427మందికి ₹65.99కోట్లు, అగ్రి గోల్డ్ బాధితులకు ఆర్థిక సహాయం కింద 43,680మందికి ₹38కోట్లు విడుదల చేయడం జరిగింది. మసీదులలో సేవలు అందించే ఇమామ్‌లు, మౌజాన్‌లకు నెలసరి గౌరవ వేతనం కింద గత ప్రభుత్వం వదలివేసిన ₹12కోట్ల బకాయిలు చెల్లిస్తూ ప్రతి నెల 5000 మసీదులకు ₹300కోట్లు విడుదల చేయడం జరిగింది. చర్చిలలో సేవలందించే పాస్టర్లకు కూడా మొట్టమొదటిసారిగా గౌరవవేతనం కింద 8,427 చర్చిలకు ₹48.21కోట్లు విడుదల చేయడం జరిగింది.

అధ్యక్షా, పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఆర్థిక సహాయం కింద 3,529మందికి ₹19.54కోట్లు, పవిత్ర జెరూసలెం యాత్రికులకు ఆర్థిక సహాయం కింద 1,192మందికి గాను ₹6.84కోట్లు, కొవిడ్ కష్టకాలంలో కూడా సేవలందించిన ఇమామ్‌లు, మౌజాన్‌లకు, పాస్టర్లకు ఒన్‌టైమ్ అసిస్టెంట్ కింద 43,487మందికి గాను ₹20.74కోట్లు విడుదల చేయడమైంది. కొవిడ్ కష్టకాలంలో తెల్లకార్డు కలిగిన 8,10,320 మైనారిటీల కుటుంబాలకు ₹81.03కోట్లు విడుదల చేయడమైంది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద 1,51,232మందికి ₹486.22కోట్లు, వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీతోఫా కింద 3,994 మందికి గాను ₹38.47కోట్లు మొత్తం డీబీటీ కింద ఖర్చు చేశాం.

అధ్యక్షా, అంతేకాకుండా నాన్–డీబీటీ ద్వారా జగనన్న తోడు కింద 9,944 మందికి ₹14.70కోట్లు, జగనన్న గోరుముద్ద పథకం కింద 2,16,339 మంది విద్యార్థులకు ₹139.83కోట్లు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద 2,63,785 గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ₹513.46కోట్లు, జగనన్న విద్యాకానుక కింద 3,25,562 మంది విద్యార్థులకు ₹225.47కోట్లు, జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 1,36,888 లబ్ధిదారులకు ₹3,519కోట్లు ఖర్చు చేశాం. గతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటే ప్రభుత్వ స్థలాలు ఉంటేనే ఇళ్ల పట్టాలు ఇచ్చే పరిస్థితి ఉండేది. జగనన్న కాలనీల స్థల సేకరణలో చరిత్రలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా పట్టాభూములు కొనుగోలు చేసి

పేదలందరికీ లేఅవుట్‌లు వేసి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారికే దక్కుతుంది. స్థలాల సేకరణ కోసం ₹6,305కోట్లు వెచ్చించడం జరిగింది. వైఎస్సార్ కంటివెలుగు పథకం కింద 4,56,466 మంది అవ్వతాతలకు, విద్యార్థులకు పరీక్షలు చేసి వారి కోసం ₹6.48కోట్లు, ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థులకు 23,965 మందికి బైజూస్ ద్వారా ట్యాబ్‌లను పంపిణీ చేయడంతో ₹31.69 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా, 556మందికి 90శాతం సబ్సిడీతో మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్స్ కోసం ₹31.45కోట్లు వెచ్చించడం జరిగింది.

**ఉ.09:30**

అధ్యక్షా, Andhra Pradesh Centre for Educational Development of Minorities ద్వారా 13,306మంది విద్యార్థినీ విద్యార్థులకు విద్య, ఉపాధి, శిక్షణా కార్యక్రమాలకు ఇప్పటివరకు ₹12.94కోట్లు వెచ్చించడం జరిగింది. భారతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ముస్లిం మైనార్టీలకు సబ్‌ప్లాన్ తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనార్టీలు, మిగిలిన సామాజికవర్గాల కంటే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రంగాలలో వెనుకబడి ఉండడంవలన వారి సర్వతోముఖాభివృద్ధి కోసం ఒక నిర్దిష్టమైన ప్రణాళిక అవసరాన్ని గుర్తించడంతోబాటు దానిని అమలుచేసే దిశలో భాగంగా The Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Act, 2022 సబ్‌ప్లాన్‌కు చట్ట భద్రత కల్పించినది జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం.

అధ్యక్షా, మా ప్రభుత్వంలో మైనార్టీలు అంతర్భాగం, మైనార్టీ వర్గాల సర్వతోముఖాభివృద్ధి మా అజెండాలో ప్రధానమైన అంశం. నాయకుడు చరిత్రను అనుసరించడు, చరిత్రను సృష్టిస్తాడు. విశ్వసనీయత లేని నాయకత్వంలోని సమాజం పురోగమించదు, గుండె ధైర్యం, అచంచల విశ్వాసం, నైపుణ్యం కలిగిన నాయకుడు అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్న పరిస్థితులను మెరుగ్గా మార్చడానికి ప్రయత్నించినప్పుడే సమాజం పురోగతి సాధిస్తుంది. మన ముఖ్యమంత్రిగారు కుల, మత, వర్గ, లింగ భేదాలు లేకుండా సమసమాజ స్థాపనే లక్ష్యంగా అహర్నిశలూ శ్రమిస్తున్నారు. ప్రియతమ నాయకులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వ పటిమతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి నాలుగు దశాబ్దాల పాటు ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగేలా శక్తిని ప్రసాదించాలని అల్లాను ప్రార్థిస్తున్నాను. గౌరవ సభ్యులు చింతల రామచంద్రారెడ్డిగారు పీలేరులో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను స్థాపించాలని అడిగారు, ఆ నియోజకవర్గంలో మైనార్టీ జనాభా అధికంగా ఉంది, గౌరవ సభ్యులు అడిగినది సమంజసమే కాబట్టి కచ్చితంగా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి అక్కడ రెసిడెన్షియల్ స్కూల్ స్థాపించేందుకు కృషి చేస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**MR. SPEAKER:** Question No.2017 is deemed to have been answered.

## PRICES OF PETROL, DIESEL AND GAS IN THE STATE

**Q.No.2017(42)**
**SARVASRI/SMT./DR NIMMALA RAMANAIDU, ANAGANI SATYAPRASAD, RAMAKRISHNA BABU VELAGAPUDI, P.G.V.R.NAIDU, ADIREDDY BHAVANI, MLAs.**

**Will the Minister for Finance be pleased to state:**

a) Whether it is a fact that the prices of Petrol, Diesel and Gas are increasing exorbitantly in the State; and
b) Whether the Government is contemplating to reduce its taxes in order to decrease the burden on the public?

**HON'BLE MINISTER FOR FINANCE (SRI BUGGANA RAJENDRANATH):**

a) Yes Sir, There has been a steady increase in the prices of Petrol, Diesel and Gas.
b) Yes Sir. The prices of Petrol, Diesel and Gas have the incidence of Central and State levies. Due to de-regulation of prices of Petrol, Diesel and Gas by the Government of India, any change in base price effects the prices. Hence, State Government has limited control over the prices.

**MR.SPEAKER:** Now, Question No.2007.

## విద్యావ్యవస్థలో సంస్కరణలు

## REFORMS IN EDUCATION SYSTEM

**ప్రశ్న నం.2007(43)**

**సర్వశ్రీ/శ్రీమతి/డా.నాగులపల్లి ధనలక్ష్మి, జి.శ్రీనివాస్‌నాయుడు, మొండితోక జగన్మోహనరావు, కైలే అనిల్ కుమార్, కిలారి వెంకట రోశయ్య, ఎమ్.ఎల్.ఏలు.**

**SARVASRI/SMT./DR.NAGULAPALLI DHANALAKSHMI, G.SRINIVASNAIDU, MONDITHOKA JAGANMOHANARAO, KAILE ANIL KUMAR, KILARI VENKATA ROSAIAH, MLAs.**

గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో విద్యావ్యవస్థలో ప్రభుత్వం ఏవైనా సంస్కరణలు చేపట్టిందా;

ఆ) అయితే, విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి తీసుకుంటున్న చర్యలు, ఆ వివరాలేమిటి; మరియు

ఇ) 2019, జూన్ నుండి విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి ఖర్చు చేసిన మొత్తం వివరాలు ?

**గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ):**

**HON'BLE MINISTER FOR EDUCATION (SRI BOTCHA SATYANARAYANA):**

అ) విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వివిధ పథకాలు/కార్యక్రమాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది.

ఆ) విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు జగనన్న అమ్మఒడి, నాడు-నేడు, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, పాఠ్యాంశాల సంస్కరణలు, మరుగుదొడ్ల నిర్వహణ నిధి(టీఎంఎఫ్), పాఠశాల నిర్వహణ నిధి (ఎస్ఎంఎఫ్) ఏర్పాటుచేయడం, డిజిటల్ ఎడ్యుకేషన్, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల అభ్యసన ఫలితాలను మెరుగుపరచే లక్ష్యంతో సమగ్ర విద్యా పరిపాలనా సంస్కరణల వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది.

ఇ) పాఠశాల విద్యారంగంలో ప్రవేశపెట్టిన వినూత్న పథకాలపై ప్రభుత్వం ఇప్పటివరకు ₹54,023.67కోట్లు ఖర్చు చేసింది.

**శ్రీమతి నాగులపల్లి ధనలక్ష్మి (SMT.NAGULAPALLI DHANALAKSHMI) (రంపచోడవరం):** అధ్యక్షా, ధన్యవాదాలు. సమాజాన్ని మార్చగల శక్తి విద్యకు ఉంది అంటారు. అలాగే పంచేకొద్దీ అనేక రెట్లు పెరిగే ధనం విద్య. అటువంటి విద్యను భావి భారత పౌరులకు అందించాలని మన ప్రభుత్వం బలంగా నమ్మడమే కాకుండా ఆచరణలో ఏవిధంగా చేస్తున్నారనేది మనం చూస్తున్నాము. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు కనీసం మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయాలు లేవు. మేము ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే రోజులలో కూర్చునే చోట గచ్చులు సరిగ్గా ఉండేవి కాదు. వర్షం పడితే స్కూల్‌కు సెలవు ఇచ్చే పరిస్థితి ఉండేది. కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత ప్రతి ఒక్క విద్యార్థి చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో జగనన్న చూస్తున్నారు. ఎందుకంటే గతంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఓటు వేసే ప్రజలకు ఏదైనా సంక్షేమ పథకం అమలుచేసే పరిస్థితులు చూశాం తప్ప చిన్న పిల్లల కోసం ఆలోచించి భావి భారత పౌరులైన, పిల్లల కోసం ఖర్చుపెట్టే ప్రతి రూపాయి కూడా రాష్ట్ర ప్రగతికి తొలిమెట్టు అవుతుంది అనే ఆలోచన గతంలో ఎవరూ చేయలేదు. మొదటిసారిగా జగనన్న ఆ పరిస్థితులను రాష్ట్రంలో కల్పించారు. నాడు-నేడు రెండు దశల ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఎంతో చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో చక్కని తరగతి గదులు, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్, మంచినీరు, డిజిటల్ క్లాస్‌రూమ్స్ వంటివన్నీ కల్పించి ఎంతో చక్కగా పాఠశాలల్ని డెవలప్ చేశారు. ప్రైవేటు స్కూల్స్‌ని తలదన్నే విధంగా ఎంతో చక్కగా డెవలప్ చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చదువు మధ్యలోనే మానేసేవారు. ప్రస్తుత విద్యావిధానంలో వచ్చిన మార్పులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగింది. అంతేకాకుండా తల్లిదండ్రులు సహజంగా పనికి వెళ్ళేవాళ్ళు మా పిల్లలు మాలాగా పనులకు వెళ్ళకూడదు, ఎంతోకొంత చదువుకుని కూర్చుని ఉద్యోగం చేసుకోవాలి అనుకుంటారు, లక్షాధికారులు తమ పిల్లలు మిలియనిర్స్ కోటీశ్వరులు కావాలని కోరుకుంటారు. ఇవన్నీ జరగాలంటే కేవలం చదువు ద్వారానే సాధ్యమవుతుంది. కానీ అటువంటి చదువుని లక్షలు ఖర్చుపెట్టి కొనిలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు వారి పిల్లల్ని చదివించుకోలేక మధ్యలోనే చదువులు ఆపేసిన పరిస్థితులు మనం చూశాము. కానీ ఈరోజు జగనన్న అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన

ద్వారా సామాన్యుల పిల్లలు కూడా కోటీశ్వరుల పిల్లలతో సమానంగా ఉన్నత విద్యను అభ్యసించడం రాష్ట్రంలో చూస్తున్నాము.

అదేవిధంగా నాడు-నేడు ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దారు. దానిలో భాగంగానే మా గిరిజన ప్రాంతాలలో అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాలలో ఇప్పటికే 1400పైచిలుకు పాఠశాలలను నాడు-నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేశారు. సింగిల్ టీచర్ ఉన్న 1000పాఠశాలలకు ఫేజ్ 2ఎ ద్వారా నిధులు రావడం జరిగింది. ₹7లక్షల గ్రాంట్లుతో టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, త్రాగునీటి కోసం ఖర్చు పెట్టాలని అంటున్నారు. కాకపోతే సింగిల్ టీచర్ ఉన్న 1000పాఠశాలలో కొన్ని పాఠశాలలకు బిల్డింగులు లేనందువల్ల పూరి గుడిసెలలోనే చదువు చెబుతున్నారు. నాడు-నేడు ద్వారా వచ్చిన గ్రాంటుకు అదనంగా మరికొంత నిధులు మంజూరు చేసి పక్కా భవనాలు నిర్మిస్తే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తమద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పిల్లలు చదువుకుంటూ అక్కడే ఉంటారు కాబట్టి హెల్త్ వలంటీర్లు ఉండేవారు. మన ప్రభుత్వం వచ్చిన తరవాత గ్రామ సచివాలయాలు పెట్టిన తరవాత ప్రతి సచివాలయానికి ఒక ఏఎన్ఎమ్‌ను ఇవ్వడం జరిగింది. దాంతో ప్రతి రెండువేల జనాభాకు ఒక ఏఎన్ఎమ్‌ను ఏర్పాటు చేశారు. పగటిపూట విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే ఏఎన్ఎమ్స్ చూస్తున్నారు కానీ రాత్రి ఏదైనా సమస్య వస్తే విద్యార్థినుల హాస్టల్స్‌లో లేడీ వార్డెన్స్ ఉంటారు. పిల్లల్ని రాత్రివేళ బయటకు తీసుకువెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ వలంటీర్స్‌ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**ఉ.09:40**

**శ్రీ జి.శ్రీనివాస్ నాయుడు (SRI G.SRINIVAS NAIDU) (నిడదవోలు):** అధ్యక్షా, విద్యావ్యవస్థలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు. ఇందులో ముఖ్యంగా జగనన్న అమ్మఒడి, విద్యాకానుక, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెనల ద్వారా తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. పిల్లలు చక్కగా స్కూల్‌కి వెళ్లి మంచి వాతావరణంలో చదువుకునేందుకు మన బడి, నాడు-నేడు కార్యక్రమాల ద్వారా మౌలికసదుపాయాలని కల్పిస్తూ, మన రాష్ట్రంలో విద్యను ఎంతో అభివృద్ధి చేయాలని మన దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు విద్య కోసం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అదే విధంగా మంచి న్యూట్రిషన్ ఫుడ్‌ను పిల్లలకు ఇవ్వాలని గోరుముద్ద, స్కూల్స్‌లో టాయిలెట్స్‌ని నిర్వహించడానికి టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్‌ను ఇవ్వడం జరిగింది. స్కూల్స్‌లో డిజిటల్ విద్యను తీసుకువచ్చారు. ఎనిమిదోవ తరగతి పిల్లలకు గత సంవత్సరంలో ట్యాబ్స్‌ను ఇచ్చాము. స్కూల్స్‌లో సవరణలును తీసుకువస్తూ ప్రతి మండలానికి రెండు జూనియర్ కాలేజీలు అందులో ఒకటి ప్రత్యేకంగా గర్ల్స్‌కి, ఒకటి కో-ఎడ్యుకేషన్ ద్వారా రెండు జూనియర్ కాలేజీలు పెట్టారు. మా నిడదవోలు నియోజకవర్గంలోని

మూడు మండలాల్లో రెండేసి జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేశారు. ఇవన్నీ కూడా హైస్కూల్ ప్లస్ అని మనవి చేస్తున్నాను. మా నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటికే ₹47కోట్లతో నాడు–నేడు ద్వారా కార్యక్రమాలను చేస్తున్నందుకు మీద్వారా ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ రోజు ముఖ్యంగా ఇన్ని పథకాలు పెట్టడమేగాకుండా Comprehensive Academic and Administrative Reformsని తీసుకువచ్చారు. విద్యాశాఖ మంత్రిగారిని రిఫార్మ్స్ కూడా వివరించమని, ఇన్‌ఫ్రాస్ట్రక్చరే కాకుండా ఎడ్యుకేషన్ పాలసీలో కూడా రిఫార్మ్స్ తీసుకురమ్మని కోరుతున్నాను. నిడదవోలు నియోజకవర్గానికి సంబంధించి పెరవలి మండలంలో అన్నవరప్పాడు గ్రామంలో ఎంపీపీ పాఠశాలకు అధిక నిధులు కేటాయించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నిడదవోలు టౌన్‌కి మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో లింగంపల్లి గ్రామంలో స్కూలును డీమెర్జ్ చేయవలసిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రాబోయే రోజుల్లో మన రాష్ట్రం తప్పకుండా అక్షరాస్యత రేటులో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేందుకు, మన ముఖ్యమంత్రిగారు విద్యాశాఖలో అనేక మార్పులు, సంస్కరణలు తెస్తున్నారు. దీని ద్వారా మనం ఒక రాష్ట్రంలోనే కాదు దేశంలోనే కాదు ప్రపంచంలోనే పిల్లలందరితో పోటీపడే విధంగా చక్కగా చదువుకునే వారికి అనేక చక్కని అవకాశాలు కల్పించేటట్లు మనం ఎడ్యుకేషన్‌లో రిఫార్మ్స్ చేస్తున్నందుకు మీద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

**డా.మొండితోక జగన్మోహనరావు (DR.MONDITOKA JAGANMOHANARAO) (నందిగామ):** అధ్యక్షా, ధన్యవాదాలు. సంస్కరణలకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్‌లో విద్యకు సంబంధించి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించి ఈ దేశంలోనే అత్యుత్తమ విద్యను అందించే రాష్ట్రంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఈ రాష్ట్రాన్ని మార్చిన సంగతి అందరికీ తెలిసిందే. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీననుసరించి మనం ఆరు రకాల స్కూల్స్‌ను ప్రారంభించాము. ఇవాళ అంతర్జాతీయ స్థాయిలో మనవాళ్లు మాట్లాడుతున్నారు. ప్రసిద్ధి చెందినవిశ్వవిద్యాలయాల్లో కూడా మన గవర్నమెంట్ స్కూల్స్‌లో చదివిన పిల్లలు చదువుతున్నారు. చాలా సంతోషకరమైన సత్ఫలితాలను ఇస్తున్నాయి. మీద్వారా అధికారులకు, విద్యాశాఖ మంత్రిగారికి నా విన్నపం ఏమిటంటే మనం శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్‌ను అలాగే మిగతా వాటిని కూడా ప్రారంభించాం. ఇంతకు ముందు వీళ్లంతా అంగన్‌వాడీ వర్కర్స్. ఈ ఫౌండేషన్ స్కూల్స్‌లో చెప్పడానికి వారికి ఏవిధమైన శిక్షణ ఇస్తున్నారు? ఎలాంటి మాడ్యూల్స్‌ను తయారుచేశారు, ఒకవేళ మనం శిక్షణ ఇచ్చి ఉంటే వాళ్లు ఏవిధంగా చెప్పగలుగుతున్నారు? ఖచ్చితంగా చెప్పగలుగుతున్నారా, లేదా అనేది చాలా ముఖ్యం. పిల్లలకు మంచి అలవాట్లు వచ్చే వయస్సు అది. బోధించే వాళ్లకి ప్రాపర్ శిక్షణ ఉండాలి, కచ్చితంగా మానిటరింగ్ చేయాలి. మనం సెంట్రల్ సిలబస్, ఇంగ్లీషు మీడియం introduce చేశాము. ఇంతకు ముందు ఇక్కడ ఉన్న టీచర్స్ అంతా తెలుగు మీడియంలో చదువుకున్నవారు. వాళ్లు ఇప్పుడు సెంట్రల్ సిలబస్‌ను చెప్పడానికి ప్రభుత్వం వాళ్లకి

కూడా శిక్షణ మాడ్యుల్స్‌ను ఇచ్చింది. వాళ్లు శిక్షణ పొందారు. కానీ క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ఉందా? ఎంతవరకు సత్ఫలితాలు పొందగలుగుతున్నామో తెలుసుకోవలసిన బాధ్యత మనకు ఉంది.

ఎందుకుంటే మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో చదివేవారంతా బడుగు బలహీనవర్గాలు, ఆర్థికంగా వెనుబడిన వర్గాల పిల్లలు కాబట్టి ఎన్ని చేసినప్పటికీ ఎంత వెచ్చించినప్పటికీ పూర్తి స్థాయిలో సఫలీకృతం కావాలంటే మానిటరింగ్ విధానం ఉండాలి. How far they are being getting trained? అదే విధంగా వాళ్లు ఎలా చెప్పగలుగుతున్నారు? మానిటరింగ్ విధానం ఎంతమేరకు పనిచేస్తుంది? వాళ్ల మీద అజమాయిషీ ఎలా ఉంది? ఏ వయస్సులోనైనా ఎవరైనా నేర్చుకోవచ్చు. టీచర్స్ అయితే త్వరగా నేర్చుకోవచ్చు. కాస్త దృష్టి పెడితే భవిష్యత్తు తరానికి నిర్ణయించేది మనమే కాబట్టి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలనే, ఉద్దేశంతో విద్యారంగానికి నిధులు ఇస్తున్న ముఖ్యమంత్రిగారి ఉద్దేశం నెరవేరాలంటే కచ్చితంగా అందరం కష్టపడాల్సిందే. దీని మీద అజమాయిషీ చేయవలసిన బాధ్యత మన మీద ఉంది. ఎంతమేరకు మనం చేయగలుగుతున్నామా అని పూర్తి స్థాయిలో చూసుకోవలసిన బాధ్యత మనమీద ఉందని నేను భావిస్తున్నాను. ఆ విధంగానే ప్రభుత్వం అడుగులు వేస్తుందని నమ్ముతూ ఈ కార్యాచరణని అందరికీ తెలియజేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కిలారి వెంకట రోశయ్య (SRI KILARI VENKATA ROSAIAH) (పొన్నూరు):** అధ్యక్షా, ధన్యవాదాలు. మన రాష్ట్రంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకువచ్చారు. ఇది ఎందుకు తీసుకొచ్చారు? గతంలో మన రాష్ట్రంలో అక్షరాస్యత కేవలం 65 శాతం ఉండటం వలన మిగతా రాష్ట్రాల కన్నా చాలా వెనుకబడి పోవడం వల్ల, ఈ రాష్ట్రంలో పేదరికంతో ఉన్న మధ్యతరగతి కుటుంబాల పిల్లలు విద్యకు వేలాది రూపాయలు కట్టడానికి ఇబ్బందిపడడం వల్ల, పేదరికంతో ఉన్న పిల్లలు చదువుకోకపోవడం వల్ల వాళ్లకు చదువు నేర్పించాలి. విద్య లేని వాడు పశువుతో సమానమని పూర్వం నానుడి ఉంది. విద్యతోనే ఏ కుటుంబం అయినా అభివృద్ధిని సాధిస్తుందనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారదర్శకంగా విద్యాసంస్కరణలను తీసుకొచ్చి దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా తీసుకురానన్ని సంస్కరణలు ఈ రోజు మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రిగారు తీసుకొచ్చారు. అన్ని శాఖల కన్నా విద్యాశాఖలో సంస్కరణలను తీసుకొని వచ్చారు. ఈ రాష్ట్ర అభివృద్ధికి గట్టి పునాది వేయాలంటే విద్యావ్యవస్థతోనే సాధ్యపడుతుందని గౌరవముఖ్యమంత్రి గారు ఈ సంస్కరణలను తీసుకురావడం జరిగింది. మన రాష్ట్రంలో చాలా విప్లవాత్మకమైన మార్పులను ఇవాళ ప్రజలు కూడా చూస్తున్నారు. ₹56వేల కోట్లు విద్యావ్యవస్థకు కేటాయించడమంటే సామాన్యమైన విషయం కాదు. ఎందుకంటే మన రాష్ట్ర అభివృద్ధికి ఇది ఒక పునాది. గత ప్రభుత్వం విద్యను వ్యాపారం క్రింద మార్చిందే తప్ప విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురాలేదు. ఎన్నో లక్షలాది కుటుంబాలు కష్టపడి సంపాదించిన వేలాది రూపాయలను ప్రైవేట్ పాఠశాలకు కట్టాల్సి వస్తుంది. ఎక్కడ వేసిన గొంగళి లాగా అభివృద్ధి లేకుండా వాళ్లు అక్కడే ఉండిపోతున్నారు. పేదరికంలో

పుట్టిన వాళ్ల సంగతి చెప్పనక్కర్లేదు. ఆయన సుదీర్ఘ పాదయాత్రలో ఇవన్నీ గమనించి మన రాష్ట్రంలో విద్యావ్యవస్థలలో మార్పులు తీసుకురావాలి, అక్షరాస్యత రేటు 65 శాతానికి పైగా పెంచాలనే ఉద్దేశంతో అడుగులు వేస్తున్నారు. జాతీయస్థాయిలో 99 శాతం అంటే మన రాష్ట్రంలో కేవలం 84శాతం ఉంది.

**ఉ.09:50**

అధ్యక్షా, ప్రతిపక్షం వాళ్లు నైపుణ్యం, విజనరీ మాకే ఉందని గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రజల్ని మోసం చేయడంలో వాళ్లకు విజన్, నైపుణ్యం ఉంది. క్షేత్రస్థాయిలో ఏమి జరిగిందో ప్రజలకు తెలియచేయరు. కానీ ముఖ్యమంత్రిగారు ఎక్కడా ఆర్భాటం లేకుండా ఈ రాష్ట్రానికి పునాది వేసుకుంటూ వస్తున్నారు. అమ్మఒడి ద్వారా ఈ రాష్ట్రంలో 42 లక్షల మంది పిల్లలకు ₹15,000 చొప్పున ఇస్తూ మీరు బడికి పంపించండి నేను ఒక మేనమామలాగా చదివిస్తానని తల్లులకు చెప్పారు. పిల్లలకు మూడు జతల యూనిఫాం, పుస్తకాలు ప్రభుత్వమే సమకూరుస్తోంది. స్కూలుకు వెళ్లిన తరువాత మౌలికసదుపాయాలన్నీ కల్పించాలన్న ఉద్దేశంతో నాడు–నేడు కింద రాష్ట్రంలోని 56వేల స్కూళ్లల్లో దాదాపు 16వేల స్కూళ్లు బాగుచేశారు. ఇంకా 22వేల స్కూళ్లను నాడు–నేడు కింద బాగుచేస్తున్నారు. దీనికి ₹16వేల కోట్లు వెచ్చిస్తున్నారు. గతంలో ఈ స్కూల్స్‌ని ఎక్కడా పట్టించుకున్న పాపానపోలేదు. పాతబడిన బంగ్లాల మాదిరిగా మిగిలిపోయేవి. కానీ ఈరోజు బ్రహ్మాండంగా పెయింటింగ్, గ్రానైట్ ఫ్లోరింగ్, కొత్త బల్లలు ఏర్పాటు చేసి పిల్లలకు నాణ్యమైన విద్యనందించడం కోసం సీబీఎస్ఈ సిలబస్‌తో ఇంగ్లీషు మీడియంలో చదువు చెబుతున్నారు. సీబీఎస్ఈ దేశంలో అత్యుత్తమమైన సిలబస్. దానిని మన పేద పిల్లలకు తీసుకువచ్చేందుకు ప్రతి స్కూలులో సీబీఎస్ఈ సిలబస్‌ను తీసుకుని రావడం, దానితోబాటు బైలింగ్వల్ టెక్స్ట్‌బుక్స్ అంటే ఇంగ్లీషు, తెలుగు రెండూ వాళ్లకు అర్థమయ్యేలా ఇస్తున్నారు. పిల్లలు బాగా చదువుకునేందుకు మంచి పౌష్టికాహారం అందించేందుకు జగనన్న గోరుముద్ద కార్యక్రమానికి ₹6,269 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

అధ్యక్షా, పిల్లలకు నాలెడ్జ్ రావడం కోసం అన్ని స్కూళ్లల్లో ట్యాబ్స్ ఇచ్చారు అన్ని స్కూళ్లకు లక్ష స్మార్ట్ టీవీలను ఇచ్చారు. హైస్కూల్స్‌లో ఇంటిగ్రేటెడ్ ఫ్లాట్ ప్యానెల్స్ (IFP) ఇచ్చారు. అంటే పిల్లలు సిస్టమ్‌లోనే చూసి నేర్చుకునే విధంగా 30వేల IFPలు హైస్కూల్స్‌కు ఇచ్చారు. 8వ తరగతి పిల్లలకు 5,18,000 ట్యాబ్స్ బైజూస్ అప్లికేషన్స్‌తో 300 వీడియోలతో ఏ పాఠం నేర్చుకోవాలన్నా ఇంటికెళ్లి ట్యాబ్‌లోనే చూసి నేర్చుకునే విధంగా ఏర్పాటుచేశారు. అంటే ప్రతీదీ పిల్లల చేతికి ఇచ్చారు. పిల్లలు నైపుణ్యం సంపాదించి మంచి ఫౌండేషన్‌తో ఉంటారనే ఉద్దేశంతో జగన్మోహన్‌రెడ్డిగారు ఇన్ని చేయడం ద్వారా నిజంగానే ఈ రాష్ట్రంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. ప్రతీ మండలంలో రెండు జూనియర్ కాలేజీలు అంటే బాలికలకు ప్రత్యేకంగా ఒక జూనియర్ కాలేజీ, కోఎడ్యుకేషన్‌లో ఒక జూనియర్ కాలేజీ ఇచ్చారు. మా నియోజకవర్గంలో ఐదు జూనియర్ కాలేజీలను ప్రతి మండలానికి రెండు చొప్పున ఇచ్చారు. మోడల్ స్కూల్స్‌తోబాటు కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కి ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ విషయంలో కూడా మనం ఈ ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే. International

Baccalaureate (IB)తో గ్లోబల్ కాంపిటీషన్స్‌లో మన విద్యార్థులు బాగా నైపుణ్యం సాధించేందుకు గ్లోబల్ స్టాండర్డ్స్ మీట్ కావాలనే ఉద్దేశంతో వాళ్లతో తేది.20.09.2023న ప్రభుత్వం అగ్రిమెంట్ చేసుకున్నది. పిల్లలు బాగా చదువుకోవాలి, మంచి వ్యవస్థలో ముందుకు రావాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్ర అభివృద్ధికి పునాది వేస్తున్నారు. ఏ రాష్ట్రమైనా చదువు లేనిదే అభివృద్ధి సాధించదు. కేరళ మొదటి స్థానంలో ఉందంటే వాళ్ల అక్షరాస్యత 98 శాతం. మన రాష్ట్రంలో అక్షరాస్యత 2017-18 నాటికి కేవలం 67 శాతం ఉంటే ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాల వలన మనం GER (Gross Enrolment Ratio) వంద శాతానికి వెళుతున్నాం. సత్ఫలితాలు మొదలయ్యాయి. రానున్న దశాబ్దంలో దేశంలోనే మొదటి స్థాయిలో ఆంధ్రరాష్ట్రం ఉండబోతున్నది.

అధ్యక్షా, క్షేత్రస్థాయిలో ప్రతి మండలంలో కాంపిటీటివ్ పరీక్షల కొరకు శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. ఇంకా మెరుగ్గా శిక్షణనందించాలి. స్కూల్స్‌లో జగనన్న గోరుముద్దలో భాగంగా పిల్లలందరూ కింద కూర్చుని, కారిడార్స్‌లో ఎక్కడబడితే అక్కడ కూర్చుని భోజనం చేస్తున్నారు. వాళ్ల స్కూల్స్‌లో కామన్ హాల్స్ ఏవైనా ఉంటే డైనింగ్ హాలు కింద ఏర్పాటుచేస్తే వాళ్లకు వెసులుబాటు ఇచ్చినట్లు ఉంటుంది. మేము కూడా జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో పాల్గొంటున్నాం. అక్కడే భోజనం చేస్తున్నాం. గతం కంటే నాణ్యమైన మెరుగైన భోజనం ఇవ్వడం వలన వంద శాతం పిల్లలు స్కూళ్లలోనే భోజనం చేస్తున్నారు కాబట్టి వాళ్లకు కామన్ హాలు ఉంటే డైనింగ్ హాలుకింద తయారుచేసి వాళ్లకు సౌకర్యం కల్పిస్తే బాగుంటుంది. టీచర్లకు కూడా మరింత శిక్షణ ఇచ్చి పిల్లలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

**శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYA BHANU):** అధ్యక్షా, విద్యావ్యవస్థలో సంస్కరణల గురించి మనం మాట్లాడుకుంటున్నాం. విద్యారంగంలో పెను మార్పులు తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికే దక్కుతుంది. గతంతో పోల్చుకుంటే విద్యారంగం ఆంధ్రప్రదేశ్‌లో the best education అని ఇతర రాష్ట్రాలవాళ్లు కూడా మాట్లాడటం మనందరికీ తెలిసిన విషయమే. నాడు-నేడు అమలును ప్రభుత్వ పాఠశాలల్లో చూడటం కోసం తెలంగాణ నుంచి, కర్ణాటక నుంచి అనేకమంది మా నియోజకవర్గానికి వచ్చి స్కూల్స్‌ని పరిశీలిస్తుంటే మాకెంతో సంతోషం కలిగింది. హైస్కూల్స్ అప్‌గ్రేడ్ చేసి ప్రతి మండలానికి ఇంటర్మీడియట్ కళాశాలను ఏర్పాటు చేశారు. అయితే టీచర్లకు సరైన శిక్షణ లేకపోవడం పేరెంట్స్‌కి నిరుత్సాహంగా ఉంది. అధికారులు, గౌరవ మంత్రి బొత్స సత్యనారాయణ గారు ప్రత్యేకంగా దీనిని పరిశీలించి ఏయే స్కూళ్లల్లో ఇంటర్మీడియట్ పెట్టామో అక్కడ లెక్చరర్స్‌కి ట్రైనింగ్ క్యాంప్స్ పెట్టడమో, పీజీ చేసిన వాళ్లకు పోస్టింగ్ ఇవ్వడమో చేస్తే బాగుంటుంది. టీచర్లలో చాలా మంది పీజీలు చేశారు. పీజీ చేసిన వాళ్లల్లో సైన్స్, సోషల్‌లో అనుభవం ఉన్న టీచర్లను లెక్చరర్లుగా నియమిస్తే పేరెంట్స్‌కు సంతృప్తిగా ఉంటుంది. కాబట్టి తప్పకుండా ప్లస్ 2 పెట్టిన ప్రతిచోటా నైపుణ్యం ఉన్న లెక్చరర్లను నియమించాలని మీకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, స్కూల్స్‌లో స్పోర్ట్స్, గేమ్స్‌ని మనం ప్రోత్సహించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి గ్రౌండ్స్ ఉన్నాయి. ఆ గ్రౌండ్స్‌ని క్లీన్ చేయించాలి. చాలా చోట్ల పీఈటీలు లేరు కాబట్టి పీఈటీలను నియమించి, స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ని ప్రోత్సహించేందుకు నిధులు కేటాయిస్తే రాష్ట్రానికి మంచి పేరు వస్తుంది. ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌ని ప్రోత్సహించడంలేదు. అవన్నీ కమర్షియల్ అయిపోయాయి. ప్రభుత్వం పేద, బలహీనవర్గాల వారి కోసం చేసే విద్యాభివృద్ధిని తప్పకుండా గ్రౌండ్ లెవల్లో పిల్లలకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో మంచి అవకాశాలివ్వాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చాలా పెద్దపెద్ద గ్రౌండ్స్ ఉన్నాయి. ఆ గ్రౌండ్స్‌ని పూర్తిగా ఉపయోగించుకోవాలి. ఇప్పటివరకు ప్రభుత్వం చేసే కార్యక్రమాలు అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెనల ద్వారా జాతీయ స్థాయిలో ఏ రాష్ట్రంలోనూ చేయని కార్యక్రమాలు మనం చేస్తున్నాం. ప్రజలు కూడా హర్షిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ కావాలని పేరెంట్స్ కూడా కోరుతున్నారు. ప్లస్2 విద్యలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ తెల్లం బాలరాజు (SRI TELLAM BALARAJU) (పోలవరం):** అధ్యక్షా, విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి, గౌరవ విద్యాశాఖ మంత్రి గారికి ముందుగా అభినందనలు తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులు కూడా విద్యావ్యవస్థలో సంస్కరణల గురించి చెప్పారు. అయితే గిరిజన ప్రాంతంలో, రాష్ట్రంలో కూడా టీచర్ల కొరత ఉంది కాబట్టి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేసే ఆలోచన ఉందా? ఉంటే ఎప్పటిలోగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేస్తారని తమరిద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**ఉ.10.00**

**శ్రీ కుందూరు నాగార్జునరెడ్డి (SRI KUNDURU NAGARJUNAREDDY) (మార్కాపురం):** అధ్యక్షా, ఈ నాలుగున్నర సంవత్సరాల్లో జరిగిన విద్యా సంస్కరణల గురించి అందరికీ తెలుసు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఇప్పుడు జరిగినన్ని పెను మార్పులు ఎన్నడూ చూడలేదు. దానితోపాటు ప్రజా సంక్షేమ పథకాలు కూడా చాలా గొప్పగా ఉన్నాయి. జగనన్న అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, ఇంగ్లీషు మీడియం, బైలింగ్వల్ టెక్ట్‌బుక్స్, బైజూస్ ట్యాబ్స్, నాడు-నేడు కింద పాఠశాలల్లో మౌలికవసతులు, అదనపు తరగతి గదులు ఇవ్వడం చెప్పుకోదగిన అంశాలు. మార్కాపురం నియోజకవర్గంలో పాఠశాలలకు ₹30లక్షల నుండి నాలుగుకోట్ల వరకూ నిధులు ఇచ్చారు. వైఎస్సార్ కంటి వెలుగు, జాతీయ విద్యావిధానం, డిజిటల్ క్లాస్ రూమ్స్, ఒక్కో మండలానికి రెండు ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు, ఉన్నతవిద్యలో జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్, విదేశీ విద్యాదీవెన వంటివాటి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ సందర్భంలో ఒక్క విషయం గుర్తుచేసుకోవాలి. నేను గడపగడప కార్యక్రమానికి వెళ్లినప్పుడు ఒక కుటుంబంతో మాట్లాడడం జరిగింది. 2009 ముందు 2009 తరవాత జరిగిన విషయాలను వారు గుర్తుచేశారు. ఆ ఇంటి యజమానికి ముగ్గురు కుమార్తెలు. ఆయనది చిన్న చిల్లర కొట్టు వ్యాపారం. రోజుకు వెయ్యి లేదా

రెండు వేలు వచ్చేది. అది కూడా నెల రోజులు పూర్తిగా వ్యాపారం ఉండేది కాదు. ఆయన ఆ పిల్లలను ఏవిధంగా చదివించుకుని ముందుకు తీసుకువెళ్లాలా అని బాధపడేవారు. 2009 ముందు వారి పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. డా.వైఎస్ రాజశేఖర రెడ్డి గారు ఫీజు రీయింబర్సుమెంట్ ఇచ్చిన తరవాత పెద్దమ్మాయికి 2009లో ఎంబీబీఎస్ సీటు వచ్చింది. పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్ ద్వారా మొదటి సంవత్సరం జాయిన్ అయింది. రెండవ అమ్మాయిని 2011లో, మూడవ అమ్మాయి 2013లో జాయిన్ అయింది. రాజశేఖర్‌రెడ్డి గారికి నేను ఏం ఇచ్చి రుణం తీర్చుకోగలను, ముగ్గురు పిల్లల్లో ఇద్దరు పీజీ పూర్తిచేసుకుని బాగా సెటిల్ అయ్యారు, ఇది రాజశేఖరరెడ్డి గారి చలవే అని ఆయన నాతో చెప్పారు. రాష్ట్రంలో డా.వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్సుమెంట్ ద్వారా ఎన్నో కుటుంబాల రూపురేఖలు మారిపోయాయి. చాలామంది గొప్ప చదువులు చదువుకొని విదేశాలలో స్థిరపడ్డారు.

అధ్యక్షా, మన ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర భవిష్యత్తు పిల్లల మీదే ఆధారపడి ఉన్నది, వారు ఎంత బాగా చదువుకుంటే అంత బాగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముందుచూపుతో ఆలోచించారు. ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తే రెవెన్యూ బాగుంటుంది తద్వారా రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని నూరు శాతం విద్యార్థుల మీదే పెట్టుబడి పెడుతున్నారు. కేవలం రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందనే ఆలోచన వారిది. ఈ ప్రభుత్వానికి పిల్లల ద్వారా వచ్చే ఓట్లు లేకపోయినా ఇంత పెట్టుబడి పెట్టి ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రిగారిని ఈ 70 సంవత్సరాల కాలంలో ఈయననే చూస్తున్నాను.

అధ్యక్షా, నేను తమద్వారా మంత్రిగారిని రెండు ప్రశ్నలు అడగదల్చుకున్నాను. 6,7,8 తరగతుల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాము. సీబీఎస్ఈ సిలబస్‌ను ప్రారంభించాము. నేను రెగ్యులర్‌గా 7,8,9,10 తరగతి పిల్లలతో ఇంటరాక్ట్ అవుతాను. వారి రీడింగ్ లెవల్స్, అండర్‌స్టాండింగ్ లెవల్స్, స్పీకింగ్ లెవల్స్ కొంచెం తక్కువగా ఉన్నాయి. 6,7 తరగతుల వారికి ఇంగ్లీషు రీడింగ్, రైటింగ్ స్కిల్స్‌కి ప్రత్యేక కోచింగ్ అవసరం. లేదంటే వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. టీచర్లు సిలబస్ కవరేజీకి చూస్తున్నారు గానీ, అడిషనల్ స్కిల్స్‌కి ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నారు. 6,7 తరగతులు రీడింగ్, రైటింగ్ స్కిల్స్, 7,8 తరగతుల పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు ప్రారంభించాలి. ప్రతి సంవత్సరం రెండు నెలలు కోచింగ్‌కి కేటాయిస్తే 9వ తరగతికి వచ్చేసరికి పిల్లలు బాగా షైన్ అవుతారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుంది. పది సంవత్సరాల్లో దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంటుంది. ముఖ్యమంత్రిగారు ఆశించిన స్థాయికి చేరుకుంటుంది. అదేవిధంగా ప్రభుత్వం ఎంతో విలువైన మౌలికవసతులను పాఠశాలలకు అందిస్తోంది. వాటిని ప్రొటెక్ట్ చేయాలంటే వాచ్‌మెన్ అవసరం. ఆ అంశంపై మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి స్ఫూర్తితో Ignite young minds అని మార్కాపురంలో మొదలుపెట్టి ప్రతి నెలా రెండు ఈవెంట్స్‌తో ముందుకు వెళుతున్నాము. ఒకటి అకడమిక్, రెండోది స్పోర్ట్స్ ఈవెంట్. రాష్ట్రప్రభుత్వంలో 70,80 శాఖలు ఉన్నాయి. మండలస్థాయి, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు ప్రతి నెలా ఒక్క రోజు మధ్యాహ్నం ఒక గంటసేపు

కేటాయించి పిల్లలతో కలిసి వారిని ఇన్‌స్పైర్ చేస్తే వారి కెరీర్‌ను బాగా మలచుకోగలరని నేను భావిస్తున్నాను. దీనిని కూడా మంత్రిగారు పరిగణనలోకి తీసుకోవాలని నేను కోరుతున్నాను.

**శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి (SRI KATASANI RAMBHUPAL REDDY) (పాణ్యం):** అధ్యక్షా, రాష్ట్రంలో విద్యపట్ల ముఖ్యమంత్రిగారు ఎంతో శ్రద్ధతో సంస్కరణలు చేపట్టారు. నాడు-నేడు కింద పాఠశాలలు అభివృద్ధి చెందాయి. దానితోపాటు ఉపాధ్యాయుల కొరత విషయం కూడా తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. రాష్ట్రస్థాయిలో 8,366పోస్టులు ఖాళీలుంటే కేవలం కర్నూలు జిల్లాలోనే 3,442పోస్టులు ఖాళీలున్నాయి. మా కర్నూలు జిల్లాలో టీచర్లు లేకపోతే విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. పాఠశాలల్లోనే ఇంటర్మీడియట్ కూడా చేరుస్తామని అంటున్నారు. నేను గడపగడపకు కార్యక్రమానికి వెళ్లినప్పుడు ఉలిందకొండ గ్రామంలో ఆడపిల్లలు చదువుకోవడానికి ఇబ్బందిపడుతున్న విషయం గురించి చెప్పారు. ఆడపిల్లలు 28కి.మీ. దూరంలో ఉన్న టౌన్‌కి వెళ్లి చదువుకోవాలి. మండలానికి జూనియర్ కాలేజీలు ఇస్తామన్నారు. వెంటనే ఉలిందకొండ జడ్‌పి హైస్కూల్‌ను అప్‌గ్రేడ్ చేసి, ఇంటర్మీడియట్ కాలేజీ ఇవ్వడానికి మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు (SRI SAMBANGI VENKATA CHINA APPALANAIDU):** అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో విద్యాసంస్కరణలను తీసుకువచ్చిన గౌరవ మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. నాడు-నేడులో మొదటి విడత, రెండవ విడత మంజూరయ్యాయి. కొన్ని చోట్ల ఇంకా పనులు పూర్తికాకుండా జాప్యమవుతున్నాయి. మూడవ విడత మొత్తం స్కూల్స్ అన్నీ తీసుకుంటారా, లేదా దానికేమైనా కాలవ్యవధి ఉందా? తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARYANA):** అధ్యక్షా, చాలామంది సభ్యులు మాట్లాడారు. సంతోషం. ప్రభుత్వం చేపడుతున్న విధానాలపట్ల సభ్యులు వారివారి అభిప్రాయాలు తెలియజేయడమే కాకుండా అభినందించడం, ఇంకా సూచనలు, సలహాలు ఇవ్వడం ఒక మంచి వాతావరణమని నేను భావిస్తున్నాను. 2019లో జగన్మోహన్‌రెడ్డి గారు ఎన్నికైన తరవాత విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం మున్నగు అంశాలలో విద్యను మొదటి ప్రయారిటీగా తీసుకున్నారు. సంవత్సరానికి సుమారు ₹30,000కోట్లు ఇందుకోసం వెచ్చించడం జరుగుతోంది. విద్యావ్యవస్థలో సంస్కరణలు అనేది ప్రస్తుత ప్రశ్న.

**ఉ.10:10**

విద్యావ్యవస్థ రెండు భాగాలుగా విభజించబడింది. అందులో మొదటిది పాఠశాల విద్య కాగా రెండవది ఉన్నత విద్య. సభ్యులందరూ ముఖ్యంగా పాఠశాల విద్య గురించి ప్రస్తావించారు. అంతేకాకుండా పాఠశాల విద్యలో జరుగుతోన్న సంస్కరణల గురించి కూడా ప్రస్తావించారు. అందులో

భాగంగా నాడు-నేడు, మనబడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక, వసతిదీవెన కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుచేసి ఇస్తున్న శిక్షణ గురించి కూడా గౌరవ సభ్యులు ప్రస్తావించారు. జగన్మోహన్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చాక మనబడి, నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశాం. గత నాలుగేళ్ల కాలంలో విద్యాశాఖలో అనేక మార్పులు వచ్చాయి. ట్యాబ్స్‌తో పాటు బైజూస్ కంటెంట్ విద్యార్థులకు అందిస్తున్నాం. అదే విధంగా టీచర్లకు అవసరమైనప్పుడు ప్రత్యేకంగా ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నాం. నాకంటే ఎక్కువగానే గౌరవ సభ్యులు రాష్ట్రంలో విద్యావ్యవస్థలో జరుగుతోన్న వాస్తవ పరిస్థితిని సభ దృష్టికి తీసుకురావడం శుభసూచకం.

అధ్యక్షా, కొంతమంది సభ్యులు టీచర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమాన్ని విద్యా సంవత్సరమంతా ఉండేట్టుగా చూడాలని సూచించారు. తప్పకుండా ప్రభుత్వం అదే ఆలోచనతో ముందుకు పోతోంది. సంవత్సరమంతా ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఉండేట్టుగా గ్రూపింగ్, మ్యాపింగ్ చేయడంతోబాటు సుమారు 170 పాఠశాలల్లో, కళాశాలల్లో పనిచేస్తోన్న టీచర్లకు ఇంజనీరింగ్ కళాశాలల్లో పనిచేస్తోన్న ప్రొఫెసర్లతో శిక్షణనిచ్చే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలియజేస్తున్నాను. దానితోబాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ఉండాలనే నిర్ణయాన్ని ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు. వారి నిర్ణయానికి అనుగుణంగానే తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీషు మీడియం కూడా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేశాం. ఇంగ్లీషు మీడియంలో స్పోకెన్ ఇంగ్లీషు ఉండేట్టుగా చూడాలని కొంతమంది సభ్యులు ప్రభుత్వానికి సూచించారు. ఆ విషయంలో కూడా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే స్పోకెన్ ఇంగ్లీషుతో పాటు లెర్నింగ్ ఇంగ్లీషు, టోఫెల్‌ను ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రవేశపెట్టాం. తద్వారా మూడవ తరగతి నుంచే ఆంగ్లంలో రాయడం, చదవడంతో మాట్లాడే విషయంలో బాగా తర్ఫీదునిచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. అందుకు సంబంధించిన టీచర్లకు ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. సీబీఎస్‌ఈ సిలబస్‌ను ఇప్పటికే ప్రీ-స్కూల్స్ నుంచే ప్రవేశపెట్టాం. అందుకు కావలసిన మౌలికవసతులన్నీ కల్పిస్తున్నాం. అందునిమిత్తం సీబీఎస్‌ఈ కూడా ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జోనల్ ఆఫీస్‌ను ఏర్పాటుచేసిందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకురావడానికి కూడా గర్వపడుతున్నాను. ప్రభుత్వం ఎప్పటికప్పుడు విద్యారంగంపైన అవసరమైన నిర్ణయాలను తీసుకోవడంతో పాటు అమలుచేయడానికి కూడా సిద్ధంగా ఉంటుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, పూర్వం విద్య గురించి మాట్లాడేవాళ్లు కేరళం రాష్ట్రం గురించే ప్రస్తావించేవాళ్లు. తరవాత ఈమధ్య కాలంలో ముఖ్యంగా గత ఐదేళ్లు, ఏడు సంవత్సరాల నుంచి ఢిల్లీ రాష్ట్రం గురించి మాట్లాడుకునేవాళ్లు. కానీ ఇప్పుడు దేశమంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి, ఇక్కడ విద్యారంగంలో పెనుమార్పులతో పాటు జరుగుతోన్న సంస్కరణల గురించే చర్చించుకుంటున్నారు. విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రోల్‌మోడల్‌గా తీసుకునే పరిస్థితికి మనం ఎదిగామనే విషయాన్ని సగౌరవంగా

తెలియజేస్తున్నాం. భారతదేశ ప్రధానమంత్రి గారు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యారంగంలో జరుగుతోన్న సంస్కరణలపై అధ్యయనం చేయాలని రాష్ట్రాలన్నింటికి సూచించారనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అందులో భాగంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రిగారు రాష్ట్రంలో పర్యటించినప్పుడు ముఖ్యమంత్రిగారు పాల్గొన్న సభలోనే ఇక్కడి విద్యారంగంలో జరుగుతోన్న సంస్కరణలకు ఆకర్షితులై, అభినందించిన సందర్భాన్ని గుర్తుచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుకునే విద్యార్థి ప్రస్తుతమున్న గ్లోబల్ కాంపిటీషన్‌లో తట్టుకుని సొంతంగా నిలబడగలగాలనేదే ముఖ్యమంత్రిగారి ఆలోచన. అందువల్లే విద్యార్థికి ఫౌండేషన్ నుంచే తర్ఫీదునిచ్చే కార్యక్రమాన్ని మనం చేస్తున్నాం. దానితోపాటు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి అనుగుణంగా విద్యారంగంలో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విద్యార్థులకు ఫౌండేషన్‌నుంచే పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులకు పీపీటీ-1, పీపీటీ-2 టీచర్ ట్రైనింగ్ ఉంటే బాగుంటుందని సభ్యులు సూచిస్తూ, ఇప్పటికీ చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తున్నారు, దాన్ని అరికట్టాలని కూడా సూచించారు. తప్పకుండా ప్రభుత్వం ఆ దిశలో పయనిస్తోందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లను నియమించింది. గతంలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఒకే టీచర్ ఐదు క్లాసులు బోధించిన పరిస్థితులు రాష్ట్ర విద్యా విధానంలో ఉండేది. ముఖ్యమంత్రిగారు ఆలోచన ప్రకారం ప్రస్తుతం మూడవ తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్లను నియమిస్తున్నాం. సోషల్, సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీషు, తెలుగు సబ్జెక్ట్‌లకు ప్రత్యేకంగా ఐదుగురు టీచర్లు ప్రతి పాఠశాలలో అందుబాటులో ఉండేట్టుగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అమలుచేస్తోంది.

అధ్యక్షా, విద్యాబోధనతోపాటు ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు కార్యక్రమం ద్వారా సమూలంగా మార్పులుచేర్పులు చేసిన విషయం సభ్యులతో పాటు రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. ఆ కార్యక్రమానికి ఇప్పటికే ప్రభుత్వం సుమారు ₹8వేల కోట్లు ఖర్చు చేయడమే కాకుండా మరో ₹8వేల కోట్లు ఖర్చుపెట్టేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సాంకేతికపరంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో డిజిటల్ ఎడ్యుకేషన్ ప్రధానపాత్ర పోషిస్తోంది. అందు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. అందులో భాగంగా రాష్ట్రంలో ఆరవ తరగతి నుంచే అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లోని అన్ని క్లాస్ రూమ్స్‌లో ఐఎఫ్‌టీలను పెట్టి డిజిటల్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులకు బోధనచేయడంతో పాఠ్యాంశాలను అప్‌లోడ్ చేయడమే కాకుండా టీచర్లను కూడా అందులో భాగస్వామ్యులను చేయాలనే ప్రత్యేక దృష్టిని ప్రభుత్వం పెట్టింది. దేశంలోని ఇతర రాష్ట్రాలలో ఇటువంటి విధానం అమలులోలేదు. కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అది అమలు జరుగుతోందని చెప్పడానికి విద్యాశాఖ మంత్రిగా నేను గర్వపడుతున్నాను. అదే విధంగా ఎనిమిదవ తరగతి విద్యార్థుల నుంచి మొదలుకుని విద్యార్థులందరికీ గత డిసెంబర్ 21వతేదీ ముఖ్యమంత్రిగారి జన్మదినం నాడు ట్యాబ్స్ పంపిణీ చేశాం. అలాగే ప్రతి సంవత్సరం విద్యార్థులకు

ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది. రాబోయే డిసెంబర్ 21వతేదీన కూడా ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తామనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అందులోనూ ఎనిమిది, తొమ్మిది తరగతుల విద్యార్థులకు సిలబస్‌కు అనుగుణంగా బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్స్ అందిస్తున్నాం.

ఈ నేపథ్యంలో మరో విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. చాలా మంది ప్రతిపక్ష నాయకులు బయట ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కానీ తెలిసో తెలియకో వాళ్ల విమర్శలు చేస్తున్నారనే భావన నాకుంది. వాళ్ల సరిగ్గా అవగాహన చేసుకోరు, అధ్యయనం చేయరు. బైజూస్ యాజమాన్యంతో ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నదనే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు బయట పదేపదే మాట్లాడుతున్నారు. ప్రభుత్వం నుంచి బైజూస్‌కు డబ్బు వెళుతోంది, అందుకే వాళ్లతో ఒప్పందం చేసుకున్నారని కూడా వాళ్ల మాట్లాడుతున్నారు. కానీ అది అవాస్తవం. ముఖ్యమంత్రిగారిని కలిసిన తరవాత రాష్ట్రంలోని ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులందరికీ ఉచితంగా కంటెంట్ అందించాలనే నిర్ణయానికి బైజూస్ యాజమాన్యం వచ్చింది. అందుకు అనుగుణంగానే ప్రభుత్వం బైజూస్ యాజమాన్యంతో ఎంఓయూ చేసుకుంది. ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా బైజూస్ యాజమాన్యానికి చెల్లించడంలేదనే విషయాన్ని సభ ద్వారా బయట మాట్లాడుతూ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న వారందరికీ తెలియజేస్తున్నాను. విద్యావిధానంలో అనేక మార్పులు, కార్యక్రమాలు చేస్తున్న వాస్తవ పరిస్థితిని వారందరూ అర్థం చేసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పాఠశాల విద్యకు సంబంధించిన అనేక కార్యక్రమాల గురించి సభకు తెలియజేశాను.

అధ్యక్షా, పాఠశాల విద్యతోబాటు ఉన్నతవిద్యలోనూ ప్రభుత్వం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఉన్నతవిద్యల్లో ముఖ్యంగా జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనకు ప్రభుత్వం గత నాలుగేళ్ల కాలంలో సుమారు ₹15,600కోట్లు ఖర్చు చేసింది. ఉన్నత విద్యకు సంబంధించి మైక్రోసాఫ్ట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా విద్యార్థులకు సర్టిఫికేట్ కోర్సును ప్రారంభించాం. రాష్ట్రంలో సుమారు 1లక్ష 69వేల మంది విద్యార్థులను ఎంపిక చేసి మైక్రోసాఫ్ట్‌తో ఒప్పందం మేరకు, సంబంధించిన ఫీజు మొత్తాన్ని ప్రభుత్వమే భరించి శిక్షణతో పాటు ఉద్యోగం కల్పించేందుకు అవసరమైన కార్యక్రమాలను చేస్తున్నాం. అందులో 1లక్ష 25వేల మంది విద్యార్థులు సర్టిఫికేట్ కోర్సులో ఉత్తీర్ణత సాధించారనే విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను. డిగ్రీ విద్యార్థులు చదువు పూర్తి అయ్యేలోగా పది మాసాల కాలంలో సర్టిఫికేట్ కోర్సు పూర్తిచేయాలనేది తప్పనిసరి చేశాం. తద్వారా డిగ్రీ పూర్తిచేసిన యువతకు పరిశ్రమల్లో ఉపాధి లభించడానికి సర్టిఫికేట్ కోర్సు ఎంతగానో ఉపయోగపడుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. దేశంలోని ఏ ఇతర రాష్ట్రాంలోనూ ఈ విధంగా జరగడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రప్రథమంగా మొదలుపెట్టామనే విషయాన్ని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఉన్నత విద్యలో రిఫార్మ్స్‌కు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఉన్నత విద్యకు సంబంధించి విశ్వవిద్యాలయాల్లో గత పదిహేనేళ్లుగా భర్తీ కాని 3,268అధ్యాపకుల ఖాళీల భర్తీకి ముఖ్యమంత్రిగారు అనుమతినిచ్చారు. ఖాళీ

పోస్ట్ల భర్తీకి ప్రణాళిక సిద్ధంగా ఉందనే విషయాన్ని గర్వంగా చెబుతున్నాను. ఖాళీలు భర్తీ అయితే కానీ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు అక్రెడిషన్స్ రావు. ఆ విషయంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెనుకబడి ఉంది. రాబోయే కాలంలో ఉన్నతవిద్యలో మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చి రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు భారతదేశంలోనే అగ్రస్థానంలో ఉండేట్టుగా కార్యాచరణ రూపొందిస్తున్నాం. **ఉ.10:20**

రాష్ట్రంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు కూడా ఉన్నాయి. ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లును కూడా ప్రవేశపెట్టి ఆ చట్టానికి కూడా సవరణలు చేశాం. ప్రపంచంలో ఉన్న టాప్ 100 ర్యాంకింగ్ గల విశ్వవిద్యాలయాల నుంచి joint certification తీసుకువచ్చి మన దేశంలో ఉన్న విశ్వవిద్యాలయం, విదేశాల్లో ఉన్న టాప్ 100 ర్యాంకింగ్ గల విశ్వవిద్యాలయం కలిపి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకున్న విద్యార్థికి జాయింట్ సర్టిఫికెట్‌ను జారీచేయాలనే లక్ష్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టాము. ఆ joint certification వల్ల మన విద్యార్థులకు విదేశాల్లో అనేక ఉద్యోగావకాశాలు వస్తాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, నాడు-నేడు పథకం ద్వారా అన్ని పనులు త్వరితగతిన పూర్తిచేస్తాం. గిరిజన ప్రాంతంలో చదువుతున్న విద్యార్థుల కోసం కొన్ని పాఠశాలల్లో హెల్త్ వర్కర్లను నియమించాలని గౌరవసభ్యులు అడిగారు. అటువంటి పిల్లల బాగోగులను చూడడం కోసం ప్రతి పాఠశాలలో ఒక టీచర్‌కు శిక్షణను ఇస్తున్నాము. మిగిలిన సభ్యులు అడిగిన ప్రశ్నలకు రాతపూర్వకంగా సమాధానాలు పంపిస్తాము. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రాథమిక విద్య, ఉన్నతవిద్యపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తోంది. పేద తల్లిదండ్రులకు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వారి పిల్లలను పాఠశాలకు పంపించి వారిని చక్కగా చదివించడం కోసం అమ్మఒడి పథకాన్ని అమలుచేస్తున్నాము. ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు కాక ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకే అమ్మఒడి పథకాన్ని అమలుచేద్దామని నేను ముఖ్యమంత్రి గారితో చెప్పగా, ఒక పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలా, ప్రైవేటు పాఠశాలలో చదివించాలా అనేది తల్లిదండ్రుల వ్యక్తిగత నిర్ణయం, వారి ఆర్థిక పరిస్థితులను బట్టి వారు నిర్ణయం తీసుకుంటారు, ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దడం, డబ్బుకు వెనుకాడకుండా ప్రతి పిల్లవాడు చదువుకోవడమే ప్రభుత్వ బాధ్యత అని ఆయన నాతో అన్నారు. ప్రతి పిల్లవాడు చదువుకుంటే ఈ రాష్ట్రంలో నిరక్షరాస్యత ఉండదనే మంచి ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టారు. తల్లిదండ్రులు వారికి తినడానికి ఉన్నా, లేకపోయినా తమ పిల్లలు బాగా చదువుకుని డాక్టరు, కలెక్టరు, ఇంజనీరు, ప్రొఫెసర్ వంటి ఉన్నతమైన ఉద్యోగాలను పొందాలని ఆలోచిస్తారు. ఈ రాష్ట్రంలో పేదవారందరూ బాగా చదువుకోవాలనే మంచి ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. మన ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలకు సభ్యులంతా మద్దతివ్వాలని మీద్వారా కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER):** ప్రశ్న నం.1975

## డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం

## DR.B.R.AMBEDKAR STATUE

**ప్రశ్న నం.1975 (45)**

**సర్వశ్రీ/శ్రీమతి/డా.మొండితోక జగన్మోహనరావు, కైలే అనిల్‌కుమార్, టి.జె.ఆర్.సుధాకర్ బాబు, కంబాల జోగులు, జొన్నలగడ్డ పద్మావతి, వెలగపల్లి వరప్రసాద్‌రావు, ఎమ్మెల్యేలు.**

**SARVASRI/SMT./DR.MONDITOKA JAGANMOHANARAO, KAILE ANILKUMAR, T.J.R.SUDHAKAR BABU, KAMBALA JOGULU, JONNALAGADDA PADMAVATHI, VELAGAPALLI VARAPRASAD RAO, MLAs.**

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గత ప్రభుత్వ హయాంలో 125 అడుగుల ఎత్తైన డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ఉందా; అయితే, అమలులో వైఫల్యానికి కారణాలేమిటి;

ఆ) 125 అడుగుల ఎత్తైన డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందా;

ఇ) అయితే పనుల పురోగతి వివరాలేమిటి?

**గౌరవ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (డా.మేరుగు నాగార్జున):**

**HON'BLE MINISTER FOR SOCIAL WELFARE (DR.MERUGU NAGARJUNA):**

అ) అవునండీ. అమరావతిలోని శాఖమూరు పార్కులో 20 ఎకరాల విస్తీర్ణంలో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తేది.30.03.2016 నాటి ఎస్.డబ్ల్యు (బడ్జెట్ & ఎల్ఏ) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నం.38 ద్వారా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈపీసీ గుత్తేదారులకు 2018 ఆగస్టులో ఏపీఐఐసీ పనిని అప్పగించింది. చెప్పుకోదగ్గ పనులేవీ జరగలేదు. కాంక్రీట్ విగ్రహానికి బదులుగా ₹246.68కోట్లతో కాంస్య విగ్రహానికి సవరించిన అంచనాలను ఏపీఐఐసీ సమర్పించింది. కానీ, పరిపాలనా మంజూరు ఇవ్వలేదు. అందువల్ల ఈ ప్రాజెక్టు అమలు కాలేదు.

ఆ) అవునండీ. విజయవాడ స్వరాజ్ మైదాన్‌లో 125 అడుగుల విగ్రహం ఏర్పాటుకు తేదీ.07.07.2020నాటి జీవోనం.244ద్వారా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తదనుగుణంగా రెండు విడతలుగా తేదీ.08.03.2021నాటి జీవోఆర్‌టీ నం.43 ప్రకారం ₹268.46కోట్లు, తేదీ22.05.2023నాటి జీవోఆర్‌టీ నం.165 ప్రకారం ₹106.64 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయడమైనది.

ఇ) 125 అడుగుల కాంస్య విగ్రహ ఏర్పాటు పనులు, పెయింటింగ్ పనులు తుది దశకు చేరుకున్నాయి.

భవనాలు:

* 54,000 చదరపు అడుగుల ప్రధాన ప్రాంతం నిర్మాణం పూర్తయింది.

* కన్వెన్షన్ సెంటర్ (1,73,000 చ.అ.) నిర్మాణంలో ఉంది.
* 18 ఎకరాల 33 సెంట్లలో ల్యాండ్ స్కేపింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి. మినీ థియేటర్, ఎగ్జిబిట్స్, మ్యూజియం, మ్యూజికల్ ఫౌంటెన్, నీటివనరులు మొదలైన ఇతర పనులు పురోగతిలో ఉన్నాయి. పింక్ శాండ్ స్టోన్ తాపడం, డిజైన్ చేయబడిన గ్రానైట్ ఫ్లోరింగ్ మొదలైన పనులు పురోగతిలో ఉన్నాయి.

అధ్యక్షా, కాంస్య విగ్రహ ఆర్నేచర్ పనులు పూర్తయ్యాయి. పెయింటింగ్ పనులు, వాల్ క్లాడింగ్ పనులు ముగింపు దశలో ఉన్నాయి. మ్యూజియం హాలు-1 డబ్ల్యుపీసీ పనులు, ఎలక్ట్రికల్ కేబుల్ పనులు పురోగతిలో ఉన్నాయి. మ్యూజియం కోసం ముంబైలో రెప్లికా కంటెంట్ వర్కులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. వడోదరాలో చిత్రపటాల పనులు పురోగతిలో ఉన్నాయి. మినీ థియేటర్ కోసం అల్యూమినియం ఫ్రేమింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి. ఆడియో, వీడియో సామగ్రి కోసం ఆర్డరు చేయబడింది. జెల్లీ అండ్ స్టోన్ క్లాడింగ్ సివిల్ వర్కులు, ఇసుకరాయి పనులు జరుగుతున్నాయి. ల్యాండ్ స్కేపింగ్ సివిల్ వర్కులు కూడా పూర్తయ్యాయి. ఫౌంటెన్ కోసం ఇసుకరాయి పనులు జరుగుతున్నాయి. వాటర్ బాడీ టైల్స్ పనులు పూర్తయ్యాయి. ఎర్రమట్టి పనులు కూడా జరుగుతున్నాయి.

**డా.మొండితోక జగన్మోహనరావు (SRI MONDITOKA JAGANMOHANARAO) (నందిగామ):** అధ్యక్షా, ధన్యవాదాలు. డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు బహుముఖ ప్రజ్ఞాశాలి, father of Indian Constitution, ఆర్థికవేత్త, సంస్కరణవేత్త, న్యాయవేత్త, రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలిగా కూడా మనం పేర్కొనవచ్చు. ఆ కాలంలో ఎవరికైనా గుర్తుకువచ్చేది స్వాతంత్ర్య సమరం. Dr.B.R.Ambedkar transformed this Country into a freedom which holds true meaning of freedom for everyone. ప్రతి ఒక్కరి స్వాతంత్ర్యం కోసం ఈ దేశానికి ఆయన చేసిన సేవ ఎనలేనిది. అంబేడ్కర్ గారంటే బడుగు బలహీనవర్గాలకు రిజర్వేషన్లు తెచ్చిన వ్యక్తి అని చాలామంది భావిస్తారు. అది ఒక భాగం మాత్రమే. ఈ దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందరికీ ఉండాలని కోరుకున్న మహానుభావుడు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు. God father of India ఎవరంటే none other than Dr.B.R.Ambedkar. ఆయనను ప్రపంచ మేధావిగా ప్రపంచమంతా గుర్తించింది. ఆయన ఎన్ని అవమానాలు, ఇబ్బందులకు గురైనప్పటికీ భారతపౌరుల సమానత్వాన్ని, న్యాయాన్ని, సేచ్ఛని, సౌభ్రాతృత్వాన్ని, వ్యక్తిగత మర్యాదను ఏమేరకు చేయగలరో ఆమేరకు చేసిన గొప్ప వ్యక్తి. కశ్మీరు అంశం, మహిళా రిజర్వేషన్లు వంటి ఏ అంశం తీసుకున్నా ఆయా రంగాల్లో ఆయన ఒక ప్రత్యేకమైన ముద్ర వేశారు.

**ఉ.10:30**

అధ్యక్షా, ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లు విషయంలో కావచ్చు అన్ని రంగాలలోనూ ఈ దేశ పౌరులకు, సమాజాభివృద్ధికి అంబేడ్కర్‌గారు ఎనలేని సేవలు చేశారు. మా

ఎన్‌టీఆర్ జిల్లా విజయవాడలోని స్వరాజ్ మైదాన్‌లో ఆయన విగ్రహాన్ని పెట్టి ఆ మైదానాన్ని బీఆర్ అంబేడ్కర్ స్వరాజ్ మైదాన్‌గా మార్చిన జగన్మోహన్‌రెడ్డి గారికి అందరి తరఫున హృదయపూర్వక నమస్కారాలు, ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అంబేడ్కర్ గారు ఈ దేశానికి ఏది గొప్పదని భావించారో ఆ విధంగానే జగన్మోహన్‌రెడ్డి గారు ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. అది సామజిక న్యాయం కావచ్చు, మహిళా సాధికారిత కావచ్చు లేదా బ్యాంకింగ్ వ్యవస్థ కావచ్చు. సహకార వ్యవస్థ ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో లాభాలబాట పొందిందంటే జగన్మోహన్‌రెడ్డి గారు పెట్టుకున్న నమ్మకమే వ్యవస్థను మార్చిన తీరు మనందరికీ తెలుసు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించడానికి కారణం అంబేడ్కర్ గారి కృషి, ఆయన సబ్మిట్ చేసిన రిపోర్ట్ అని అందరికీ తెలుసు The Hilton Young Commission ద్వారా ఈ దేశానికి రిజర్వు బ్యాంకు వచ్చింది.

అదేవిధంగా సహకార వ్యవస్థ కూడా మన రాష్ట్రంలో అభివృద్ధి బాట పట్టిందంటే కేవలం జగన్మోహన్‌రెడ్డి గారి కృషి ఉంది. అంబేడ్కర్ గారు ఈ దేశం, సమాజం అభివృద్ధి చెందాలని ఏమేమి చేశారో అవన్నీ ఈ రాష్ట్రంలో అమలుపరుస్తున్న మహానుభావుడు, గొప్ప వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి గారు. ఎవరి మన్ననలు పొందటానికో కాకుండా అంబేడ్కర్ గారి స్ఫూర్తితో వెళితే ఈ దేశం ముందుకు వెళుతుంది, పౌరులందరికీ అభివృద్ధి ఫలాలు చేరుతాయని భావించారు. అది వ్యవసాయరంగమైనా కావచ్చు, ఏ రంగమైనా కావచ్చు. మహిళా ఉద్యోగులకు మెటర్నిటీ లీవు దగ్గర నుండి లేబర్ పాలసీ విధానాల వరకు అంబేడ్కర్ గారు సూచించిన విధంగానే జరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి గారు అంబేడ్కర్ సిద్ధాంతాన్ని నమ్మబట్టి ఆ రాజ్యాంగాన్ని ఇక్కడ అమలుపరచబట్టి వ్యక్తిగత గౌరవం దక్కుతోంది. వైద్యం, విద్య, మహిళా సాధికారిత, సామాజికన్యాయం అందిస్తూ ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళుతున్నారు.

అధ్యక్షా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గారి విగ్రహంతోపాటు అంబేడ్కర్ పార్క్ అక్కడ ఏర్పాటు చేశారు. అది భారతదేశంలోనే ఒక ప్రత్యేకమైనది. అది స్మృతివనం కావచ్చు, మరొకటి కావచ్చు అంబేడ్కర్‌కు సంబంధించినవే కాకుండా ఆయన స్ఫూర్తితో భారత పౌరులకు కావలసినవన్నీ అక్కడే ఉన్నాయి. అది మ్యూజియం, కన్వెన్షన్ సెంటర్, ఓపెన్ ఎయిర్ థియేటర్ కుడ్యచిత్రాలు, ఎగ్జిబిషన్ సెంటర్, లైబ్రరీ..... ఇవన్నీ అక్కడ ఎందుకంటే కచ్చితంగా ఆ స్ఫూర్తితో వెళితేనే దేశం అభివృద్ధి చెందగలదు. కాబట్టి కచ్చితంగా ఆయన గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత, అవసరం ప్రతి ఒక్కరికీ ఉంది కాబట్టే ఇంత గొప్ప సెంటర్‌ను ఇక్కడ స్థాపించుకున్నాం. త్వరలోనే నవంబర్ 26వ తేదీన ప్రారంభోత్సవం జరుపుకోబోతున్నాం. ఈ సందర్భంగా ఈ రాష్ట్ర పౌరులందరి తరఫున జగన్మోహన్‌రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ గారి గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ దేశ సమగ్రతకు, అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎంత గొప్పవో తెలుసుకోవాలి. ఆ స్ఫూర్తితో వెళితేనే భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుంది. అభివృద్ధి, సామాజికన్యాయం, సమానత్వం అందరికి అందుబాటులో ఉంటాయని తెలియజేస్తూ ఈరోజున ఇక్కడ మీముందు నిలబడి

అంబేద్కర్ గారి వంటి గొప్ప వ్యక్తి గురించి మాట్లాడటం ఒక వైద్యుడిగా ఆయన అందించిన ఫలాలతో ఇక్కడ ఒక శాసనసభ్యుడిగా జగన్మోహన్‌రెడ్డి గారి ప్రోత్సాహం, ప్రేమతో నాలుగు మాటలు మాట్లాడే అదృష్టం నాకు ఒక వరంగా భావిస్తున్నాను. అందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ వెలగపల్లి వరప్రసాద్‌రావు (SRI VELAGAPALLI VARAPRASADRAO) (గూడూరు):** ధన్యవాదాలు అధక్షా, గౌరవ సభ్యులు జగన్మోహనరావు చాలా చక్కగా చెప్పారు. వారు చెప్పని కొన్ని విషయాలు నేను చెప్పాలని అనుకుంటున్నాను. వర్ణవ్యవస్థ గత ఐదువేల సంవత్సరాలుగా మనలను ఎంతో పీడిస్తున్న సంగతి మనందరికీ తెలిసిందే. మరొక విధంగా సనాతనధర్మం ఎవరిని ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచుకుంటూ వస్తోంది. రాజకీయ ప్రజాస్వామ్యం వచ్చినప్పటికీ సామాజిక ప్రజాస్వామ్యం, ఆర్థిక ప్రజాస్వామ్యం, బడుగు బలహీనవర్గాలకు చాలా దూరంగానే ఉండిపోయాయి. అంతకు మునుపు హిందూమతంలో ఎన్నో ఉద్యమాలు వచ్చాయి. ఆర్యసమాజం, భక్తి ఉద్యమం బ్రహ్మ సమాజం ఇలా ఎన్నో ఉద్యమాలు వచ్చి హిందూ మతంలో వర్ణ వ్యవస్థను తీసివేయాలని ఎంతోమంది సూచించారు. ఎవరైతే సూచించారో వారందరూ హిందువులే అయినప్పటికీ కూడా మిగిలిన దేశాలలో భారతదేశం లాంటి వర్ణవ్యవస్థలు ఎక్కడా లేవు కనుకనే మార్చాలని కోరడం జరిగింది. విచిత్రకరమైన ఆంక్షలు ఉన్నాయి. బడుగు, బలహీనవర్గాల మీద ముఖ్యంగా దళితులమీద ఉన్నాయి. వారు చదువుకోకూడదు, ఉద్యోగాలు చేయకూడదు, వ్యాపారాలు పెట్టుకోకూడదు, వారి పేరుమీద భూములు ఉండకూడదంటూ విచిత్రకరమైన ఆంక్షలున్నాయి. అవన్నీ మనుస్మృతిలో రాసి ఉండటం చాలా బాధాకరం. ఆ తరవాత ఒక మహానుభావుడు రావడం జరిగింది. అదే డాక్టర్‌బీఆర్ అంబేద్కర్. వారికి ముందున్న జ్యోతీబాఫూలేని కూడా మనం మర్చిపోకూడదు. జ్యోతీబాఫూలే మహానుభావుడు ఎంతో ఉన్నతమైన ఆలోచనలు కలవారు. దళితులకు, మహిళలకు విద్య ఇవ్వకూడదంటూ బహిష్కరించినా కూడా జ్యోతిబాఫూలే భయపడకుండా తన సతీమణితో వెళ్లి దళితులకు, మహిళలకు గొప్ప సేవ చేయడం మనం మర్చిపోకూడదు.

అలాగే మరొక స్ఫూర్తి దాత అంబేద్కర్ రావడం జరిగింది. వారి స్వీయచరిత్రను మనం ఒకసారి చదివితే చాలా బాధాకరంగా ఉంటుంది. అందులో ఏవిధంగా వారు అవమానాలు పడ్డారో ఆరు సంఘటనలతో చక్కగా రాస్తారు. చివరకు నాయీబ్రాహ్మణులు కూడా క్షవరం చేయకపోవడం, ఆటో రిక్షా కూడా దొరకకపోవడం వంటి చాలా అవమానాలు పడ్డారు. అయినప్పటికీ ఎవరినీ దూషించకుండా ఈ వర్ణవ్యవస్థ అంతా హిందూ మత గ్రంథాల్లో ఉంది. అవి రూపుమాపితేనే ఈ వ్యవస్థ పోతుందనే పట్టుదల పెరిగింది. వారు మంత్రిపదవి నుండి ఎందుకు రాజీనామా చేశారో తెలియకపోవచ్చు. చాలామంది ఒకవేళ అనుకోవచ్చేమో దళితుల కొరకు లేదా రిజర్వేషన్ కొరకు చేశారని అనుకోవచ్చు. కానేకాదు. ఆయన హిందూ కోడ్ బిల్లు పెట్టించారు. హిందూ కోడ్ బిల్లులో ఏవిధంగా చెప్పారంటే మన భారతదేశంలో మహిళలకు ఉండవలసిన స్థానం లేదు. కుమారులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నాము,

కుమార్తెలకు మనం ప్రాధాన్యతనివ్వడం లేదు అనే ఉద్దేశంతో సమాన హక్కులు కల్పించాలన్నారు. అది మాత్రమే కాకుండా కోడలిగా వెళ్లిన తరవాత కూడా ఒక వేళ భర్త చనిపోతే ఆ ఆస్తి కూడా తనకు రావాలి, అలాగే కుమారుడు ఏవిధంగా తన తండ్రి ఆస్తిని అమ్ముకోడానికి హక్కు ఉందో అలాగే కుమార్తెకు కూడా హక్కు ఉండాలని సూచించిన వ్యక్తి. మగ పిల్లవాడేమో ఆస్తి అమ్ముకోవచ్చు కానీ కుమార్తె మాత్రం అమ్ముకోడానికి వీలులేకుండా గతంలో ఉండేది. ఇవన్నీ చూసిన తరవాత కుమారునితోపాటు, కుమార్తెకు కూడా సమాన హక్కు ఉండాలని పట్టుదలతో హిందూ కోడ్ బిల్లు తీసుకువచ్చారు. బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన నాలుగు సంవత్సరాలపాటు వేచి చూశారు.

**ఉ.10:40**

అధ్యక్షా, 1952లో ఎన్నికలు వస్తున్నందున, పురుషులు ఓట్లు వేయరేమోనని కాంగ్రెస్ అందుకు అంగీకరించకపోవడంతో, కేవలం మహిళల కొరకు వారు మంత్రి పదవికి రాజీనామా చేశారని చాలా మందికి తెలియకపోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ రావడానికి వారూ కీలక పాత్ర వహించారని చెప్పడంలో ఆశ్చర్యం లేదని జగన్మోహన్ రావుగారు అన్నారు. రూపాయికి విలువ లేని రోజులలో డాలర్ వర్సెస్ రూపీ అనే చక్కని థీసిస్‌ను తయారుచేసి ప్రపంచంలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఒంటరి పోరాటం చేస్తూ వారు ఏరోజూ పదవి ఆశించలేదు. వారిని చూసి మనం చాలా నేర్చుకోవాలి. చివరికి రిజర్వేషన్స్ వచ్చిన తరవాత, చనిపోకముందు అంబేడ్కర్‌గారు ఒక మాట అన్నారు. ఇద్దరిని చూసి నేను నిరాశ పడుతున్నాను. ఒకరు ప్రభుత్వ ఉద్యోగులు, మరొకరు రాజకీయవేత్తలు. రిజర్వేషన్స్ ద్వారా వచ్చినా వారి ఉద్దేశాలు, ఆశయాలను మర్చిపోయి స్వతంత్రంగా ముందుకు వెళ్లాలని, కేవలం వారి కొరకు, వారి కుటుంబాల కొరకు పనిచేస్తున్నారు. నేను పెట్టిన రిజర్వేషన్లు అంత ఫలించినట్లుగా లేవని ఆయన బాధ పడినట్టుగా నేను చదివాను. ఆయన పదవిని ఆశించలేదు. కమ్యూనల్ అవార్డు గురించి మనందరం ఒకసారి తెలుసుకోవాలి. కమ్యూనల్ అవార్డు ప్రకారం ముస్లింలకు ఏవిధంగా ఒక ప్రత్యేక ఎలెక్టరేట్ ఇచ్చారో అదే విధంగా వీరికీ ఇవ్వవలసిన ఆవశ్యకత ఉంది. మిగిలినవాళ్ళతో పోలిస్తే దళితులలో నైపుణ్యత, చాతుర్యం బయటికి రాదు. తరతరాలుగా వారు అణగదొక్కబడి ఉన్నారు. కాబట్టి మిగిలిన వారితో పోటీపడటం చాలా కష్టమనే ఉద్దేశంతో ఒక సెపరేట్ ఎలెక్టరేట్ పెట్టాలని వారు సూచించారు. అప్పుడు మహాత్మా గాంధీగారి ఆలోచన ప్రకారం, మొత్తం జనాభాలో దాదాపు 25శాతం ఉన్న దళితులు హిందువుల నుంచి విడిపోతే ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో వారు దానికి వ్యతిరేకించారు. అప్పుడు మదన్‌మోహన్ మాలవీయ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వంటి పెద్ద నాయకులందరూ మహాత్మా గాంధీగారు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు, వారి ప్రాణం కాపాడాలని కోరారు. కేవలం మహాత్మా గాంధీగారి ప్రాణం కాపాడడం కోసం ఆయనకు ఇష్టం లేకపోయినా, చివరికి ఆ కమ్యూనల్ అవార్డు, సెపరేట్ ఎలెక్టరేట్‌ని ముందుకు తీసుకెళ్ళలేకపోయారు.

అధ్యక్షా, ఆయన దళితులకు మంచి చేయాలని కంకణం కట్టుకున్నప్పటికీ, మహాత్మా గాంధీగారి ప్రాణాలను కాపాడారు. ఆ సమయంలో ఆ నిర్ణయం తీసుకోకపోతే గాంధీగారు ఆమరణ నిరాహార దీక్షను వాపసు తీసుకోలేరు, తరవాత చాలా అనర్థాలు జరిగుండేవి. ఆయన పెద్ద మనసుతో, మనస్సాక్షికి వ్యతిరేకంగా అలా చేశారు. పోతే ఒక ప్రాణమే పోతుంది, 25శాతం ఉన్న వారి కొరకు నిలబడమని పెరియార్‌తో సహా చాలా మంది అడిగినప్పుడు కూడా కేవలం మహాత్మా గాంధీగారి ప్రాణం కొరకు ఆయన ఆశయాలలో అదొక్కటి నెరవేర్చుకోలేక పోయారు. ఆయన రాజ్యాంగాన్ని చాలా చక్కగా రాశారు. ఈరోజు మైనార్టీలు వారి మతాన్ని ఆచరించుకుంటున్నారంటే అంబేద్కర్‌గారు ఎంత ఆలోచించి అలా చేసి ఉంటారు. లేకపోతే ఇప్పుడున్న పరిస్థితిలో పాకిస్థాన్ లాంటి దేశాలలాగా తయారయ్యేది. భారతదేశంలో రకరకాల కులాలు, మతాలు ఉన్నాయి. వారందరికీ వాక్ స్వాతంత్ర్యంతో పాటు మత స్వాతంత్ర్యం కూడా ఇచ్చారు. ఈరోజు అందరూ చక్కగా దర్జాగా ఉంటున్నారు. అలా లేకపోతే సిక్కులు, ముస్లింల పరిస్థితి ఎలా ఉండేదో అని గుర్తు చేస్తున్నాను. ఆయన ఎనలేని సేవలు చేశారు. ఆయన ప్రజాస్వామ్యం గురించి ఎంత చక్కగా చెప్పారంటే రిజర్వేషన్లు ఇస్తే సరిపోదు, అది రాజకీయ ప్రజాస్వామ్యం మాత్రమే. దానితో పాటు సామాజిక ప్రజాస్వామ్యం లేనప్పుడు మనిషి పూర్తిగా గౌరవం పొందలేడు, సంతోషంగా ఆత్మాభిమానంతో ఉండలేడనే ఉద్దేశంతో రాజకీయ ప్రజాస్వామ్యంతో కలిపి సామాజిక ప్రజాస్వామ్యం కూడా ఉండాలి. ఎందుకంటే సామాజిక ప్రజాస్వామ్యం ఉంటేనే ఆర్థిక ప్రజాస్వామ్యం వస్తుంది. ఆర్థిక ప్రజాస్వామ్యం ఉంటేనే నిజమైన రాజకీయ ప్రజాస్వామ్యం వస్తుందని, ఈ మూడూ కలిపినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యమని తేటతెల్లగా చెప్పగలిగిన ఈ మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్.

అధ్యక్షా, మన రాజ్యాంగం అంతా ఒక ఎత్తు, నిర్దేశిక సూత్రాలు ఒక ఎత్తు. ఎందుకంటే భారతదేశంలో అసమానతలు చాలా ఎక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో అవి మరీ ఎక్కువ. ఈ అసమానతలు తొలగాలని ఆలోచిస్తే తప్ప అది జరగదు. ప్రతి ఒక్కరికీ ఇల్లు, విద్య, ఆరోగ్యం కావాలి. ఇవన్నీ నిర్దేశిక సూత్రాల్లో ఉనప్పటికీ ప్రాథమిక హక్కుల కొరకు కోర్టుకు వెళ్ళొచ్చు, కానీ ఈ నిర్దేశిక సూత్రాలకు మాత్రం కోర్టుకు వెళ్ళలేకపోవడం వల్ల, గత 75 సంవత్సరాలుగా నిర్దేశిక సూత్రాలు ఉండి కూడా, 14 సంవత్సరాలలోపు వారందరికీ కచ్చితంగా విద్య, ఆరోగ్యం, త్రాగునీరు, ఇల్లు, మహిళా సాధికారత ఉండాలని చెప్పినప్పటికీ కేవలం వాటిని ప్రాథమిక హక్కుల్లో పెట్టకపోవడం వల్ల గత 75 సంవత్సరాలుగా వాటికి దూరమైపోయాం. తరవాత ఒక దురదృష్టకరమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు. ఆయన ***** అనుకుంటా. నేను చాలా సార్లు ఎంపీగా ఉన్నప్పుడు ఆయన దళితులను దూషించాడు. ఆయన ఒక దళితుడిగా పుట్టుండి, నేను దళితుడిగా పుట్టాను, కానీ నాకు దళితుడిగా పుట్టడానికి ఇష్టం లేదనే మాట చెప్పి ఉంటే ఫర్వాలేదు, కొంత మేరకు ఒప్పుకోవచ్చు. కానీ ఆయన దళితులుగా

---

***** Expunged as ordered by the Chair.

పుట్టకుండా, ఎవరూ దళితుడిగా పుట్టకూడదని చెప్పడం ఎంత తెలివిలేనితనమో అర్థమవుతోంది. మరో జన్మంటూ ఉంటే మాలవాడిగా పుడతానని గురజాడ అప్పారావుగారు చెప్పారని ఆయనకు మళ్ళీ గుర్తు చేయాలనుకుంటున్నాను. ప్రతి మనిషిలో దేవుడు ఉంటాడనే ***** ఆయనకు లేదు.

అధ్యక్షా, సంక్షేమ శాఖ మంత్రివర్యులు చెబుతూ చంద్రబాబు నాయడుగారు 2016లో అంబేడ్కర్ స్మృతివనాన్ని ఎందుకు ప్రతిపాదించారు? తరవాత దానికి అంత చిన్న స్థలం కేటాయించడం ఏంటి? ఆ చిన్న స్థలంలో కూడా చెప్పింది చేయకపోవడం ఏంటి? కేవలం ఆయన ***** అయినా అయ్యిండాలి లేదా దళితుల మీద కక్ష అయినా అయ్యిండాలి. ఈ రెండూ లేకపోతే ఆయన ఆ విధంగా ప్రవర్తించాల్సిన ఆవశ్యకత ఏముంది. కేవలం దూషించడం మాత్రమే కాకుండా చాలా సార్లు అవమానాలు ఎదుర్కొన్నామని ప్రతి మీటింగ్‌లో మా మంత్రివర్యులు చెప్తుంటారు. మొన్న కూడా గూడూరు వచ్చినప్పుడు చెప్పారు. ఇది చాలా బాధాకరం, కానీ ఏమీ చేయలేం. ఎందుకంటే మేము ఆర్థికంగా, సామాజికంగా నిస్సహాయులం. బీసీల మీద కూడా ఆయన చాలాసార్లు ఈవిధంగా ప్రవర్తించడం జరిగింది. చంద్రబాబు నాయుడు అగ్రకులంలో ఉండి బడుగు బలహీనవర్గాలని తక్కువగా చూస్తున్నారు, అదే అగ్రకులంలో పుట్టిన జగన్మోహన్ రెడ్డిగారు బడుగు బలహీనవర్గాలను భుజాల మీద వేసుకుంటూ, సమాజంలో ఉన్న అసమానతలు తొలగాలంటే సంక్షేమ పథకాలు ఏవిధంగా పెట్టాలి, ఆ సంక్షేమ పథకాలు కూడా కేవలం కడుపు కొరకు పెట్టినట్లు కాకుండా శాశ్వతంగా మార్పు రావాలి, విద్య, ఆరోగ్యం లాంటి తొమ్మిదింటిలో మనిషి సంతోషంగా ఉండాలి. అది చాలా ముఖ్యం. Nine types of happiness of a person depends upon the health. ఈ రెండింటినీ చక్కగా అందిస్తున్నాడు. చంద్రబాబు నాయుడు అంబేడ్కర్ విగ్రహం పెట్టకపోవడంవల్ల మేమంతా అవమానపడి, ఏమీ చేయలేని పరిస్థితుల్లో ధైర్యశాలి, మహానుభావుడు జగన్మోహన్ రెడ్డిగారు అంతకు పదింతలు దీటుగా అంబేడ్కర్ విగ్రహాన్ని పెట్టి మాలో ఉన్న కక్షను, బాధను తీర్చారు.

**ఉ.10:50**

విజయవాడలోని స్వరాజ్ మైదాన్‌లో Heart of the State, Heart of the Cityలో అన్ని రూపురేఖలతో సుమారు ₹400కోట్ల ఖర్చుతో 125అడుగుల విగ్రహం, ఒక కన్వెన్షన్ సెంటర్ సుమారు రెండు వేల మందికి సరిపోయేటట్లు ఏర్పాటుచేశారు. మేధావులు పెట్టినట్లు ల్యాండ్‌స్కేపింగ్, మ్యూజియమ్, లైబ్రరీ లాంటివన్నీ ఏర్పాటుచేసి డా.బి.ఆర్.అంబేడ్కర్‌కి ఏవిధంగా నివాళులు అర్పించాలో, మా అందరి ఆలోచన ప్రకారం ఒక అభినవ అంబేడ్కర్‌లా మన జగన్మోహన్‌రెడ్డిగారు ఇంత చక్కటిది మాకు ప్రసాదించి చివరకు మేమంతా వారికి రుణపడేటట్లు చేశారని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, న్యాయవ్యవస్థ చాలా కీలక పాత్ర వహిస్తుంది. న్యాయవ్యవస్థలో కూడా రిజర్వేషన్లు తీసుకొస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రాలలో ప్రతి దానికి ఐఏఎస్‌లు లాంటి పెద్ద పెద్ద వాటికి ఎంపీలు,

---

***** expunged as ordered by the Chair.

చట్టాలు మార్చడానికి రిజర్వేషన్లు వర్తిస్తాయి. జుడీషియరీకి వర్తించడంలేదు. బీసీ, ఎస్సీలు అక్కడ తెలివి లేకుండా ఉంటారా? ఇక్కడ తమరు, అనుభవజ్ఞులైన బొత్స సత్యన్నారాయణ లాంటి పెద్దలంతా ఉన్నారు. మనమంతా ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి కేంద్రప్రభుత్వానికి పంపించగలిగితే చాలా బాగుంటుందని చిన్న మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, రాజ్యాంగాన్ని సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అందజేసిన వ్యక్తి, అలాగే మానవ హక్కులకు విలువిచ్చిన వ్యక్తి కనుక ఈ చట్టసభలో మహాత్మాగాంధీగారి పక్కన అంబేడ్కర్‌గారి ఫోటో కూడా ఉంచితే చాలా బాగుంటుందని, అన్ని విధాల న్యాయమని తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఉన్న ఈ ముఖ్యమంత్రిగారు పెట్టకపోతే మరి ఏ ముఖ్యమంత్రి అయినా నేను బ్రతికి ఉన్నంత కాలంలో పెడతారా అన్నది నాకు పెద్ద సందేహం. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌గారి ఫోటోను గాంధీగారి ఫోటో పక్కడ పెడితే బాగుంటుందని మా మంత్రివర్యులను, ముఖ్యమంత్రిగారిని కోరుతూ నాకు అవకాశం ఇచ్చిన తమరికి నమస్కారాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

**శ్రీ టి.జె.ఆర్.సుధాకర్‌బాబు (SRI T.J.R.SUDHAKAR BABU) (సంతనూతలపాడు):** అధ్యక్షా, ధన్యవాదాలు. ప్రశ్నలోని కొన్ని అంశాలను గౌరవ మంత్రివర్యులను తమరిద్వారా అడగాలనుకుంటున్నాను. డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం 125 అడుగుల ఎత్తు, మొత్తం కలిపితే 206 అడుగులని చెప్పారు. సుమారుగా 81 అడుగులతో డబుల్ స్టోర్, కింద కన్వెన్షన్ సెంటర్ గురించి వివిధ అంశాలను మంత్రిగారు చెప్పారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ అంటేనే విజ్ఞానగని, మేధావులకు మేధావి. అనేక డిగ్రీలను సంపాదించుకుని దేశ విదేశాలలో భారతదేశ జ్ఞానాన్ని అనేక విధాలుగా ప్రదర్శించిన మహనీయుడు. ఆ మహనీయుడి విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్‌లో స్థాపిస్తున్నారు. ప్రపంచంలో ఇంత కన్నా పెద్ద విగ్రహం ఎక్కడైనా ఉందా అని గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను. మన రాష్ట్రంలో స్థాపిస్తున్న విగ్రహానికి ప్రత్యేకతలు కొన్ని జోడిస్తే బాగుంటుందని, స్టేట్ లైబ్రరీగా భావితరాలకు ఉపయోగపడే విధంగా చేయాలని కోరుతున్నాను. ఆయన అనేక డిగ్రీ పట్టాలు పొంది మనకు మార్గనిర్దేశకులుగా మారిన ఈ శుభసందర్భంలో గౌరవ మంత్రివర్యులు, గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి ఆ ప్రాంగణంలో స్టేట్ లైబ్రరీని, మొత్తం సమాచారం, ప్రాథమికంగా రచించబడిన రాజ్యాంగం, జరిగిన సవరణలు, సవరణ ద్వారా ఈ సమాజానికి జరిగిన మేలు, ఎన్ని సవరణలు జరిగినవి అనే సమాచారాన్ని కూడా లైబ్రరీలో ప్రత్యేకంగా ఉంచాలని నేను మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. 26 నవంబరు విగ్రహావిష్కరణ సందర్భంగా తేది ఖరారు చేసి శాసనసభ ప్రత్యేక సెషన్ ఏర్పాటుచేసి డా.బి.ఆర్.అంబేడ్కర్ ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ ప్రపంచంలోనే అతి పెద్ద విగ్రహాన్ని స్థాపించిన జగన్మోహన్‌రెడ్డిగారి నిర్ణయాన్ని మనమంతా ఈ సభాముఖంగా చర్చించవలసిన అవసరముందని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రివర్యులను, మంత్రివర్యులను కోరుతున్నాను. అది సామాజిక న్యాయ విగ్రహం. కానీ ఇచ్చిన సమాచారంలో సుమారుగా 112మెట్రిక్

టన్నుల ఇత్తడిని నింపి తయారుచేస్తున్న విగ్రహం, 206 అడుగుల ఎత్తులో కనపడే ఒక ప్రతిమగా చూడడం కన్నా భారతదేశ చిహ్నంగా చూస్తే బాగుంటుంది. భారతదేశ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని స్థాపించడం ద్వారా మనమంతా ఆయనను స్ఫూర్తి ప్రదాతగా చూడాలి. మరీ ముఖ్యంగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి అణువణువనా వారి పట్ల వినయ విధేయత, స్ఫూర్తి ఉంటేనే ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్నారు.

అధ్యక్షా, శాఖమూరులో తూతూ మంత్రంగా భూమిని కేటాయించారు. అక్కడ కూడా వివక్షే చూపించారు. ఆయన కోర్ కేపిటల్ అనే ప్రాంతాన్ని విగ్రహానికి సుదీర్ఘంగా పెట్టారు. అది ఒక దారుణమైన అవమానం. కేటాయించిన స్థలంలో కనీస పనులు చేయకుండా మోసం చేశారు. రోజాగారిని అరెస్టు చేసి ఊరూరా తిప్పి హైదరాబాదులో తీసుకెళ్లిన ఉదంతంతో రాష్ట్ర ప్రజల దృష్టిని మార్చడానికి ఆరోజు, ఆ సమయంలో అంబేడ్కర్ విగ్రహం అనే అంశాన్ని వాడుకున్నారు. చంద్రబాబునాయుడు ఏది చేసినా ఎలా చేసినా దానిలో రాజకీయమే ఉంటుంది. ఈ సమాజాన్ని ప్రేమించిన కోణంగానీ, దళితుల మనోభావాలను, ఈ సమాజాన్ని ప్రేమించే వారి మనోభావాలను ఏరోజునా గౌరవించిన పాపాన పోలేదు. ఎవరూ వారిని విగ్రహం పెట్టమని అడగలేదు. కానీ వారంతటవారే ఒక ప్రాంతాన్ని ప్రకటించారు. దానిని అంత అవమానకరంగా చేయవలసిన పరిస్థితి ఏముందని ఈ సభాముఖంగా చెబుతున్నాను. విగ్రహ ప్రాంతమంతా పర్యాటక ప్రాంతంగా మార్చే ఆలోచన ఉందని గౌరవ మంత్రివర్యులు చెప్పారు. ల్యాండ్‌స్కేపింగ్ పనులు జరుగుతున్నాయి. ఎక్కువ మంది పర్యాటకులు రావడం కన్నా అక్కడ విజ్ఞానాన్ని సంపాదించుకోడానికి తగిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు సైన్స్ మ్యూజియం లాంటివి, ఎక్కువగా పిల్లలు సందర్శించడానికి, అక్కడ కూర్చుని రాజ్యాంగాన్ని చదువుకోవడానికి అన్ని వెసులుబాట్లు కల్పించవలసినదిగా కోరుతున్నాను. డా.బి.ఆర్.అంబేడ్కర్ మహనీయుడి గురించి ఉపన్యసిస్తుంటే నాకు భావోద్వేగం కలుగుతుంది. ఎక్కువ సేపు మాట్లాడడానికి నాకు సమయం ఇవ్వరు, మీరు బెల్ కొడతారు. "నీ కోసం జీవిస్తే నీలో ఉంటావు. ప్రజల కోసం జీవిస్తే ప్రజలలో ఉంటావని" చెప్పిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేడ్కర్. వారు ఇచ్చిన గొప్ప స్టేట్‌మెంట్స్‌లో నువ్వా, దేశమా అని ఎవరైనా వారిని అడిగితే దేశమే అని చెప్పిన ఘనుడు, మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్.

అధ్యక్షా, సామాజికన్యాయం, అంటరానితనాన్ని రూపుమాపడం, మహిళలకు శక్తిని, సాధికారతను ప్రసాదించడం చదువుకు విలువ చెప్పడం, అందరికీ విద్య నేర్పించాలని, అందరికీ మాట్లాడే హక్కు, జీవించే హక్కు ఉండాలని, పాలనా వికేంద్రీకరణ అవసరమని చెప్పారు. ప్రభుత్వం అందరి దగ్గరకు రావాలని సూచించారు. బహుశా ఈ సమాజాన్ని ప్రేమించేవారు జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకువచ్చిన సంస్కరణలలో నాకు బాగా ఇష్టమైనది, ప్రతివారికి నచ్చే విషయం ఏమిటంటే ఈ సమాజంలో కులాలు, మతాలు, ప్రాంత విభేదాలు ఉండకూడదనుకునే ఈరోజు గ్రామ, వార్డు

సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారు. మన గ్రామాలలో మనం పరిపాలించుకునే సర్వహక్కులను ఇచ్చిన మహానీయుడు జగన్మోహన్‌రెడ్డిగారు.

**ఉ.11:00**

అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారి సంస్కరణల మూలాలు చాలా గొప్పవి. ఎందుకంటే జగన్మోహన్‌రెడ్డిగారి పాలనా ఫిలాసఫీ అంబేడ్కర్ మహాశయుడితో లింకయ్యి ఉంది. అందుకే రాష్ట్రానికి మూడు రాజధానులు ఉండాలని కోరుకున్నప్పుడు అంబేడ్కర్‌గారు కనిపిస్తున్నారు. అలాగే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో, విద్యా శాఖ మంత్రిగారు చెప్పిన సంస్కరణలలో, రైతులకు ఇచ్చిన పథకాలలో కూడా అంబేడ్కర్ మహాశయుడే కనిపిస్తున్నాడు. అంటే ప్రతి అంశంలో ఈ సమాజాన్ని ప్రేమించి విగ్రహాలు పెట్టుకునే అత్యున్నత స్థాయిలో ఉన్న అంబేడ్కర్ ఆలోచనా విధానాన్ని ఈరోజు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు మాత్రమే భారతదేశ రాజకీయాలలో చేసి చూపించారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారి విగ్రహాలు పెట్టడం, సంస్కరణలు తీసుకురావడం ఒక ఎత్తయితే, మా అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సంఘటన జరిగింది. కత్తి పద్మారావు అనే ఒక దళిత మేధావి అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తే వారిని గౌరవిస్తూ సత్కరించి ఆయనకు ఒక అవార్డు ఇస్తుంటే కనీసం నడవడానికి ఇబ్బంది పడుతూ వేదిక మీదకు వచ్చినప్పుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు స్వయాన వంగి ఆ కత్తి పద్మారావుగారి పాదాలను తాకి ఆ కాలుని సరైన పొజిషన్‌లో పెట్టారు. ఆ సంఘటన మా గుండెల్లో నుండి చెరిగిపోదు. ఒకప్రక్క అవమానాలు చేసేవారు ప్రతిపక్ష నాయకుడిగా జైలులో కూర్చున్న వ్యక్తి నారా చంద్రబాబునాయుడుగారు అయితే పదేపదే మా అంతరాత్మలను, మమ్ములను స్పృశించి మమ్మలి సంస్కరించి బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని స్థాపించడం ద్వారా సమాజాన్ని ప్రేమించేవారిలో అత్యున్నతమైన వ్యక్తిగా జగన్మోహన్‌రెడ్డిగారు ఉంటారని మీద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారిని, అంబేడ్కర్ మహాశయుడిని ఆయన పెట్టిన విగ్రహానికి సంబంధించి ఆయన దళితుడనో లేకుంటే దళితుల ప్రతిమ అని ఈ సభలోని సభ్యులు భావించకూడదు. పూజ్య బాపూజీ, నెహ్రూల కులం గురించి ఎప్పుడూ ప్రస్తావన రాదు. అలాగే దయచేసి అంబేడ్కర్‌గారిని దళితుల నాయకుడని అనకూడదని నేను ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను. మహనీయులు, మహాపురుషులు, యుగకర్తలు, విశ్వమానవులైన వారిని కులాలతో సమీకృతం చేయకూడదని ఈ సమాజాన్ని ప్రేమించారు కాబట్టి అందరికీ అన్ని హక్కులు ఉండాలని కోరుకున్నారు. అందర్ని ప్రేమించారు అందరూ బాగుండాలని కోరుకున్నారు కాబట్టి నాలాంటి వాళ్ళం, మొండితోక జగన్మోహన్‌రావు లాంటివాళ్ళు ఈ సభలో కూర్చున్నామంటే ఆరోజు వారు ఇచ్చిన గొప్ప అవకాశమని వారు ఇచ్చిన అవకాశాల ద్వారా క్వాలిటీ పీపుల్‌ను సెలెక్ట్ చేసుకుని ఈ సభలోకి

తీసుకువచ్చిన ఘనచరిత్రను వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారికి ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

**శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (SMT.JONNALAGADDA PADMAVATHI) (సింగనమల):** అధ్యక్షా, గ్రాఫిక్స్‌లో అమరావతిని మహానగరంగా చూపించిన గత ముఖ్యమంత్రి కనీసం మాస్టర్ ప్లాన్‌లోనైనా డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి విగ్రహం ఏర్పాటు చేయాలని భావించారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. జగనన్న ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక జిల్లా పేరుని డా.అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా మార్చి అంబేడ్కర్‌గారిపై ఉన్న గౌరవాన్ని చాటుకున్న విధంగా గత ప్రభుత్వంలో ఏదైనా జిల్లాకు గానీ ప్రాంతానికి గానీ అంబేడ్కర్‌గారి పేరుని ప్రతిపాదించి ఉంటే వివరాలు తెలుపగలరు.

అధ్యక్షా, గతంలో ఎస్సీలుగా ఎవరైనా పుట్టాలి అనుకుంటారా అని అత్యున్నత స్థాయిలో ఉన్నవారు కూడా అనడం విన్నాము. అలాగే మంత్రి హోదాలో ఉండి కూడా ఎస్టీలు శుభ్రంగా ఉండరు అని ఎస్సీ, ఎస్టీల గురించి చిన్న చూపు చూసి మాట్లాడడం విన్నాము. ఇలాంటి వాళ్ళందరికీ అంబేడ్కర్‌గారి చరిత్ర పూర్తిగా తెలిసి ఉండకపోవచ్చు. అందుకనే అంబేడ్కర్‌గారి జీవిత చరిత్రను పాఠశాల విద్యలో ఉపవాచకంగా తీసుకురావాలని తమద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే అన్ని కులాల వారు, మతాలవారు మనదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ సమానంగా equally legal protection, freedom, rights అన్నీ అనుభవిస్తున్నారు. కానీ అవన్నీ కూడా అంబేడ్కర్‌గారు మనకు పెట్టిన భిక్ష అని ప్రతి ఒక్క పౌరుడు తెలుసుకునే విధంగా ఆ పుస్తకం ఉండాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే అంబేడ్కర్‌గారు అంటే కేవలం ఎస్సీలకు చెందినవారు అనే ఎంతోమంది నాయకుల్ని చూశాము. మన జగన్మోహన్‌రెడ్డిగారు మాత్రమే మొదటిసారి ఆయన్ని అందరి నాయకుడిగా భావించారు. అటువంటి జగన్మోహన్‌రెడ్డిగారి దగ్గర మేము ఉన్నందుకు చాలా ఆనందపడుతున్నాము. దయచేసి మంత్రివర్యులు దీనిని పరిగణనలోకి తీసుకోవాలని తమద్వారా వేడుకుంటున్నాము.

**డా.మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA):** అధ్యక్షా, ధన్యవాదాలు. పేదరికంలో పుట్టి ఈ దేశ చరిత్రలోనే ఒక కలికితురాయిగా ఈ వ్యవస్థలో అస్పృశ్యత, అంటరానితనాన్ని ఎదురొడ్డి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, మానవత్వం, సామాజికన్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేడ్కర్. వారి స్ఫూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లో 125 అడుగుల బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారి విగ్రహాన్ని ఏర్పాటుచేసే గొప్ప మనసున్న ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఉండడం తద్వారా వారి ద్వారా బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారి విగ్రహ కమిటీకి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా నన్ను అధ్యక్షుడిగా నియమించడం చాలా అదృష్టంగా నా జీవితం ధన్యమైందని మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కులవివక్షకు వ్యతిరేకంగా బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారు పోరాడటం ప్రజాస్వామ్యంలో మన లౌకిక దేశానికి మూలాధారం. స్వీయ క్రమశిక్షణ, దృఢమైన సంకల్పంతో బాబాసాహెబ్ అగ్రవర్ణాల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన విధానం మరచిపోలేము. జీవితంలో ఎదుర్కొన్న అవమానాల

నుండి బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు బలపడ్డారు. మిత్రులు నాతోటి సభ్యులు అనేక రకాలుగా అంబేద్కర్‌గారి గురించి మాట్లాడుతుంటే ఒళ్ళు పులకరించి పోయిందని చెప్పడానికి సంకోచించడం లేదు. దేశంలో మాకంటే ముందు అస్పృశ్యత ఎలా ఉంది, సమాజంలో ఏవిధంగా ట్రీట్ చేశారు, మనుషుల్ని మనుషులుగా చూశారా? తరవాత కాలంలో కూడా మేము ఎదుర్కొన్న సమస్యల్ని గమనిస్తూ ఉంటే బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు లేకపోతే మా పరిస్థితి ఏమిటో ఈ రాష్ట్రంలో ఉన్న, దేశంలో ఉన్న అనేకమంది ప్రజానీకం పరిస్థితి ఎలా ఉండేదో అర్థం కావడం లేదు. ఎందుకంటే అంబేద్కర్‌గారి విగ్రహం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టమని ఎవరూ అడగలేదు. అయితే గత ప్రభుత్వం 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది, మేము కాదనడం లేదు. కానీ ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎలా వచ్చిందంటే నిండు అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులను అవమానపరుస్తూ ఉంటే ఉద్యమాలు వస్తాయని గమనించి, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ నడిబొడ్డున కాల్ మనీ, సెక్స్ రాకెట్ విషయంలో తెలుగుదేశం పార్టీ సభ్యుల ఇన్వాల్వ్‌మెంట్ ఉందని గొడవ జరుగుతుందని గమనించి వెంటనే 125 అడుగుల అంబేద్కర్‌గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే చర్చను చేపట్టడం జరిగింది.

**ఉ.11:10**

125 అడుగుల అంబేద్కర్ విగ్రహాని ఏర్పాటుచేయండి, చేసే ముందు ఆ విగ్రహాన్ని ఎక్కడ ఏర్పాటుచేయాలి అని శాసనసభలో మా సోదరిగారు అడిగారు. ఆ విగ్రహాన్ని తీసుకువెళ్లి అమరావతి రాజధాని నడి బొడ్డున, అసెంబ్లీ దగ్గరో గానీ, అసెంబ్లీ ప్రక్కనో, ఒక ప్రధానమైన ప్రాంతంలో పెడితే జనం హర్షించేవారు. ముళ్లపొదల్లో, చిన్న వర్షం పడితే నడవడానికి వీలు లేని ప్రాంతంలో, జనం నడయాడని ప్రాంతంలో, జనం వెళ్లడానికి అవకాశం లేని ప్రాంతంలో ఎక్కడో ఒక మూలన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని, అది కూడా చాలా తక్కువ స్థలంలో పెట్టడం. అది కూడా కాంస్య విగ్రహం కాకుండా సిమెంట్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబునాయుడుగారు ఆరోజు బాబాసాహెబ్ అంబేద్కర్‌గారికి ఎంత గౌరవం ఇవ్వాలో ఆ ఆలోచనలను ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలో అప్పుడే అర్థమయింది. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్‌గారి సిమెంట్ విగ్రహ నిర్మాణం కోసం గౌరవ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు 2016లో జీవో ఇచ్చి 2019సంవత్సరం దాకా పట్టించుకోలేదు. ఆరోజున ప్రతిపక్షంలో ఉన్న ఈనాటి గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా, నేను మా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నాను. అర్జెంట్‌గా మా పార్టీ అధినేత జగనన్న ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహం పనులు ఏలా జరుగుతున్నాయో ఒకసారి వెళ్లి చూసి రమ్మన్నారు. నేను మా పార్టీ నాయకులు, మా సోదరులు అంబేద్కర్‌గారి విగ్రహాన్ని చూడడానికి వెళ్తుంటే ఆ సమయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు పోలీసుల చేత నన్ను నాతోపాటు మా నాయకులను అన్యాయంగా, దౌర్జన్యంగా అరెస్టు చేయించారు. ఈ అరెస్టు వెనుక చాలా మర్మం దాగి వుంది. జగన్మోహన్‌రెడ్డిగారు

వెళ్లమనడం అంటే అరెస్టు చేయడం కాదు. అంబేద్కర్‌గారి విగ్రహం నిర్మాణం వద్ద, చారెడు మట్టి, ఇసుక వేయలేదు, చిన్న పనులు కూడా చేయలేదు. అది రాష్ట్ర ప్రజలకు తెలిసిపోతుందని మమ్ములను అరెస్టు చేయించారు. టీడీపీ ప్రభుత్వంలో ఈరోజు మా దళిత సోదరులు చాలామంది మాట్లాడుతున్నారు. కొంతమంది పేమెంట్‌తోనో కొంతమంది ఆ పార్టీ ఉనికి కోసం మాట్లాడుతున్నారు. వాళ్ల హృదయంలో మాట్లాడేందుకు ఆ రోజున వాళ్లు చంద్రబాబునాయుడుగారిని అంబేద్కర్‌గారి విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామన్నారు, పెట్టలేకపోయారు, ఎందుకు పెట్టలేకపొయారు అని అడగలేని దుర్భర పరిస్థితిలో ఉన్నారు. ఎందుకు పెట్టలేకపోయారని అడగలేకపోయారు. అదృష్టం కొద్ది జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు.

అధ్యక్షా, మేము ఇక్కడ మాట్లాడే మా శాసనసభ్యులతోపాటు, మా నాయకులు, బయట సంఘాల వారు జగన్మోహన్‌రెడ్డి దగ్గరకు వచ్చి అయ్యా, 125 అడుగుల అంబేద్కర్‌గారి కాంస్య విగ్రహాన్ని పెట్టమని అడగలేదు. ఒకరోజు మమ్మల్ని ముఖ్యమంత్రిగారు పిలిచి అర్జంట్‌గా 125 అడుగుల అంబేద్కర్‌గారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్థలాన్వేషణకై ఆరా తీశారు. మేము విశాఖపట్టణం, గుంటూరు, విజయవాడలోని కొన్ని ప్రాంతాలలో సంబంధిత కలెక్టర్‌లను అడిగితే ఒక రిపోర్ట్‌ను ఇచ్చాము. ఆ రిపోర్ట్‌ను మన ముఖ్యమంత్రిగారికి అందజేశాం. అప్పుడు ముఖ్యమంత్రిగారు ఆ రిపోర్ట్ చూసి మౌనంగా ఉన్నారు. స్థల నిర్ణయం ఎప్పుడు జరుగుతుందో కొన్ని రోజులు వెయిట్ చేద్దామనుకొని మేమందరం అక్కడనుంచి వెళ్లిపోయినాము. ఒకరోజు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు సాయంత్రం సమయంలో మమ్మల్ని ఇంటికి రమ్మంటే వెళ్లినాము. ముఖ్యమంత్రిగారు అన్నా, అంబేద్కర్‌గారి విగ్రహం పరిస్థితి ఎక్కడిదాక వచ్చింది, స్థలం ఎక్కడ చూశారు అని అడిగారు. ఎక్కడా స్థలాలు అందుబాటులో లేవని చెప్పాము. వెంటనే ముఖ్యమంత్రిగారు విజయవాడ నడిబొడ్డున స్వరాజ్య మైదాన్‌లో స్థలం ఉంది, 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేద్దామన్నా అని చెప్పారు. ఆశ్చర్యపోయాను విజయవాడ ఏంటీ? అది విజయవాడ నడి బొడ్డున అనేకమైన తగాదాలు, వివాదాలు ఉన్నాయి, అక్కడ అనేకమంది పెద్ద పెద్ద వాళ్లు నివాసముంటున్నారు. పెద్ద పెద్ద ఉద్ధండులు ఆ ప్రాంతం వాణిజ్యప్రాంతం కాబట్టి, కోట్ల ఆస్తి, ఎలా పెట్టాలి ఎలా ఇస్తారు, ఇంత ధైర్యం ఏంటి? అని మా కమిటీ మంత్రులతో చర్చించి ఆ స్థలం వద్దకు వెళ్లి చూశాము, నిజంగానే చాలా చక్కగా భవనాలు, సంస్థలు ఉన్నాయి. వెంటనే వాటికి ఆదేశాలు జారీ చేసి 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకొని ప్రభుత్వం జీవో జారీ చేసింది. చేసేయెచ్చు ఎందుకంటే ఇప్పడే మా సోదరులు మాట్లాడారు. ఈ రాష్ట్రంలో అనేక పార్టీలు, అనేక రాజకీయ నాయకులు అంబేద్కర్‌గారి పుట్టిన రోజున, చనిపోయిన రోజున మాకంటే ముందుగానే దండలు వేస్తారు. ఈ రోజు మన రాష్ట్రంలో అనేకమంది అంబేద్కర్‌గారిని ఎస్సీలకే పరిమితం చేసే పరిస్థితి వస్తుంది వీటన్నింటినీ కాదని అంబేద్కర్ గారి 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఒక ప్రధానమైన స్థలంలో భారతదేశంలోనే కాదు ప్రపంచం విస్తుపోయే విధంగా యావత్ భారతదేశానికి దిశానిర్దేశం చేసేలా

అంబేడ్కర్‌గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారి నిర్ణయం 'న భూతో న భవిష్యత్' ఆ ఆలోచనే ఒక గొప్ప ఆలోచన. ఆ విగ్రహం కోసం ₹100కోట్ల విలువైన స్థలాన్ని ఇవ్వడమే చాలా గొప్ప ఆలోచన. టీడీపీ ప్రభుత్వంలాగా 2016లో జీవో ఇచ్చి 2019లో విగ్రహం వంక చూసిన పరిస్థితి కాదు. ముఖ్యమంత్రిగారు ఒక గొప్ప ఆలోచనతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీలో నన్ను చైర్మన్‌గా, అనుభవజ్ఞులైన మంత్రి బొత్స సత్యనారాయణగారు, దేవదాయశాఖ మంత్రిగారు, హౌసింగ్ మంత్రిగారు, విద్యాశాఖ మంత్రిగారు మున్సిపల్ శాఖ మంత్రిగారితో కమిటీ వేశారు. ఇంత గ్రౌండ్ లెవల్‌లోకి వెళ్లి ముఖ్యమంత్రిగారు స్పీడ్‌గా చేయించారు. ₹400కోట్లకు పైగా అంబేడ్కర్‌గారి విగ్రహానికి ఖర్చు అయింది. ఇంకా పనులు జరుగుతూనే ఉన్నాయి. అయినా కూడా ఇంకా ఎదురుచూడడానికి సిద్ధంగా ఉన్నారు. 125 అడుగుల కాంస్య విగ్రహంలో క్రింద 85 అడుగుల పెడస్టల్. 85 అడుగుల ఆ పైన 125 అడుగుల విగ్రహం పెట్టడమంటే ఇందాక సభలో సభ్యులు చెప్పినట్లు ఇది ప్రపంచంలోనే ఒక గొప్ప విగ్రహం. ఇది రాబోయే రోజుల్లో గొప్ప స్మారకంగా నిలిచిపోతుంది.

ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఇంత గొప్ప విగ్రహాన్ని ఏర్పాటు చేయడం దానికి అనేక హంగులు దిద్దడం. విజయవాడ వెళ్లాలి, అంబేడ్కర్ గారి స్టాట్యూ చూడాలి, అంబేడ్కర్ రచనలు, అంబేడ్కర్ కన్వెన్షన్ సెంటర్, మ్యూజియం, అత్యాధునిక లైబ్రరీ, యాంఫీథియేటర్‌తో భవిష్యత్ తరాలకు ఒక మాన్యుమెంట్‌గా తయారుచేశారు. దేశవిదేశాలలో అంబేడ్కర్‌గారి ఆలోచనా విధానాలను రంగరించి ఈ దేశ ప్రజలకు అంకితం చేయబోతున్నారు మన గౌరవ ముఖ్యమంత్రిగారు. ఇదే మా నాయకుడిలో ఉన్న గొప్పతనం, ఆత్మస్థైర్యం, అది చెబితే వచ్చేది కాదు. ఇది మనసులో ఉండాలి. ఆ మనసులో ఉంది కాబట్టే ఈ మహనీయుడిని కచ్చితంగా కొనియాడాలి కాబట్టే ఈయన ఆలోచన ఆమలుచేయాలి. వారి ఆలోచనలు భావితరాల భవిష్యత్తుకు ఉపయోగపడతాయి. అంబేడ్కర్ ఈ దేశానికి సరైనోడు అని చెప్పాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి తీసుకొన్న ఈ గొప్ప నిర్ణయం సామాజిక న్యాయానికి తెరతీయబోతుందని గర్వంగా చెప్పకుంటున్నాం. ఈ పనులకు సంబంధించి హరియాణ రాష్ట్రంలో స్టూడియో ఉంటే అక్కడికి వెళ్లాం, అలాగే గురుగ్రామ్‌కి వెళ్లాము. అక్కడ అంబేడ్కర్‌కిగారికి సంబంధించిన శిల్పుల ఆలోచనలను తీసుకొని ఇక్కడ రంగరింపజేశాం. అంబేడ్కర్ విగ్రహానికి సంబంధించి ఇప్పటికే చాలా పనులు అయిపోయినాయి. నేను ఈ సభ ద్వారా శాసనసభ్యులను కోరుకుంటున్నాను ఎప్పుడైనా సమయం ఉంటే విజయవాడ నడిబొడ్డున ఉన్నటువంటి 125 అడుగుల అంబేడ్కర్ గారి కాంస్య విగ్రహాన్ని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు ప్రారంభించక ముందే ఒక్కసారి చూసి ఇంకేమైనా సలహాలు ఇస్తే రాబోయే రోజుల్లో తప్పకుండా అమలుచేస్తామని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారి ప్రతిభను దేశ ప్రజలు గర్వించే విధంగా, ప్రజలు చెప్పుకునే విధంగా దేశంలో ఏ ఒక్క వ్యక్తి అయినా అంబేడ్కర్ గారి విగ్రహాన్ని చూడాలనే విశ్వాసాన్ని, నమ్మకాన్ని తీసుకొని ముందుకు పోతామని తెలియజేస్తున్నాను.

**ఉ.11:20**

జొన్నలగడ్డ పద్మావతిగారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం వాళ్ల ప్లాన్‌లో ఉందా, అంటే ప్లాన్‌లో పెట్టే ప్రభుత్వమా వారిది? అంబేద్కర్ గారి గురించి ఆలోచించే ప్రభుత్వమా వారిది? వాళ్లకు డబ్బులు సంపాదించే ప్లాన్ తప్ప బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని గౌరవించే ఆలోచన వారి ప్లాన్‌లో లేదు. అంబేద్కర్ గారి పేరు ఏ జిల్లాకైనా పెట్టారా అని ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి అడిగారు. రాష్ట్ర చరిత్రలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పేరు ఒక జిల్లాకు పెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. దానితోబాటు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని సాంఘిక సంక్షేమ గురుకులాలకు బాబాసాహెబ్ పేరు పెట్టిన వ్యక్తి మన గౌరవ ముఖ్యమంత్రి గారు. వారి జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో పెట్టాలనే ప్రతిపాదనను తప్పకుండా పరిశీలిస్తాం. సోదరుడు సుధాకర్‌బాబు గారు తమ సుదీర్ఘ ప్రసంగంలో అడిగినట్లుగా అక్కడ ఏర్పాటయ్యే లైబ్రరీలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా బాబాసాహెబ్ గారి పుస్తకాలను సేకరించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేస్తామని తెలియచేస్తున్నాను. ప్రత్యేక శాసనసభ సమావేశాలు పెట్టమంటున్నారు. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతానని తెలియచేస్తున్నాను. సభ్యులు జగన్మోహన్‌రావు గారు మాట్లాడిన విషయాలను పరిగణనలోకి తీసుకుని తప్పకుండా అందరం కలిసి ఈ రాష్ట్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానంలో నడుస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో బాబాసాహెబ్ ఆలోచనా విధానాలు విరాజిల్లే విధంగా ముందుకు వెళతామని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (SRI CHIRLA JAGGIREDDY) (కొత్తపేట):** అధ్యక్షా, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి వచ్చి ఈరోజు ఈ నిండు సభలో మాట్లాడటం అదృష్టంగా భావిస్తున్నాను. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరు పెట్టిన జగన్మోహన్‌రెడ్డి గారు అంబేద్కర్ గారి నిజమైన వారసుడని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్ర చేస్తూ ప్రజల కష్టాలు తెలుసుకుంటున్నప్పుడు ఏరకంగా ఇంతమంది రుణం తీర్చుకుంటారనే ఆలోచనలో ఉండేవాళ్లం. దళితుల సహకారంతో ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసి మళ్లీ ₹2,25,000కోట్లు సామాన్య ప్రజానీకానికి పంచిపెట్టిన నేతగా, రాష్ట్రంలో ప్రధాన నగరంగా ఉన్న విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం పెట్టడం ద్వారా జగన్మోహన్‌రెడ్డిగారు ఈ రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకున్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ప్రపంచ దేశాలు మనవైపు చూస్తున్న తరుణంలో వారందరూ విభిన్న కులాలు, మతాలు ఈ దేశాన్ని వారు పాలించుకోలేక వారిలో వారే కొట్టుకుంటారనే ఆలోచనలో ఉండేవారు. అటువంటి తరుణంలో ఈ దేశంలో రాజ్యాంగం ద్వారా భిన్న కులాలు ఉన్నా అందరూ సమానత్వంతో ఉండాలన్న ఆలోచన చేసినవారు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు. అంబేద్కర్‌గారు అందరివాడు తప్ప కొందరివాడు కాదని ఈ సభాముఖంగా

తెలియచేస్తున్నాను. రాజ్యాంగం ద్వారానే కాదు, అనేక సంస్కరణలు ఈరోజుకీ జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వంలో మనం అమలుచేస్తున్నాం. మిత్రులు చెప్పిట్లుగా చట్టసభల్లో లేదా నామినేటెడ్ పదవుల్లో 50 నుంచి 55 శాతం పదవులు రిజర్వుడు కేటగిరీలకు ఇచ్చే కార్యక్రమం అంబేడ్కర్ దయ అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం పనులు జరుగుతున్నాయి. శాసనసభ్యులందరూ ఈ విగ్రహాన్ని చూడాలని మంత్రిగారు చెప్పారు. నేను కూడా అక్కడకు వెళ్లి జరుగుతున్న పనులను చూశాను. ముఖ్యంగా అక్కడ ఓపెన్ ఆడిటోరియం సుమారు 2500 మంది కూర్చునే విధంగా ఏర్పాటు చేశారు. కుడ్యచిత్రాల పనులు కూడా చాలా చక్కగా జగన్మోహన్ రెడ్డిగారు ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా ఇవన్నీ చేయిస్తున్నారు. కోనసీమ ప్రాంతంలో మా నియోజకవర్గం, రావులపాలెం కోనసీమ ముఖద్వార ప్రాంతానికి కళా వెంకట్రావు ద్వారా బ్రిడ్జిలు ఏర్పడ్డాయి. తదుపరి మాకు జిల్లా ప్రకటించకముందే మా ప్రాంతవాసుల కోరికమేరకు 40 అడుగుల అంబేడ్కర్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించాలని అనుకోవడం దానికి ₹10లక్షలు వెచ్చించి ఆ కార్యక్రమాన్ని 2014లోనే తీసుకువచ్చాము. తదుపరి ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే జగన్మోహన్‌రెడ్డిగారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే తక్షణం స్పందించి విజయవాడలోనే కాదు, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో రావులపాలెం ముఖద్వారంలో రెండు బ్రిడ్జిల మధ్యలో అంబేడ్కర్ ప్రాంగణానికి ₹1.30 కోట్లు మా జిల్లా ఏర్పడక ముందే గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారు. అదీ జగన్మోహన్‌రెడ్డిగారి చిత్తశుద్ధి అని మనవిచేస్తున్నాను. మెటీరియల్ కాస్ట్ పెరిగిపోవడం వలన సుమారు ₹12 కోట్లు అవుతుందని చెప్పడం వలన దానిని మరలా మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాం. ముఖ్యమంత్రి గారు కూడా విజయవాడ విగ్రహానికి అవుతున్న ఖర్చులో దానిని ఇన్‌క్లూడ్ చేసి దానిని కూడా పూర్తి చేస్తామని చెప్పిన మాటను సభాముఖంగా తెలియచేస్తున్నాను. కాపీస్ కూడా వారికి సమర్పించాము. అక్కడ ఒక ప్రాంగణంగా చేసి దానిని ముందుకు నడిపిస్తున్నాం. నేషనల్ హైవే అనుమతి కొరకు పంపించాం. కలెక్టర్ రిమార్క్స్ వచ్చాయి. నేషనల్ హైవేస్ అథారిటీస్ అథారిటీ కూడా అనుమతి ఇచ్చింది. రావులపాలెం కోనసీమ ముఖద్వారంలో డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి విగ్రహం కూడా వీలైనంత తొందరలో ఏర్పాటు చేసేందుకు మిగిలిన నిధులు కూడా మంజూరు చేసినట్లైతే ఈ రాష్ట్రంలో అంబేడ్కర్ గారి రుణం తీర్చుకునే నేతగా జగన్మోహన్‌రెడ్డిగారు తప్పనిసరిగా ఉంటారని ఈ సందర్భంగా తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ బియ్యపు మధుసూదన్‌రెడ్డి (SRI BIYYAPU MADHUSUDHANREDDY) (శ్రీకాళహస్తి)**: స్పీకర్ గారికి నమస్కారాలు. అంబేడ్కర్ గారంటే దేశ సంపద. ఇంతకు ముందే సుధాకర్‌గారు కూడా బాగా మాట్లాడారు. అంబేడ్కర్‌గారు లేకపోతే ఈ దేశం కనీసం 50 ముక్కలైపోయి 50 దేశాలయ్యేవి. ఆ మహానుభావుడికి డాక్టరేట్ ఇచ్చినా ఆయన దేవుడితో సమానం. ఈ దేశానికి దేవుడిలాంటి వ్యక్తి. కాబట్టి తనవలన దేశంలో అందరూ సంతోషంగా ఉన్నారు. హైదరాబాద్ వెళితే చార్మినార్ అని చెబుతాం. విజయవాడకు వస్తే అంబేడ్కర్ గేట్‌వేలాగా తలెత్తి చూసే విధంగా అంబేడ్కర్

గారి విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. నిజంగా వారి నాన్న పది అడుగులు వేస్తే జగన్మోహన్‌రెడ్డిగారు 110 అడుగులు వేసి అంత పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారు. విగ్రహావిష్కరణ రోజు అదొక పండగ వాతావరణం. ఆరోజు అన్ని ఊళ్ల నుంచి బస్సులు పెట్టగలిగితే రాష్ట్ర ప్రజలందరూ చూస్తారు. అదొక ఎగ్జిబిషన్‌లాగా ఉంటుంది. వల్లభ్‌భాయ్‌పటేల్ విగ్రహం చూశాం. ఆంధ్రప్రదేశ్‌లో అంబేడ్కర్ గారి అంత పెద్ద విగ్రహాన్ని విజయవాడలో పెడుతున్నారు. ఆ మహానుభావుడి విగ్రహం 100 అడుగులు ఉండవచ్చు. కానీ వెయ్యి అడుగులు అందరి గుండెల్లో ఉన్నారు కాబట్టి ఆ మహానుభావుణ్ణి మనందరం తలచుకోవాలి. దేశంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను పిలిచి, అంబేడ్కర్ గారి గురించి తెలిసినవాళ్లను, ఆయన గురించి పోరాడిన వ్యక్తులను పిలిచి పండగ వాతావరణంలో విగ్రహావిష్కరణ చేయాలని సభాముఖంగా స్పీకర్ గారిని కోరుతున్నాను. నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే ఆయన పేరులోనే తండ్రి ఉంది. బాబా అంటే తండ్రి అని అర్థం. దేశానికే తండ్రిలాంటి వారు అంబేడ్కర్ గారు. ఆయనకు ఎన్ని బిరుదులు ఇచ్చినా తక్కువే. జగన్మోహన్‌రెడ్డిగారిని చూసి ఈ రాష్ట్ర ప్రజలు గర్వపడుతున్నారు. వీరిని చూసి మిగతా రాష్ట్రాలు కూడా ఇదేవిధంగా ముందడుగు వేయాలని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**ఉ.11:30**

**శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARA RAO):** అధ్యక్షా, డా.బాబాసాహెబ్ అంబేడ్కర్‌గారు భారత రాజ్యాంగాన్ని రచించారు. నేను జడ్‌పి చైర్మన్, ఎంఎల్‌ఏ, మంత్రినయ్యానంటే అది వారి చలవే అని సవినయంగా తెలియచేసుకుంటున్నాను. భారతదేశంలో వారిని దేవునిగా కొలుస్తారు. నా నియోజకవర్గంలో ఎన్నో విగ్రహాలు పెట్టించాము. భారతదేశం ఆంధ్ర రాష్ట్రంవైపు తొంగిచూసేలా 125అడుగుల విగ్రహాన్ని ఏర్పాటుచేసిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. చంద్రబాబునాయుడు గారు ఆర్భాటంగా విగ్రహం పెడుతున్నానని చెప్పి తరవాత పట్టించుకోకుండా వదిలేశారు. వారివి అన్నీ మాటలే. సమాధి రాళ్లల్లో పునాదిరాళ్లుగా మిగిలిపోతాయి. ఆయనకది అలవాటు. ఈనాడు చెప్పింది చేసే గొప్ప లక్షణమున్న జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండడం మన అదృష్టం. తాడేపల్లి నుండి వారధి మీదుగా వెడుతుంటే నిర్మాణంలోఉన్న అంబేడ్కర్ గారి విగ్రహం అందరికీ కనిపిస్తోంది. భారతదేశంలోని ప్రజలు ఆ విగ్రహం చూసేందుకు విజయవాడ వస్తారు. ఇతర రాష్ట్రాల ప్రజలు వస్తే పర్యాటకంగా కూడా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ఇంతటి బృహత్కార్యం పూర్తి చేయడం మాటలు కాదు. ఒక్క జగన్మోహన్‌రెడ్డి గారికే ఇది సాధ్యమయింది. నేను ఇక్కడ ఎంఎల్‌ఏ, మంత్రిగా ఉన్న సమయంలో ఆవిష్కరణ జరగడం నా అదృష్టమని నేను భావిస్తున్నాను.

**శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU) (విజయవాడ సెంట్రల్):** అధ్యక్షా, నా ముందు మాట్లాడిన సభ్యులు డా.బి.ఆర్.అంబేడ్కర్ గొప్పతనం గురించి మాట్లాడారు. 125అడుగుల అంబేడ్కర్ గారి విగ్రహం పి.డబ్ల్యు.డి. గ్రౌండ్స్‌లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోనే ఉన్నది. ఇది చాలా సంతోషమైన అంశం. సామాజిక న్యాయశాఖకు వారు మంత్రిగా పనిచేశారు. రాజ్యాంగం భారతదేశంలో కాదు ఇతర దేశాలలో కూడా పరిఢవిల్లుతోందంటే అందుకు అంబేడ్కర్‌గారు కారణం. వారు చిన్నవయసు నుంచే సమాజాన్ని మార్చాలనే దృఢసంకల్పంతో ఉండేవారు. విద్య పట్ల, ఇతర అంశాలలో వారు వివక్షను ఎదుర్కొన్నారు. భావితరాలకు అటువంటి వివక్ష ఉండకూడదు, సమాజంలో సమానత్వం తీసుకురావాలనే ఆలోచన భారతదేశానికి దిక్సూచిలా పనిచేసింది. వారు జాతికి ఆదర్శం. ఆయన ఆలోచనా విధానం ద్వారా భావితరాలకు పూలబాట వేసేందుకు దోహదపడింది. రాష్ట్రంలో ఈనాడు సోషల్ రిఫార్మ్స్ జరుగుతున్నాయంటే జగన్మోహన్‌రెడ్డి గారి పార్టీకి, మాకు అంబేడ్కర్ గారే ఆదర్శం. రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజునే విగ్రహాన్ని ఆవిష్కరించడం అంబేడ్కర్‌గారికి ఘనమైన నివాళి అని నేను భావిస్తున్నాను. రాష్ట్రంలోని పాఠశాలల్లోని పిల్లలను స్టడీ టూర్ కింద ఆ విగ్రహం, చుట్టుపక్కన పరిసరాలు, వారి జీవిత చరిత్ర చూపిస్తే వారిలో జ్ఞానసముపార్జకు దోహదపడుతుంది. ప్రభుత్వం ఆ విగ్రహాన్ని అక్కడ ప్రతిష్టించడానికి నిర్ణయం తీసుకోవడమే చాలా సంతోషం. ఆంధ్రప్రదేశ్‌కు విజయవాడ నడిబొడ్డు. ఆ ప్రాంతంలో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి మహానేతలు వారి ఉపన్యాసాల ద్వారా ప్రజలకు చైతన్యం కలిగించి, స్వాతంత్ర్యోద్యమానికి మార్గదర్శకులయ్యారు. ఈ ప్రాంతంలోని స్వరాజ్ మైదానంలో బహిరంగ సభల ద్వారా వారు ప్రజలను ఉత్తేజపరచారు. సామాజిక న్యాయం కోసం ఎనలేని కృషిచేసిన బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి విగ్రహం ఈ ప్రాంతంలో పెట్టడం నూరుశాతం సమర్థనీయమని, వారి ఆశయాలకు, లక్ష్యాలకు జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం ఎల్లవేళలా పనిచేస్తుందని భావిస్తున్నాను. అలాగే, విద్యార్థులకు స్టడీ టూర్స్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కొరముట్ల శ్రీనివాసులు (SRI KORAMUTLA SRINIVASULU):** అధ్యక్షా, ఈ ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణాల పేదలకు అనేక సామాజిక, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను తీసుకువచ్చింది. వీటన్నింటికీ మూలాలు ఒక్కసారి మనం పరిశీలించుకోవాలి. స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు పైబడింది. బ్రిటీష్ వారి ఆగడాలకు, దౌర్జన్యాలకు భారతీయులు తిరగబడి ఎన్నో త్యాగాలు చేసి, బలిదానాలు ఇచ్చిన పిమ్మట మనకు స్వాతంత్ర్యం వచ్చింది. వారు వెళ్లిపోయిన తరవాత మనవాళ్లు వారి దగ్గరకు వెళ్లి మీరు వెళ్లిన తరవాత మాకు అడ్మినిస్ట్రేషన్ ఏవిధంగా చేయాలో తెలియడం లేదని అడిగితే, అందుకు వారు మాకన్నా మీ దగ్గరే మేధావి ఉన్నారు, వారే డా.బి.ఆర్.అంబేడ్కర్ అని కొనియాడారు. అటువంటి అంబేడ్కర్ గారి గొప్ప శక్తి, లక్షణాలు మనం ఎప్పటికప్పుడు మననం చేసుకుంటూ ఉండాలి. నేటి మన రాజ్యాంగంలో గల పీఠికలు, ఆర్టికల్స్ ఎన్నో దేశాలకు మార్గదర్శకంగా ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు. అంత గొప్ప రాజ్యాంగం

మనది. మన రాజ్యాంగం ఎంత శక్తివంతమైనదో ఇతర దేశాలను చూస్తే అర్థమవుతుంది. శ్రీలంక, పాకిస్థాన్, ఫిలిప్పైన్స్ వంటి దేశాలు కూలిపోయాయి. అందుకు కారణం వారి రాజ్యాంగం బలహీనంగా ఉండడమే. భారతదేశం తన రాజ్యాంగం కారణంగా ఇతర దేశాలకు రోల్‌మోడల్‌గా ఉన్నది. అందుకు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేడ్కర్‌గారు కారణం. మహిళలకు ఓటు హక్కు కల్పించింది కూడా వారే. బడుగు బలహీనవర్గాలకు చేయూతనిచ్చింది వారే. వారి స్ఫూర్తితో ముఖ్యమంత్రిగారు ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా బలహీనవర్గాలకు అండగా నిలచారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడో మూలన పడేసిన 125అడుగుల విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున స్థాపించడం ఆషామాషీ కాదు. కేవలం విగ్రహం పెడితే సరిపోదు. రేపటి పౌరులు ఆ విగ్రహాన్ని చూసి ఉత్తేజం పొందాలి. వారు అందరికీ ఆరాధ్యదైవం. వారి ఆశయాలను, లక్షణాలను పుణికిపుచ్చుకుని ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలందరూ అభిమానిస్తున్నారు, ఆదరిస్తున్నారు. అంబేడ్కర్ ఏ కులానికో, మతానికో చెందినవారు కాదు. వారు జాతి సంపద. వారి జయంతి, వర్థంతి ఉత్సవాల్లో అన్ని పార్టీల వారూ ముందుకు వస్తారు. కానీ మా పార్టీ అంబేడ్కర్ లక్ష్యాన్ని నెరవేరుస్తున్నది. అంబేడ్కర్ భావజాలం మా ముఖ్యమంత్రిగారికి ఉన్నది కాబట్టే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి, రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తోంది. ప్రజలు సంతోషంగా ఉన్నారు. పల్లెల్లో కమ్యూనిటీ హాల్సు కనిపిస్తున్నాయి. ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురావడం వల్ల దళితుల్లో కూడా అవగాహన పెరిగింది. ప్రతి ఒక్కరికీ విద్యనందించాలనే లక్ష్యంతో జగన్మోహన్‌రెడ్డి గారు విద్యకు పెద్దపీట వేశారు. వైద్యరంగానికి కూడా సమాన ప్రాధాన్యతనిచ్చి పల్లెల నుండి పట్టణాలవరకూ వైద్య సేవలను అందిస్తున్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

**ఉ.11:40**

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి (SRI CHINTALA RAMACHANDRAREDDY)**: అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాల చివరి రోజు ఈరోజు. జీరో అవర్ పెట్టండి.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**: No Zero Hour, please. నేను చెప్పినట్టుగా సభ్యులు కోఆపరేట్ చేసి ఉంటే, జీరో అవర్ కచ్చితంగా ఉండేది. అన్ని ప్రశ్నల్లో అవకాశాలు అందరికీ కల్పిస్తే, సమయం ఎక్కడుంటుంది? దయచేసి సహకరించండి. జోగారావు గారూ, మాట్లాడండి.

**శ్రీ అలజంగి జోగారావు (SRI ALAJANGI JOGARAO) (పార్వతీపురం):** అధ్యక్షా, విజయవాడ నడిబొడ్డున డా.బి.ఆర్. అంబేడ్కర్ గారి 125అడుగుల విగ్రహావిష్కరణ త్వరలో జరుగబోతోందని చెప్పడానికి నిజంగా నాకు ఒళ్లు పులకరించిపోతోంది. అందుకు కారణం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అంటేనే అంబేడ్కర్‌గారని అర్థం. కాబట్టి ప్రజాస్వామ్యం మీద ఆధారపడిన దేశాల్లోకెల్లా పటిష్టమైన దేశం భారతదేశమని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. ముఖ్యంగా కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ఉన్నతమైన విద్యాసంస్థల్లో అంబేడ్కర్‌గారు

విద్యనభ్యసించారు. ఆయన పుట్టినరోజును World Knowledge Dayగా ప్రకటించిన వైనాన్ని మనం కచ్చితంగా గుర్తుచేసుకోవలసిన గురుతర బాధ్యత ఉంది.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డిగారి పరిపాలనా విధానం, ఆలోచనా విధానం అంబేద్కర్‌గారి స్ఫూర్తి, వారు అవలంబించిన విధానానికి అనుగుణంగానే ఉందనే విషయాన్ని గర్వంగా చెబుతున్నాను. జగన్మోహన్ రెడ్డిగారు తన సుదీర్ఘ ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంగా ప్రజల సమక్షంలో ఒక మాట చెప్పారు. తన తండ్రిగారి ప్రక్కన తన ఫోటో ఉండాలనే విషయాన్ని జగన్మోహన్ రెడ్డిగారు చెప్పినప్పుడు ఎందుకు ఆ మాట అంటున్నారనే ఆలోచన చేశాను. "తన కోసం జీవించేవాడు తనలో ఉంటాడు, జనం కోసం జీవించేవాడు జనంలో ఉంటాడు" అని భావించే అంబేద్కర్‌గారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని జగన్మోహన్ రెడ్డిగారు ఆ మాట అన్నాడని అర్థమైంది.

అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారి పరిపాలన జనం కోసం, రాష్ట్ర ప్రజానీకం కోసం, గ్రామాల్లో ఉండే నాయీ బ్రాహ్మణులు, రజకులు, నేత, గీత కార్మికులు, అట్టడుగు వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నాను. ఈరోజు Human Capital నినాదంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వ వైనం గురించి ప్రస్తావించుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఆరోజు డా.బి.ఆర్.అంబేద్కర్‌గారు ఒక మాట చెప్పారు. "భారతదేశం అభివృద్ధి చెందిందంటే, అద్దాల మేడలోకాదు, రంగుల గోడలో కాదు, మానవుని అభివృద్ధే భారతదేశం అభివృద్ధి" అని చాటి చెప్పారు. అందుకు అనుగుణంగానే జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం హ్యూమన్ కేపిటల్ నినాదంతో సమాజంలోని ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నీ అందేట్టు చూడటంతోపాటు అందరినీ ఆర్థికంగా స్థితిమంతులుగా చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం. అంబేద్కర్‌గారి స్ఫూర్తికి అనుగుణంగానే ప్రభుత్వ లక్ష్యం ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అదే విధంగా Hindu Code Bill మరింత పటిష్టంగా అమలయ్యేట్టుగా చూడటంలో భాగంగానే 50శాతం రిజర్వేషన్ విధానాన్ని జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం అమలుచేస్తోంది. ప్రతి విషయంలో జగన్మోహన్‌రెడ్డిగారు డా.బి.ఆర్.అంబేద్కర్‌గారి స్ఫూర్తితో పరిపాలన సాగిస్తున్నారనే విషయాన్ని గర్వంగా చెబుతున్నాను.

అధ్యక్షా, 1950లో అంబేద్కర్‌గారు ఒక మాట చెప్పారు. "ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలి, ఓటు కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ఉండాలని" అన్నారు. అందుకు అనుగుణంగా జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం సమాజంలో ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పించాలని, సమాజంలో అసమానతలు, తారతమ్యాలు ఉండకూడదని భావిస్తూ, అందరినీ సమకోణంలో చూస్తోందని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

అధ్యక్షా, మీద్వారా చిన్న రిక్వెస్ట్ ప్రభుత్వానికి చేయదలిచాను. దిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌గారు పాఠశాల విద్యకు సంబంధించిన పాఠ్యాంశాల్లో డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి ఆలోచనా విధానాలను చేర్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కచ్చితంగా అంబేడ్కర్‌గారి ఆలోచనా విధానాలను పాఠ్యాంశాల్లో చేర్చాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా కరెన్సీ నోట్ల మీద కూడా డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి చిత్రం ఉండాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సదరు అంశాన్ని కచ్చితంగా ప్రభుత్వం పరిశీలనకు తీసుకుంటుందని భావిస్తున్నాను. Sustainable Development Growthను ప్రామాణికంగా తీసుకుని విద్య, వైద్యం పేదవాళ్లకు ఎలాంటి వివక్ష లేకుండా చూడాలనే స్ఫూర్తి అంబేడ్కర్‌గారికి ఉండేది. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం అందుకు తగ్గట్టుగానే అతి త్వరలో Sustainable Development Growthను చేరుకునే దిశగా పయనింస్తోందని చెప్పేందుకు గర్వపడుతున్నాను.

అధ్యక్షా, చివరిగా ఒక మాట చెప్పదలిచాను. గౌరవ సభాపతి స్థానం వెనుక మహాత్మాగాంధీగారి ఫోటో ప్రక్కనే డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారి ఫోటోను ఏర్పాటుచేస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**డా.మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA):** అధ్యక్షా, డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారి గురించి అసెంబ్లీలో మాట్లాడించాలంటే గత ప్రభుత్వం మొక్కుబడిగా ఒకరిద్దరు ఎస్సీ సభ్యులతో మాట్లాడించి కూర్చోబెట్టే పరిస్థితి ఉండేది. కానీ తమరు గౌరవ సభాపతిగా బాధ్యతలు చేపట్టిన తరవాత బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారికి ఎలాంటి గౌరవం ఇవ్వాలో, వారిని ఏవిధంగా కొనియాడాలో, వారి స్మృతులు ఏవిధంగా గుర్తుపెట్టుకోవాలో, వారి ఆలోచనలు రాష్ట్రంలో ఎలా అమలుచేయాలో కళ్లకు కట్టే విధంగా ఈరోజున తమరు ముందుకు తీసుకువెళ్తున్న పరిస్థితిని అందరూ చూస్తున్నారు. ఆ కోణంలోనే తమరు సభ్యులు మల్లాది విష్ణుగారితో మాట్లాడించిన తీరు గర్వించదగ్గది. వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి విగ్రహం దగ్గరకు స్టడీ టూర్ క్రింద విద్యార్థులను తీసుకురావాలనే విషయాన్ని చెప్పారు. అంబేడ్కర్‌గారి విగ్రహావిష్కరణ జరిగిన తరవాత కోకొల్లలుగా ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా దేశంలోని అన్ని ప్రాంతాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా విద్యార్థులు, మేధావులు విజయవాడకు వచ్చి బాబాసాహెబ్ బి.ఆర్.అంబేడ్కర్‌గారి విధానాలను, స్ఫూర్తిని స్మరించుకుంటారనడంలో ఎటువంటి సందేహం లేదు. అలాంటి పరిణామాలు రాబోయే రోజుల్లో చూడగల్గడమే కాకుండా అంబేడ్కర్‌గారి విగ్రహం విరాజిల్లుతుందనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సోదరుడు శ్రీనివాసులుగారు మాట్లాడుతూ జాతికి నేత అంబేడ్కర్‌గారని చెప్పారు. అలాగే కారుమూరి వెంకట నాగేశ్వరరావుగారు, సోదరుడు జోగారావుగారు కూడా మాట్లాడారు. అంబేడ్కర్‌గారి విగ్రహం ఏర్పాటు చేయడమనేదే ప్రతి ఒక్కరి ఆలోచన, రాష్ట్రానికి ఆవశ్యకత. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారి దూరదృష్టితో అంబేడ్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. గత ప్రభుత్వాలు అంబేడ్కర్‌గారిని అవమానపరిచాయి. కానీ

ఈరోజు ప్రతి ఒక్కరూ గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పుకునే విధంగా అతి త్వరలో డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి విగ్రహ ప్రతిష్ట జరుగబోతుందని తెలియజేస్తున్నాను. ఆ విషయంలో గౌరవ సభ్యులు కొనియాడిన తీరుకు హర్షిస్తూ వారందరికీ నమస్కారాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER)**: ప్రశ్న నం.2011

## కౌలు రైతుల సంక్షేమం
## WELFARE OF TENANT FARMERS

**ప్రశ్న నం.2011(47)**

**సర్వశ్రీ జక్కంపూడి రాజా, కొఠారి అబ్బయ్య చౌదరి, పుప్పాల శ్రీనివాసరావు, అన్నాబత్తుని శివకుమార్, ఎమ్మెల్యేలు.**

**SARVASRI JAKKAMPUDI RAJA, KOTHARI ABBAYA CHOWDARY, PUPPALA SRINIVASARAO, ANNABATHUNI SIVAKUMAR, MLAs.**

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో కౌలు రైతులను అందుకునేందుకు ప్రభుత్వం ఏవైనా చర్యలు చేపట్టిందా;

ఆ) అయినచో, ఆ వివరములు ఏమి; ఇప్పటివరకు కౌలురైతులకు జారీచేసిన గుర్తింపు కార్డుల సంఖ్య ఎంత;

ఇ) కౌలు రైతులకు రైతు భరోసా పథకం వర్తిస్తుందా; పథకం యొక్క విధివిధానములు ఏమి;

ఈ)2014 నుండి 2019 మధ్యకాలంలో కౌలు రైతులకు రుణమాఫీ వర్తింపచేశారా; లేనిచో అందుకు గల కారణములు ఏమి?

**గౌరవ వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి (శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి):**

**HON'BLE MINISTER FOR AGRICULTURE & COOPERATION, MARKETING, FOOD PROCESSING (SRI KAKANI GOVARDHANREDDY):**

అ) అవునండీ.

ఆ) యాజమాన్య రైతుల భూహక్కులను తగువిధంగా పరిరక్షిస్తూ వాస్తవిక సాగుదారులకు ప్రభుత్వ పథకాల క్రింద విస్తరించిన ప్రయోజనాలను సమకూర్చడానికి 17-08-2019 తేదీన 2019 ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల (ఏపిసిసిఆర్) చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసింది.

2019-20 నుండి 2023-24(20-09-2023వరకు) అర్హులైన కౌలు రైతులకు 25,66,147 సీసీఆర్‌సీ కార్డులను జారీచేయడమయింది.

వైఎస్ఆర్ రైతు భరోసా, డా.వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు, డా.వైఎస్ఆర్ ఉచిత పంట బీమా & ఇన్‌పుట్ సబ్సిడీ వంటి వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల క్రింద ప్రయోజనాలతో పాటుగా పంట రుణాలను పొందడానికి కౌలు రైతులకు సీసీఆర్‌సీలు వీలు కల్పిస్తాయి.

| వరుస సంఖ్య | పథకం | 2019–20 నుండి 2023–24 (2023 సెప్టెంబరు వరుకు) | |
|---|---|---|---|
| | | కౌలు రైతుల సంఖ్య | మొత్తం ₹కోట్లలో |
| 1 | వైఎస్ఆర్ రైతుభరోసా | 538227 | 638.79 |
| 2 | ఇన్‌పుట్ సబ్సిడీ | 24153 | 253.56 |
| 3 | డా.వైఎస్ఆర్ ఉచిత పంట బీమా | 354878 | 731.08 |
| 4 | డా.వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు | 36760 | 5.88 |
| | మొత్తం | 1171318 | 1629.31 |

ఇ) అవునండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్ నుండి ప్రత్యేకించి మూడు వాయిదాలలో అర్హులైన కౌలు రైతులకు (భూమిలేని ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ సాగుదారులతోపాటుగా ఆర్ఓఎఫ్ఆర్ & దేవదాయ భూసాగుదారులకు) వైఎస్ఆర్ రైతు భరోసా పథకం క్రింద రూ.13,500/- ఆర్థిక సహాయాన్ని అందించడమవుతున్నది.

కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా వర్తింపు కోసం విధివిధానాలను అనుబంధంగా సభాసమక్షంలో ఉంచడమయింది.

ఈ) అవునండి. 2014 నుండి 2019 కాలంలో రూ.123.57 కోట్ల మొత్తంతో 1.55 లక్షల కౌలు రైతుల ఖాతాలకు రుణ మాఫీని వర్తింపు చేయడమయింది.

## అనుబంధం

## కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా పథకం విధివిధానాలు

కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసాను అందించడానికి అర్హత విధానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- కౌలు రైతు/కుటుంబ సభ్యునికి తన సొంత ఏదేని వ్యవసాయ/ఉద్యానవన/పట్టు పరిశ్రమ భూమి కలిగి ఉండకూడదు.
- కుటుంబంలోని లీజు ఒప్పందాలకు సహాయం అందించబడదు.
- వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ పంటలన్నింటికీ భూమిలేని ఒక వ్యక్తిగత కౌలుదారు తీసుకోవల్సిన కనీస విస్తీర్ణం 1 ఎకరం కాగా ఇది కూరగాయాలు, పువ్వులు, దాణా పంటలకు 0.5 ఎకరం, తమలపాకు పంటకు 0.1 ఎకరంగా ఉంది.
- భూకమతం పరిమాణంతో నిమిత్తం లేకుండా భూ యాజమాన్య కుటుంబం ఒక్కింటికి కేవలం ఒకే సాగుదారు మధ్య లీజుల ఒప్పందం ఉన్నట్లయితే లబ్ధి చేకూరుతుంది.
- భూ యాజమాన్య రైతుతో పాటుగా ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, మైనారిటీ కేటగిరీకి చెందిన కేవలం ఒకే ఒక కౌలుదారు/సాగుదారు లబ్ధి పొందుతారు.
- మినహాయించిన కేటగిరీల యాజమానుల భూమిని సాగుచేస్తున్న సాగుదారులు/కౌలు రైతులకు రైతు భరోసా క్రింద లబ్ధికి అర్హత ఉంటుంది.
- ఇనాం భూములు/దేవదాయ భూములు సాగుచేస్తున్న కౌలు రైతులకు దేవాదాయ శాఖలో లభ్యంగా ఉన్న సాక్ష్యాల రికార్డుల ప్రకారం లబ్ధి చేకూర్చడమవుతుంది.
- గిరిజన ప్రాంతాలలో, చట్ట ప్రకారం కేవలం గిరిజన సాగుదారులు మాత్రమే అర్హులు.
- వైఎస్ఆర్ రైతు భరోసాకు కేవలం సీసీఆర్‌సీ దారులైన కౌలురైతులు అర్హులు.

**ఉ.11:50**

**శ్రీ జక్కంపూడి రాజా (SRI JAKKAMPUDI RAJA) (రాజానగరం):** అధ్యక్షా, 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుగారు ఇచ్చిన 650 వాగ్దానాలను గాలికి వదిలేసి దొరికిన మేరకు ఏరకంగా దోచుకోవాలనే ఏకైన అజెండాతో పనిచేసిన పరిస్థితి మనందరికీ తెలుసు. రైతుల రుణాలను బేషరుతుగా మాఫీ చేస్తానని మాయమాటలు చెప్పి రైతుల నడ్డి విరిచిన చంద్రబాబు నాయుడుగారు వారి ఉసురు పోసుకోవడం వల్లనే నేడు ఆయన అనుభవిస్తున్న పరిస్థితికి తార్కాణమనేది వాస్తవం. అనాదిగా ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతున్న కౌలురైతులకు జగన్మోహన్‌రెడ్డిగారు నేడు పెద్దపీట వేస్తున్నారు. గతంలో రైతులకోసం అమలుచేసే పథకాలు ల్యాండ్ లార్డులకు మాత్రమే వర్తించేవి. నేడు సీసీఆర్‌సీ పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కౌలురైతులకు రైతు భరోసా పథకాన్ని అమలుచేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందించాల్సిన విషయం. రైతు భరోసా కేంద్రాలు, జలకళ వంటి అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి కౌలురైతులకు తోడుగా ప్రభుత్వం నిలబడింది. గతంలో కోఆపరేటివ్ సొసైటీలు, ప్రైవేటు బ్యాంకుల నుంచి ల్యాండ్ లార్డులకు ఇచ్చే రుణాలను కౌలు రైతులకు కూడా ఇచ్చేవారు. ఈ మధ్య కాలంలో కౌలు రైతులను బ్యాంకర్లు ఇబ్బంది పెడుతున్న పరిస్థితి

ఉంది. బ్యాంకుల చుట్టూ పదిసార్లు తిరిగినా వారికి సరైన సమయంలో రుణాలు రాకపోవడం, ఇచ్చే లోన్లు కూడా చాలా తక్కువ మొత్తంలో ఇవ్వడం జరుగుతోంది. కౌలురైతులు అక్కడా, ఇక్కడా అప్పులు తెచ్చి మాత్రమే వ్యవసాయం చేస్తారు కాబట్టి వారిని ఆదుకోవడం కోసం బ్యాంకర్లకు serious instructions ఇచ్చి కౌలు రైతులకు పంట రుణాలను ఇప్పించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYA CHOWDARY) (దెందులూరు):** అధ్యక్షా, ఈ భూమ్మీద అత్యంత నిజాయతీగా పనిచేసే వారిలో రైతులు అందరికంటే ముందుంటారు. వారు ఈ ప్రపంచానికి వెన్నెముక వంటి వారు. వారిని ఆదుకోవడం కోసం ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కోవాలి. ఎండనకా, వాననకా, పనిలో ఎంత కష్టం నిండి ఉన్నా నలుగురికీ అన్నం పెట్టాలనే ఒకే ఒక కట్టుబాటుతో పనిచేసేది రైతన్న మాత్రమే అని చెప్పిన వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు. గతంలో వ్యవసాయం దండగ అనే నాయకుడిని కూడా మనం చూశాము. కేవలం ఈ నాలుగున్నర సంవత్సరాల్లోనే గౌరవ ముఖ్యమంత్రి గారి హయాంలో వ్యవసాయం పండగ అనే విధంగా రైతాంగానికి అన్నివిధాలా అండగా నిలబడుతూ వ్యవసాయరంగాన్ని పూర్తిగా మార్చడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం చేసుకునే వారిలో నాల్గవ వంతు కంటే ఎక్కువగా కౌలురైతులే ఉన్నారు. వ్యవసాయ భూమిని కౌలుకు ఇవ్వడం, తీసుకోవడం సహజంగా నోటిమాటతో జరిగే వ్యవహారం కనుక వారికి భూమిపై ఎటువంటి హక్కు ఉండేది కాదు. కౌలుదారుడు భూమి అభివృద్ధిపై పెట్టుబడి పెట్టినా మరుసటి సంవత్సరం అతని కౌలు ఉంటుందో లేదో నమ్మకం ఉండేది కాదు. బ్యాంకుల నుంచి వారికి పంట రుణాలు ఇవ్వాలంటే కూడా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేది. రైతాంగానికి పెద్దపీట వేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్దఎత్తున రైతులకు సీసీఆర్‌సీ కార్డులు ఇవ్వడంతో వారంతా చాలా సంతోషంగా ఉన్నారు. కౌలురైతులకు అన్ని విధాలుగా గౌరవ ముఖ్యమంత్రి గారు అండగా నిలబడడం చాలా సంతోషాన్ని కలిగిస్తుంది. నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులందరికీ రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాము. దాదాపు తొమ్మిది లక్షల మంది కౌలురైతులకు పంటరుణాలను కూడా మన ప్రభుత్వం ఇచ్చింది. కౌలు చేసుకునే పేద రైతులు అన్ని కులాల్లో కూడా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్దమనసుతో అగ్రవర్ణాల్లో ఉన్న కౌలురైతుల కోసం కూడా రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, కౌలురైతుల కోసం సీసీఆర్‌సీ కార్డుల జారీ విషయంలో అనేక మంది రైతులు ఇతర రాష్ట్రాల్లో ఉండడం వల్ల వారు వేలిముద్రలు వేస్తే తప్ప సీసీఆర్‌సీ కార్డులు ఇవ్వలేని పరిస్థితి ఉంది. దీనికోసం ప్రత్యామ్నాయంగా అక్కడ నుంచి వారు డాక్యుమెంట్లు ఆన్‌లైన్‌లో పంపడం, వీడియోకాల్ ద్వారా సీసీఆర్‌సీ కార్డులు కౌలురైతులకు అందించే విధానాన్ని తీసుకురావాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి, మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి (SRI KAKANI GOVARDHANREDDY):** అధ్యక్షా, ఈ అంశంపై జక్కంపూడి రాజా గారు, కొఠారి అబ్బయ్య చౌదరి గారు మాట్లాడారు. వాస్తవ సాగుదారులకు అన్ని రకాలుగా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో Andhra Pradesh Land Licensed Cultivators Act, 2011ను రద్దుచేసి పంట సాగుదారుల హక్కుల చట్టాన్ని 2019లో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టడం జరిగింది. భూయజమానికి, వాస్తవ సాగుదారునికి మధ్య ఒప్పంద పత్రం ఉంటుంది. ఒకవేళ భూయజమాని అందుబాటులో లేకపోతే వారి ప్రతినిధి కూడా దానిపై సంతకం చేయవచ్చు. వారు బయట దేశాల్లో ఉన్నా గౌరవసభ్యులు చెప్పినట్లు వారు వీడియోద్వారా సమ్మతించినా సీసీఆర్‌సీ కార్డులు ఇవ్వడానికి వెసులుబాటు కలుగుతుంది. పంట సాగుదారులకు సంబంధించి ఇప్పటికే అవగాహన కల్పించాము. వారి సాగుదారుపత్రం కాలపరిమితి 11నెలలు మాత్రమే ఉంటుంది. వారు 11నెలల తర్వాత మళ్లీ కొత్త కార్డు పొందవలసి ఉంటుంది. ఈ చట్టంలో ఉన్న సెక్షన్ 5(బి) ప్రకారం వాస్తవ సాగుదారుల కాలవ్యవధిలో పండిన పంటల మీద మాత్రమే వారికి హక్కు ఉంటుంది. వారికి ఎటువంటి యాజమాన్య హక్కులు ఉండవని కూడా ఆ చట్టంలో పేర్కొనడం జరిగింది.

అధ్యక్షా, వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ రుణ అర్హత, పంటల బీమాకు సంబంధించి భూయజమానలు ఏవిధంగా అయితే పొందుతారో కౌలుదారులకు కూడా అన్ని రకాల ప్రభుత్వ లబ్ధిని పొందే వెసులుబాటు ఉంది. దీనిపై తీసుకునే రుణాన్ని భూయజమానికి సంబంధం లేకుండా కౌలుదారులు కట్టే విధంగా చట్టంలో పేర్కొనడం జరిగింది. పంట సాగుదారు నేడు ₹1.60లక్షల వరకు రుణం పొందే అవకాశం వచ్చింది. నేడు అన్ని రకాల ప్రభుత్వ లబ్ధిని కౌలుదారులకు కూడా అందించే పరిస్థితి ఏర్పడింది. 2019-20లో 2,72,524మంది ఉన్న కౌలుదారులు, 2023-24లో దాదాపు 8,05,500మంది కౌలురైతులు ఉన్నారు. మొత్తం మీద 27,66,147మంది కౌలుదారులను గుర్తించి సీసీఆర్‌సీ కార్డులు జారీచేశాము. వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకం ద్వారా ₹13,500లు కౌలుదారులకు సంబంధించి రాష్ట్రప్రభుత్వమే భరిస్తోంది. రైతు భరోసా క్రింద ఇప్పటివరకు 5,38,227 కుటుంబాలకు ₹638.79కోట్లు ఇచ్చాము. వారికి సంబంధించిన విధివిధానాలు కూడా జవాబుతో పాటు ఇచ్చిన అనుబంధంలో ఉన్నాయి. గిరిజన ప్రాంతాల్లో ఉన్న కౌలురైతులకు కూడా వెసులుబాటు కల్పించి వారికి కూడా అన్ని రకాల ప్రభుత్వ లబ్ధిని చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి దాదాపు ₹253కోట్లు 2,41,453 మంది రైతులకు ఇచ్చాము. వైఎస్సార్ ఉచిత పంటల బీమా క్రింద 3,54,878 కుటుంబాలకు ₹731కోట్లు ఇచ్చాము. వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల క్రింద 36,760మందికి ₹6కోట్లు ఇచ్చాము. నేడు ప్రత్యేకించి కౌలుదారుల కోసం loan charging module తీసుకువచ్చి దానిని ఎప్పటికప్పుడు అధికారులు ట్రాకింగ్ చేస్తారు. RoR 1బిలో భూయజమాని పేరే ఉంటుంది. సీసీఆర్‌సీ కార్డు ఇచ్చిన వెంటనే కౌలుదారుని పేరు కూడా పొందుపర్చి బ్యాంకు రుణాలకు సంబంధించి వారికి కూడా హక్కును కల్పించే విధంగా చేస్తున్నాము.

అన్ని విధాలా కౌలుదారులకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**మ.12:00**

**MR.SPEAKER:** Remaining questions are deemed to have been answered.

**MODERNIZATION WORKS OF GUNTUR CHANNEL**

**Q.No.1961(44)**
**SARVASRI YELURI SAMBASIVA RAO, DR.DOLA SREE BALA VEERANJANEYA SWAMY, ATCHANNAIDU KINJARAPU, GOTTIPATI RAVIKUMAR, MLAs.**

**Will the Minister for Water Resources be pleased to State:**

a) Whether it is a fact that tenders have been called and funds released for modernization of Guntur Channel during the previous Government ;
b) The reasons for calling tenders afresh, cancelling earlier tenders; and
c) The details of the progress of works of Guntur Channel modernization ?

**HON'BLE MINISTER FOR WATER RESOURCES (SRI AMBATI RAMBABU):**

a) Yes Sir, Tenders were called for but not finalized by the previous Government and no funds released.
b) Tenders are called through reverse tendering.
c) Does not arise.

**VIDYONNATI SCHEME**

**Q.No.2035(46)**

**SARVASRI/DR.DOLA SREE BALA VEERANJANEYA SWAMY, ANAGANI SATYA PRASAD, ATCHANNAIDU KINJARAPU, ASHOK BENDALAM, MLAs.**

**Will the Minister for Social Welfare be pleased to State:**

a) The year-wise details of number of students benefited through Vidyonnati Scheme aimed at providing coaching to the Poor Students for Civil Services Examination from 2019 in the State;
b) Whether it has been brought to the notice of the Government that the Government Study Circles in the State have become defunct; and
c) The steps being taken by the Government to make Vidyonnati Scheme more useful to the beneficiaries?

**HON'BLE MINISTER FOR SOCIAL WELFARE (DR.MERUGU NAGARJUNA):**

a) Vidyonnati Scheme is not implemented from 2019 onwards, as the results of the scheme are not at all productive. Only two students got selected in Civil Services out of 9712 candidates, who were sponsored to various private Institutes under this scheme during 2015-2019.

b) No, Sir.
c) Government decided to strengthen Dr.B.R.Ambedkar Study Circle, Visakhapatnam for providing coaching for Civil Services, instead of sponsoring the candidates to the private institutions, as the results of Vidyonnati Scheme were very poor (Only two students got selected in Civil Services out of 9712 candidates, who were sponsored to various private Institutes under this scheme during 2015-2019).
Government also decided to provide cash incentives to the candidates who clear the Civil Services examination so as to empower them to get equipped to get good rank in the final results. Those who pass Preliminary examination will be given a cash incentive of ₹1Lakh and those who clear the Mains examination will be sanctioned ₹50,000/-

## TEACHER POSTS IN GOVERNMENT SCHOOLS

**Q.No.1969(48)**

**SARVASRI ANAGANI SATYA PRASAD, DR.NIMMALA RAMANAIDU, DR.DOLA SREEBALA VEERANJANEYA SWAMY, GORANTLA BUTCHAIAH CHOWDARY, ATCHANNAIDU KINJARAPU, MLAs.**

**Will the Minister for Education be pleased to State:**

a) The district-wise details of number of teacher posts lying vacant in the Government Schools in the State;
b) The details of number of teachers working against the sanctioned strength in the State;
c) Whether it is a fact that an assurance was given for recruiting teachers through D.S.C., in 2019; and
d) The steps taken by the Government to fill the vacant teacher posts?

**HON'BLE MINISTER FOR EDUCATION (SRI BOTCHA SATYANARAYANA):**

a) & b) The details are placed on the table of the House.

c) & d) **(i)** 14,219 teachers were appointed from 2019, as detailed below:-

- 7,254 teacher posts were filled up in 2020 through DSC-2018;
- 521 School Assistants (Special Education) posts were filled up in 2020 through Special DSC-2019;
- 1,910 candidates of DSC-2008, were appointed as SGTs on MTS basis in 2021;
- 4,534 candidates of DSC – 1998, were appointed as SGTs on MTS basis in 2023.

**(ii)** Notification for limited recruitment for 507 Backlog Posts was issued in 2022 and it was stayed by Hon'ble High Court.

Answer to (a) & (b) of LAQ No. 1969

| S. No | District | No. of teachers posts sanctioned in all Managements (Govt, MPP/ZPP & Mpl) | | | | No. of teachers working in all Managements (Govt, MPP/ZPP & Mpl) | | | | Requirement of teachers |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | HM | School Assistant | SGT & Equi | TOTAL | HM | School Assistan | SGT & Equi | TOTAL | |
| 1 | Srikakulam | 330 | 5,907 | 6,006 | 12,243 | 328 | 5,691 | 5,692 | 11,711 | 126 |
| 2 | Visakhapatnam | 306 | 5,894 | 6,372 | 12,572 | 299 | 5,504 | 6,060 | 11,863 | 334 |
| 3 | Vizianagaram | 238 | 4,306 | 5,135 | 9,679 | 236 | 4,135 | 4,949 | 9,320 | 65 |
| 4 | East Godavari | 559 | 9,977 | 7,817 | 18,353 | 550 | 9,052 | 6,868 | 16,470 | 1,221 |
| 5 | West Godavari | 433 | 7,232 | 6,429 | 14,094 | 426 | 6,549 | 5,696 | 12,671 | 448 |
| 6 | Krishna | 390 | 7,116 | 7,008 | 14,514 | 374 | 6,558 | 5,705 | 12,637 | 43 |
| 7 | Guntur | 430 | 7,503 | 8,880 | 16,813 | 422 | 6,579 | 7,355 | 14,356 | 507 |
| 8 | Prakasam | 389 | 6,614 | 7,528 | 14,531 | 377 | 5,843 | 6,618 | 12,838 | 415 |
| 9 | Nellore | 327 | 5,938 | 5,817 | 12,082 | 318 | 5,480 | 5,525 | 11,323 | 340 |
| 10 | Chittoor | 508 | 8,802 | 8,562 | 17,872 | 500 | 8,468 | 7,428 | 16,396 | 818 |
| 11 | YSR Kadapa | 327 | 5,606 | 5,988 | 11,921 | 316 | 5,228 | 5,207 | 10,751 | 401 |
| 12 | Ananthapuramu | 449 | 8,271 | 8,425 | 17,145 | 443 | 7,710 | 8,055 | 16,208 | 206 |
| 13 | Kurnool | 440 | 8,267 | 7,636 | 16,343 | 434 | 7,321 | 5,343 | 13,098 | 3,442 |
| | TOTAL | 5,126 | 91,433 | 91,603 | 1,88,162 | 5,023 | 84,118 | 80,501 | 1,69,642 | 8,366 |

## MINIMUM SUPPORT PRICE TO RICE FARMERS

**Q.No.1989(49)**

**SARVASRI KASU MAHESH REDDY, KOTHARI ABBAYA CHOWDARY, PARVATHA SRI PURNACHANDRA PRASAD, MLAs.**

**Will the Minister for Civil Supplies be pleased to State:**

a) Whether the Government is providing Minimum Support Price (MSP) to the Small and Marginal Rice Farmers and
b) If so, the particulars of MSP provided; together with the details of Small and Marginal Rice Farmers benefitted?

**HON'BLE MINISTER FOR CONSUMER AFFAIRS, FOOD & CIVIL SUPPLIES (SRI KARUMURI VENKATA NAGESWARA RAO):**

a) Yes.
b) Details are furnished below

| S.No | Season | Marginal Farmers | | | Small Farmers | | |
|---|---|---|---|---|---|---|---|
| | | No. Of farmers | Quantity purchased (MTs) | Amount paid under MSP in Crs. | No. Of farmers | Quantity purchased (MTs) | Amount paid under MSP in Crs. |
| 1 | Kharif 2022-23 | 4,31,013 | 12,08,131 | 246.68 | 1,37,064 | 10,75,240 | 219.60 |
| 2 | Rabi 2022-23 | 93,838 | 3,93,277 | 80.28 | 39,514 | 4,41,168 | 90.05 |
| Total | | 5,24,851 | 16,01,408 | 326.96 | 1,76,578 | 15,16,408 | 309,65 |

**MISUSE OF DIGITAL SIGNATURES**

**Q.No.1963(50)**

**SARVASRI ANAGANI SATYAPRASAD, DR.DOLA SREE BALA VEERANJANEYA SWAMY, ASHOK BENDALAM, P.G.V.R.NAIDU, ATCHANNAIDU KINJARAPU, MLAs.**

**Will the Chief Minister be pleased to State:**

a) The details of incidents purported to have taken place in the office of the Chief Minister, that the digital signatures have been misused in 225 files;
b) Whether the Government has identified the culprits; and
c) The steps taken by the Government in this regard?

**HON'BLE CHIEF MINISTER (SRI Y.S.JAGAN MOHAN REDDY) :**

a) No, Sir.
b) Does not arise.
c) Does not arise.

**MR.SPEAKER:** I would like to make an announcement.

**గౌరవ సభాపతిచే ప్రకటనలు (ANNOUNCEMENTS BY THE HON'BLE SPEAKER):**

**"**I am to announce to the House that the answers obtaining to 22 starred questions, which are not included in the business till 27$^{th}$ September, 2023, the last day of the present session are placed on the table of the House, and they shall form part of the proceedings of the House. I am also to announce that the House that the Minister concerned are hereby directed to furnish the replies directly to the Members for the remaining starred, unstarred questions and notices under Rule 51 which are admitted and communicated to the departments for which answers have not been furnished."

All the papers in the Agenda are deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు (PAPERS LAID ON THE TABLE):

1. A copy of the notification issued in G.O.Ms.No.35, General Administration (SC.B) Department, dated: 21.03.2023 as required under Section 20(3) of the Andhra Pradesh Lokayukta Act, 1983.
2. A copy of 1st Annual Report of the Andhra Pradesh State Financial Services Corporation Limited for the year 2020-21, as required under section 395 the Companies Act, 2013.
3. A copy containing the following Notifications of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017, as required under Section 166 of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017:

| | |
|---|---|
| 1. | G.O.Ms.No.215, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 2. | G.O.Ms.No.216, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 3. | G.O.Ms.No.217, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 4. | G.O.Ms.No.218, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 5. | G.O.Ms.No.219, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 6. | G.O.Ms.No.220, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 7. | G.O.Ms.No.221, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 8. | G.O.Ms.No.233, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 9. | G.O.Ms.No.363, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 10. | G.O.Ms.No.364, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 11. | G.O.Ms.No.365, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 12. | G.O.Ms.No.366, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 13. | G.O.Ms.No.367, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 14. | G.O.Ms.No.375, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 15. | G.O.Ms.No.376, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 16. | G.O.Ms.No.377, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 17. | G.O.Ms.No.378, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 18. | G.O.Ms.No.379, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 19. | G.O.Ms.No.382, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 20. | G.O.Ms.No.383, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 21. | G.O.Ms.No.386, Revenue (Commercial Taxes) Department, dt.16.05.2023. |
| 22. | G.O.Ms.No.395, Revenue (Commercial Taxes - II) Department, dt:14.08.2023. |
| 23. | G.O.Ms.No.399, Revenue (Commercial Taxes) Department, dt.21.08.2023. |
| 24. | G.O.Ms.No.400, Revenue (Commercial Taxes) Department, dt.21.08.2023. |
| 25. | G.O.Ms.No.421, Revenue (Commercial Taxes) Department, dt.04.09.2023. |
| 26. | G.O.Ms.No.425, Revenue (Commercial Taxes) Department, dt.14.09.2023. |
| 27. | G.O.Ms.No.432, Revenue (Commercial Taxes) Department, dt.19.09.2023. |

4. A copy in each of the following Notifications:
   a) G.O.Ms.No.104, Health, Medical & Family Welfare Department, dated: 23.05.2022, as required under Section 11(2) of Andhra Pradesh Medical Education and Research Corporation Act, 2021.
   b) G.O.Ms.No.57, Health, Medical & Family Welfare Department, dated:28.04.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

c) G.O.Ms.No.58, Health, Medical & Family Welfare Department, dated: 28.04.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.
d) G.O.Ms.No.59, Health, Medical & Family Welfare Department, dated: 28.04.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.
e) G.O.Ms.No.72, Health, Medical & Family Welfare Department, dated: 05.06.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.
f) G.O.Ms.No.73, Health, Medical & Family Welfare Department, dated: 05.06.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.
g) G.O.Ms.No.74, Health, Medical & Family Welfare Department, dated: 06.06.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.
h) G.O.Ms.No.101, Health, Medical & Family Welfare Department, dated: 15.07.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.
i) G.O.Ms.No.102, Health, Medical & Family Welfare Department, dated: 15.07.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.
j) G.O.Ms.No.103, Health, Medical & Family Welfare Department, dated: 16.07.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.
k) G.O.Ms.No.104, Health, Medical & Family Welfare Department, dated: 16.07.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.
l) G.O.Ms.No.105, Health, Medical & Family Welfare Department, dated: 16.07.2023, as required under Section 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.
m) G.O.Ms.No.107, Health, Medical & Family Welfare Department, dated: 19.07.2023, as required under Section 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983 and Section 32 of Andhra Pradesh Medical Education and Research Corporation Act, 2021.
n) G.O.Ms.No.108, Health, Medical & Family Welfare Department, dated: 19.07.2023, as required under Section 7 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983 and Sections 12 & 32 of Andhra Pradesh Medical Education and Research Corporation Act, 2021.

o) G.O.Ms.No.116, Health, Medical & Family Welfare Department, dated: 28.07.2023, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

5. Copies of 11th, 12th & 13th Annual Reports of the Infrastructure Corporation of Andhra Pradesh Limited for the years 2015-16, 2016-17 & 2017-18, as required under sections 394 & 395 of the Companies Act, 2013, along with reasons for delay.

6. Copies of Audit Report on the Accounts of the Andhra Pradesh State Financial Corporation for the years 2015-16, 2016-17, 2017-18, 2018-19, 2019-20 & 2020-21,as required under section 37 of the State Financial Corporations Act,1951, along with reasons for delay.

## 2023–2024 సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాలు

## (SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2023-24):

**MR.SPEAKER:** I request the Minister for Finance to move the motion that the Government be granted a sum not exceeding ₹38504,18,45,000/- for further expenditure in the financial year 2023-2024 as per the Heads of Demands shown in the Notice dated 26th September, 2023".

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

"That the Government be granted a sum not exceeding ₹38504,18,45,000/- for further expenditure in the financial year 2023-2024 as per the Heads of Demands shown in the Notice dated 26th September, 2023."

**MR.SPEAKER:** The motion moved by the Minister for Finance is before the House.

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the first batch of Supplementary Estimates of Expenditure in the financial year 2023-2024 are granted.

## ప్రభుత్వ బిల్లులు

**(GOVERNMENT BILLS):**

**1. THE ANDHRA PRADESH REGULARISATION OF SERVICES OF CONTRACT EMPLOYEES BILL, 2023**

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance to move the motion for leave to introduce the Andhra Pradesh Regularisation of Services of Contract Employees Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Regularisation of Services of Contract Employees Bill, 2023."

**MR.SPEAKER:** Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Regularisation of Services of Contract Employees Bill, 2023."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance to move the motion for taking into consideration of the Andhra Pradesh Regularisation of Services of Contract Employees Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

"That the Andhra Pradesh Regularisation of Services of Contract Employees Bill, 2023 be taken into consideration."

**MR.SPEAKER:** Motion moved.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH)**: అధ్యక్షా, రాష్ట్ర మంత్రివర్గ సమావేశపు తేది.07-06-2023, రెజల్యూషన్ నం.199/2023 మేరకు కాంట్రాక్ట్ సర్వీసెస్ కేటగిరిలో పనిచేస్తున్న ఎంప్లాయీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే మీరు అనుమతిస్తే ఈ బిల్లు తరువాత  పెన్షన్ స్కీమ్‌కు సంబంధించిన బిల్లును కూడా ప్రవేశపెట్టడం జరుగుతుంది. కాబట్టి సంబంధిత రెండు విషయాలు కలిపి మీద్వారా సభకు వివరించగలను.

**MR.SPEAKER:** అలాగే. Now the question is:

“That the Andhra Pradesh Regularisation of Services of Contract Employees Bill, 2023 be taken into consideration.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried, and the Bill is Considered.

I shall now put the Clauses to Vote. There are no amendments to Clauses 2 to 7, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 7, Schedule, Clause 1, Enacting Formula and Long Title

Please say ‘aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and Clauses 2 to 7, Schedule, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill.

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance to move the motion for passing the Andhra Pradesh Regularisation of Services of Contract Employees Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

“That the Andhra Pradesh Regularisation of Services of Contract Employees Bill, 2023 be passed.”

**MR.SPEAKER:** Motion moved. Now the question is:

“That the Andhra Pradesh Regularisation of Services of Contract Employees Bill, 2023 be passed.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried, and the Bill is Passed.

## 2. THE ANDHRA PRADESH APPROPRIATION (NO.3) BILL, 2023

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2023.

**MR.SPEAKER:** Motion moved. Now the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2023.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried, and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance to move the motion for taking into consideration of the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

“That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2023 be taken into consideration.”

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH):** అధ్యక్షా, సభ అనుమతి కోరడం జరిగింది. ₹3,85,04,18,45,000 Appropriation at the end of half year, వివిధ హెడ్స్‌కు సంబంధించిన వివరాలను సభ్యులకు ఇవ్వడం జరిగింది. I request to consider.

**MR.SPEAKER:** Motion moved. Now the question is:

“That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2023 be taken into consideration.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried, and the Bill is Considered.

I shall now put the Clauses to Vote. There are no amendments to Clause 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and Clause 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title form part of the bill.

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance to move the motion for passing the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2023 be passed."

**MR.SPEAKER:** Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Passed.

**3. THE ANDHRA PRADESH GUARANTEED PENSION SYSTEM BILL, 2023**

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance to move the motion for leaving to introduce the Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023.

**MR.SPEAKER:** Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023.

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance to move the motion for taking into consideration of the Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

"That the Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023 be taken into consideration."

**MR.SPEAKER:** Motion moved, I shall now request the Minister for Finance to explain the salient features of the Bill.

**మ.12:10**

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** అధ్యక్షా, N.P.S. అయిన చాలా సంవత్సరాలుగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రివ్యూ చేయమని ప్రభుత్వ ఉద్యోగుల విన్నపం. ఇందులో భాగంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్, గ్రూప్ ఆఫ్ ఆఫీసర్స్ ఎన్నో దఫాలు కలిసి, చర్చించి వివిధ మోడళ్లను పరిశీలించిన, భారీ కసరత్తు చేసిన తరవాత చివరగా Cabinet Resolution No.198/2023, dt.07.06.2023లో ఒక కొత్త రకం హైబ్రిడ్ మోడల్‌గా Guaranteed Pension Systemకు అనుమతి ఇచ్చాం. ఈరోజు దాన్ని చట్టం చేయడానికి సభ ముందు ప్రవేశపెట్టాం. ప్రజాస్వామ్యం వచ్చిన తరవాత చాలా శతాబ్దాలుగా ఎన్నో రకాలుగా పరిణామం చెందుతూ పరిపాలించడం, నియంత్రించడం, శాంతిభద్రతలు పర్యవేక్షించడం, వీటన్నింటి కోసం సంస్థలను స్థాపించడానికి, వాటి ద్వారా పాలన జరపడానికి ప్రభుత్వ ఉద్యోగులు పాలనలో ప్రధానమైన, ముఖ్యమైన భాగం. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులను పబ్లిక్ సర్వెంట్స్ అంటాం. మనందరం పబ్లిక్ సర్వెంట్స్ కేటగిరీ కిందకి వస్తాం. పబ్లిక్ సర్వెంట్ అంటే ప్రజల నుండి వసూలు చేయబడి పన్ను కన్సాలిడేటెడ్ ఫండ్‌కు వస్తుంది, ఆ ఫండ్ నుండి జీతభత్యాలు పొందుతున్నవారందరూ పబ్లిక్ సర్వెంట్స్. పాలనను అభివృద్ధి చేయడం ప్రోగ్రామ్, పాలసీల ద్వారా దాన్ని ప్రజలకు మంచి రూపంలో ఇవ్వడం ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన బాధ్యత, కర్తవ్యం. అందులో భాగంగా పబ్లిక్ సర్వెంట్లందరికీ సొంత ఇంట్రస్ట్ కంటే ప్రజల ఇంట్రస్ట్ ప్రధానం అవుతుంది. మన సొంత ఆలోచనలు, అవసరాలు, అభిప్రాయాలన్నిటి కంటే ప్రజలకు సంబంధించిన విషయాలు ప్రధానమైన స్థానానికి చేరుకుంటాయి.

చరిత్రలో గొప్ప రచయితలు ఎంతో మంది ఉన్నా, కౌటిల్యుడు అనగా చాణక్యునికి ఒక గొప్ప స్థానం ఉంది. ప్రపంచవ్యాప్తంగా చాణుక్యుని అర్థశాస్త్రం ఒక ప్రధాన గ్రంథంగా మిగిలిపోయింది.

పాలనలో ప్రజలు మొదటి స్థానానికి వస్తారని చాణక్యుని సూక్తి. ప్రపంచం మనకిచ్చిన గొప్ప రాజకీయవేత్తలలో ఒకరైన ఉడ్రోవిల్సన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలకు 28వ ప్రెసిడెంట్‌గా 1913 నుంచి 1921 వరకు బాధ్యతలు నిర్వహించారు. ఈయన గొప్పతనం ఏమిటంటే, మొదటి ప్రపంచ యుద్ధంలో అమెరికాకు సంబంధం లేకపోయినా, యూరప్‌కు సంబంధించిన యుద్ధం అయినా, ప్రపంచం కోసం తప్పనిసరిగా బాధ్యత తీసుకొని ముందుకొచ్చారు. లీగ్ ఆఫ్ నేషన్స్‌ను స్థాపించడంలో ప్రధానమైన వ్యక్తి. ఆయన ఏమన్నారంటే " You are here to enrich the world and you impoverish yourself if you forget the errand". ప్రపంచాన్ని గొప్పగా మార్చడం ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత. పొరపాటున ఆ బాధ్యతను మర్చిపోతే, మనం మనల్నే పేదరికంలోకి తీసుకెళతాం. ఇది ఆయన చెప్పిన ఒక ముఖ్యమైన సూక్తి. ఇవన్నీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో చాలా ముఖ్యమైన విషయాలు. John F Kennedy, one of the most popular President and most popular politician this world has produced. He said "ask not what the country can do for you, ask what you can do for the country". దేశం మనకేమి చేయగలదని కాకుండా దేశానికి మనమేమి చేయగలుగుతామనే ఆలోచన చెయ్యాలి. 2019లో చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలచేత అత్యధిక నమ్మకంతో, అభిమానంతో ఎన్నుకోబడిన మన ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ ఉద్యోగులు చేసే కష్టాన్ని, అవిశ్రాంత ప్రయత్నాన్ని, హార్డ్‌వర్క్‌ని, పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని గమనిస్తూ, గుర్తిస్తూ, అభినందించడం జరుగుతోంది. ప్రభుత్వం ఉద్యోగులను చూసుకోవలసిన సరైన, న్యాయమైన బాధ్యతను మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాం. వారి ఆకాంక్షలను, అంకితభావంతో వారు పనిచేస్తున్న విధానాన్ని, వారి కీలక పాత్రను ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి రోజు, ప్రతి విషయంలోనూ, సమీక్షలు, సమావేశాలలో, చర్చలు జరిగినప్పుడల్లా ప్రభుత్వ ఉద్యోగుల గురించి ప్రస్తావిస్తూ ఉంటారు. వారిని న్యాయంగా చూసుకోవలసిన విధానాన్ని నూరు శాతం గుర్తించి, ఆవిధంగా పాలన జరుగుతోంది. వీటిలో భాగంగా 2019 తరవాత ప్రభుత్వం నిర్వహించిన ఉద్యోగుల సంక్షేమ వివరాలను క్లుప్తంగా సభకు, సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తాను. ముఖ్యంగా 11వ పీ.ఆర్.సీని అమలుపరచాం. దీని అమలుకు ముందు ముఖ్యమైన తాత్కాలిక భృతి (ఇంటెరిం రిలీఫ్) ఇచ్చాం. దానికి సంబంధించిన వివరాలను స్లైడ్స్‌లో చూపిస్తాను. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తాత్కాలిక భృతి కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు పెంచాం.

**మ.12:20**

అధ్యక్షా, సూక్ష్మంగా ఆలోచించి Child adopted leave 3 months ఇచ్చాము. Child care leaveను 60రోజుల నుండి 180రోజులకు పెంచాము. రిస్క్‌తో పనిచేసే Nursing care, Orthopedically challenged peopleకు ఏడు రోజులు Special Casual leaveను ఇచ్చాము. EOL for certain diseases like leprosy, tuberculosis, cancer or mental illnessకు ex-

gratia ఇస్తున్నాం. In case of death of NPS and CPS Employees while in service, family pension was allowed on par with OPS employees.

అధ్యక్షా, అదేవిధంగా ఇప్పుడు తీసుకొచ్చిన Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023 సైలెంట్ ఫీచర్స్ తరవాత వివరిస్తాను. Contract and Outsourcing, Non-Muster Roll, Daily Wage and Part time employees 01.01.2022 నుండి వారికి ఇచ్చే జీతభత్యాలను పెంచడం జరిగింది. Revised Pay Scale, 2022 ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ 01.01.2022 ప్రకారం మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వడం జరిగింది. అంతకు ముందు కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమమ్ టైమ్‌స్కేల్ ఇవ్వలేదు. MTS as per Revised Pay Scales 2022, Daily Wages, NMR, consolidated pay, contingent, part time employeesకు నుండి 25.11.1993కి ముందు నియమించబడిన వారందరికీ Minimum Time Scale, Revised Pay Scales, 2022 ప్రకారం వర్తింపజేశాం. రెగ్యులరైజ్ చేసిన కాంట్రాక్టు ఉద్యోగుల బిల్లు కూడా ఈరోజు సభ అనుమతి పొందింది. వాటి వివరాలు కూడా సమర్పిస్తాను. తేది.02.06.2014 ముందు కాంట్రాక్టు బేసిస్‌లో పనిచేసిన వారికి కొన్ని షరతుల ప్రకారం రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. వాస్తవానికి different categoriesను తీసుకోవడం జరిగింది. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగిన తేది.02.06.2014 నుండి అంతకు ముందు 15సంవత్సరాలు, 10 నుండి 15 సంవత్సరాలు, 5 నుండి 10 సంవత్సరాలు పనిచేసినవారు ఎంతమంది ఉన్నారనేది స్టడీ చేసి మంత్రులు నివేదిక ఇచ్చిన తరవాత కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఐదు సంవత్సరాలు మినిమమ్ ఉండాలనేది లేకుండా ఉద్యోగులందరికీ వీలైనంత న్యాయం చేయాలనే ఉద్దేశంతో చర్చలు జరిగిన తరవాత కూడా ముఖ్యమంత్రిగారు కల్పించుకుని కాలపరిమితి లేకుండా 02.06.2014 నుండి ఈనాటికి ఎవరైతే ఉద్యోగంలో ఉన్నారో వారందరినీ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. ఇలాంటివి చాలా అరుదుగా చేస్తారు. సాధారణంగా మినిమమ్ టైమ్ పీరియడ్ పనిచేసినవారినే రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. మన ముఖ్యమంత్రిగారు ఆ టైమ్ పీరియడ్ కూడా లేకుండా రెగ్యులరైజ్ చేశారని సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఏపీఎస్ఆర్‌టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం చరిత్రాత్మక నిర్ణయం. దాదాపు 53,000 మందిని ప్రభుత్వంలో ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్‌లోకి విలీనం చేసుకున్నారు. వారంతా ఈరోజు ప్రభుత్వ ఉద్యోగులుగా భద్రతతో ఉద్యోగం చేసుకుంటున్నారు. పక్క రాష్ట్రంలో ఎన్నికలకు ముందు నిర్ణయం తీసుకుని టీఎస్ఆర్‌టీసీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం కోసం ఎన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారో మనం రోజూ వార్తలలో చూస్తున్నాం. 2019లోనే మన ప్రభుత్వం ఏర్పాటైన తరవాత మొదట్లోనే నిర్ణయం తీసుకుంది. ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పినా, మన ముఖ్యమంత్రిగారు పాదయాత్రలో వారందరికీ మాట ఇచ్చాను కాబట్టి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా చేయాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌ను అప్పట్లో అటానమస్ బాడీగా స్థాపించి 14,658మందికి ప్రభుత్వం తరఫు నుండి సీహెచ్‌సీ గ్రాంట్ రూపంలో వచ్చేది ఆ గ్రాంట్‌ను బట్టి వారికి జీతభత్యాలు ఇస్తారు. అయితే ఈరోజు 14,658మందిని వేరు చేసి Directorate of Secondary Health అని క్రియేట్ చేసి వారందరినీ కూడా రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులుగా చేశారు.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఈ విధంగా మనం ఉద్యోగులకు ఇస్తున్న జీతభత్యాలు దాదాపు అన్ని సెక్టార్లలో పెంచామని చెప్పవచ్చు. ప్రభుత్వం ఏర్పాటైన తరవాత ఉద్యోగులకు జీతాలు ఎంత పెంచామనేది గుర్తు పెట్టుకోవాలి. 2018–19 ఎన్నికలకు ఆరు నెలల ముందు ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్రలో ఇచ్చిన హామీలను చూసి గత ప్రభుత్వం అప్పటికప్పుడు గారి హామీలను బేస్ చేసుకుని  కొన్ని హామీలు ఇచ్చారు. 2014 నుండి 2018–19కి ఆరు నెలల ముందు వరకూ ఒక జీతాలు ఉంటే, ఎన్నికలకు మూడు నుండి ఆరు నెలల ముందు జీతాలు పెంచుతామని చెప్పారు. కానీ వాటిలో కొన్ని వారు అమలుచేయకపోతే మన ప్రభుత్వం వచ్చిన తరవాత అమలుచేసింది.

అధ్యక్షా, ఆశా వర్కర్లకు గత ప్రభుత్వంలో నెలకు రూ.3,000 ఇచ్చేవారు. మన ప్రభుత్వం వచ్చిన తరవాత వారికి వేతనం ₹3,000 నుండి ₹.10,000లకు పెంచాము. దీనిలో లబ్ధిదారులు దాదాపు 43,000వరకూ ఉన్నారు. దీని వలన రాష్ట్ర ఖజానాకు ₹155కోట్ల నుండి ₹517కోట్లకు భారం పడుతుంది అంటే దాదాపుగా ₹400కోట్లు ఎక్కువగా వారికి ఖర్చు చేస్తున్నాం. ట్రైబల్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ పబ్లిక్ హెల్త్ వర్కర్స్‌కు  ₹12,000 నుండి ₹18,000లకు పెంచాము. దానివలన 28,815 మంది ఉద్యోగులు లబ్ధిపొందారు. ప్రభుత్వ ఖజానాకు ₹415 నుండి ₹622కోట్లకు భారం పడుతుంది. మెప్మా రిసోర్స్ పర్సన్స్‌కు  ₹5,000 నుండి ₹10,000వరకూ పెంచాము. సెర్ప్ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్‌కు ₹2,000 నుండి ₹10,000వరకూ పెంచాము. హోమ్‌గార్డ్‌లకు ₹18,000 నుండి ₹21,000లకు పెంచాము. దాదాపు 15,797 మంది హోమ్‌గార్డ్‌లకు లబ్ధి చేకూరుతుంది. రాష్ట్ర ఖజానాకు ₹300కోట్ల నుండి ₹400కోట్ల వరకూ భారం పెరిగింది.

**మ.12:30**

అధ్యక్షా, అదేవిధంగా mid-day-meals cook-cum-helpersకు గత ప్రభుత్వం నెలకు ₹1,000 ఇస్తే మన ప్రభుత్వం వచ్చిన తరవాత ₹3,000 నెలకు ఇవ్వడం జరిగింది. 88వేల మందికి బెనిఫిట్ కలిగింది.  ₹200కోట్లు ప్రభుత్వ ఖజానా మీద అదనపు భారం పడింది.  అంగన్‌వాడీ వర్కర్స్‌కు ₹7,000 నుండి ₹11,500లకు పెంచడం జరిగింది. 48,770మందికి సహాయం అందింది. అంగన్‌వాడీ హెల్పర్స్‌కు ₹4,000 నుండి ₹7,000లకు పెంచడం జరిగింది. దీనివలన 55,500 మందికి సహాయం అందడం జరిగింది.  in SERPలో పనిచేసే HR employeesకు  జీతం 23శాతం పెంచడం జరిగింది.  దానివలన 4,569మందికి ప్రయోజనం చేకూరింది.  ముఖ్యమంత్రిగారు రెవ్యూలలో ఎవరూ

లెఫ్ట్ ఔట్ ఉండకూడదని 108 వాహనాల డ్రైవర్లకు ₹13,000 నుండి ₹28,000లకు పెంచడం జరిగింది. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్‌కు ₹15,500 నుండి ₹20,000లకు పెంచడం జరిగింది. 104 వాహనాల డ్రైవర్లకు ₹26,000లకు పెంచడం జరిగింది. శానిటేషన్ వర్కర్స్, మున్సిపాలిటీలలో పనిచేసేవారు చాలా deserving people. శానిటేషన్ వర్కర్లకు గతంలో ₹8,000 ఇచ్చేవారు అక్కడి నుండి ₹18,000లకు పెంచడం జరిగింది. దాదాపు 3లక్షల మందికి గతంలో ₹2,000కోట్లు ఖర్చయ్యేది, ప్రస్తుతం ₹3,500కోట్లు ఖర్చవుతోంది. అంటే దాదాపు ₹1,500కోట్లు ఎక్కువ ఖర్చు అయినా సరే లబ్ధిపొందినవారు ఆశా వర్కర్లు, ట్రైబల్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ పబ్లిక్ హెల్త్ వర్కర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, సెర్ప్ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్, హోంగార్డ్స్, మిడ్-డే-మీల్స్ కుక్-కం-హెల్పర్స్, అంగన్‌వాడీ వర్కర్స్, అంగన్‌వాడీ హెల్పర్స్, HR Employees working in SERP, 108 Drivers, Emergency Medical Technicians, 104 Drivers, Sanitation Workers. వీరందరికి గతంలో ₹3,000, ₹4000, ₹6,000, ₹7,000 ఉండేవి. ఒకవ్యక్తి తన కుటుంబాన్ని పోషించుకునేందుకు ఈ జీతాలు సరిపోతాయా, లేదా అని రెవ్యూ చేసిన తరవాత తీసుకున్న నిర్ణయం. ఈ నిర్ణయం తీసుకునే సందర్భంలో ప్రభుత్వం ఏమేరకు చేసేందుకు కెపాసిటీ ఉందని maximum extent పెట్టుకుని చేయడం జరిగింది. అదేవిధంగా పోలీసులు వారంలో ఏడు రోజులు డ్యూటీ చేసేవారు, వారంలో ఒక్కరోజైనా వారు కుటుంబంతో గడపాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన మాట ప్రకారం ఇంచుమించు 23.10.2019 తరవాత పోలీసులకు, హోంగార్డులకు వీక్లీ ఆఫ్ ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, గతంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఏజెన్సీల ద్వారా తీసుకునేవారు. ఈ పని చేసేందుకు బాధ్యత తీసుకున్న తరవాత ఉద్యోగులకు ఇచ్చే వేతనం మన చేతిలో ఉండదు. వారు ఏ జీతం ఇస్తే ఆ ప్రకారమే పని చేసేవారు. ఎంతమంది పనిచేస్తున్నారో లెక్క ఉండేది కాదు. ఏజెన్సీ మాత్రం బిల్లు తీసుకునేవి. ఆ బిల్లులో ఏ భాగం పని చేసేవారికి ఇస్తారో తెలియదు, జీతం ఎంత ఇస్తారో తెలియదు, ఎంతమంది పనిచేస్తున్నారో తెలియదు, ఏరోజు ఇస్తారో కూడా తెలియదు. మూడు నెలలకు ఇవ్వొచ్చు, ఆరు నెలలకు ఇవ్వొచ్చు, తొమ్మిది నెలలకు ఒకసారి ఇవ్వవచ్చు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం APCOS ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్థ ద్వారా పని చేస్తున్నవారికి ప్రభుత్వం సిస్టమేటిక్‌గా ప్రభుత్వం నిర్ణయించిన జీతం వస్తోంది, ఎంతమంది పనిచేయాలో అంతమంది పనిచేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతోపాటు వారికి ఒకటవ తేదీన జీతాలు వస్తున్నాయి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫాలో కావడం జరిగింది. అంటే ఎస్సీలకు, ఎస్టీలకు, ఓబీసీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫాలో అవుతూ APCOS ద్వారా ఔట్‌సోర్సింగ్ జరుగుతోందని గర్వంగా తెలియజేస్తున్నాము. ఎంత రెమ్యునరేషన్ ఉంటే అంత ప్రభుత్వం ఇస్తోంది. 18.10.2019నుండి అంటే ప్రభుత్వం ఏర్పడిన తరవాత తీసుకున్న మొదటి నిర్ణయాలలో ఒకటి. వీళ్ళకు ఈపీఎఫ్, ఈఎస్ఐ ఇవ్వడం జరుగుతోంది.

(ప్యానెల్ చైర్మన్ శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అధ్యక్ష స్థానం వహించారు)

అంతేకాకుండా రిక్రూట్‌మెంట్ ద్వారా గ్రామ, వార్డు సచివాలయాలలో 1,35,000మందికి చదువుకున్న యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించారు. ఉద్యోగం ఎక్కడైనా దొరుకుతుంది కానీ ఒక పబ్లిక్ సర్వీసులో ఉద్యోగం అరుదైన అవకాశం అని తెలియజేస్తున్నాను. అదేవిధంగా దాదాపు 2,50,000పైగా వలంటీర్లను నియమించాము. మొత్తంమీద ప్రభుత్వానికి ₹4వేలకోట్లు ఖర్చువుతోంది. భారతదేశంలోనే మొదటిసారిగా వినూత్నమైన effective and efficient administration going up అంటే 73, 74 రాజ్యాంగ సవరణలు తరవాత లోకల్‌బాడీస్‌కు ఉన్న బాధ్యతలు గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటుచేశాక క్షేత్రస్థాయిలో జరుగుతున్నాయని యావత్ భారతదేశం మెచ్చుకోవడం జరిగింది, వివిధ రాష్ట్రాలు వారి ప్రతినిధులను మన రాష్ట్రానికి పంపడం జరిగింది. కొవిడ్‌ను ఎదుర్కోవడంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. అవినీతికి తావులేకుండా వందశాతం అర్హత కలిగిన వారికే ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. వారు విధులు నిర్వహించే సమయంలో ఎటువంటి అవినీతికి అవకాశం లేకుండా పారదర్శకతతో పనిచేసే ఏర్పాటు చేయడం జరిగింది. హెల్త్ సెక్టారులో 53,126మందిని నియమించడం జరిగింది. 3,899మందిని స్పెషలిస్టులుగా, 2,028మంది మెడికల్ ఆఫీసర్లు, 6,734మంది స్టాఫ్ నర్సులు, 10,132మంది ఎమ్‌హెచ్‌పిలు, 3,540 ఏఎన్ఎమ్‌లు, 9,751పారామెడికల్ స్టాఫ్, 3,303మంది క్లాస్-4 ఉద్యోగులు, 249మంది డీఈఓలు, మెడికల్ కాలేజీలలో 1,582మంది, ఇతరులు 1958మంది ఇంచుమించు 53,126పోస్టులు కొత్తగా రిక్రూట్ చేయడం జరిగింది. 1,35,000మందిని గ్రామ, వార్డు సచివాలయాలలో నియమించాము. 53,000మంది ఆర్‌టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాము.

**మ.12:40**

అధ్యక్షా, యాన్యువల్ కేలండర్ ప్రకారం 10,143 మందిని నియమించాం. 889మందిని గ్రూప్-1, గ్రూప్-2కి, 38మంది డెప్యూటీ ఈఓలు, 20 మంది హెల్త్ యూనివర్సిటీలో, పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ఏఈలు 21 మంది, ఎనలిస్టులను 18 మందిని నియమించాము. తరవాత ఏపీపీఎస్సీ రిక్రూట్‌మెంట్ ద్వారా సీడీపీఓలు, మహిళా, శిశు సంక్షేమ శాఖలో ఏసీడీపీఓలు 61, సూపర్‌వైజర్స్ గ్రేడ్-1, 161, సూపరింటెండెంట్ ఆఫ్ చిల్డ్రన్ హోమ్స్ 21, ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఎస్సై, ఆర్ఎస్సైలు 411మంది, పోలీస్ కానిస్టేబుల్స్ 6,100 మందిని రిక్రూట్ చేయడం జరిగింది. ఏపీఎస్ఎల్‌పీఆర్‌బీ ద్వారా ఎస్‌పీఎఫ్‌లో 58మందిని నియమించడం జరిగింది. ఇది ఒక పెద్ద రిక్రూట్‌మెంట్ అధ్యక్షా. డిపార్ట్‌మెంటల్ సెలక్షన్ కమిటీ ద్వారా 47 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్లతో సహా దాదాపు 2,00,000వరకు రెగ్యులర్ ఉద్యోగాలు ఇచ్చాం.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, Governance, Welfare of the Employees మాత్రమే కాకుండా ఉద్యోగావకాశాలు కల్పించడంలో పారదర్శకంగా ఉన్నాం. రిక్రూట్‌మెంట్ జరగకుండా ఏవిధంగా చేస్తున్నారో కొన్ని కొన్ని రాష్ట్రాలలో మనం గమనిస్తున్నాం. రిక్రూట్‌మెంట్ అంటేనే మర్నాడు పేపర్‌కి ఎక్కుతాయి. మనం ఎన్ని ఉద్యోగాలు రిక్రూట్ చేసినా పారదర్శకతతో వ్యవహరించడం వలన ఎక్కడా కించిత్ ఆరోపణలు లేకుండా చివరివరకూ రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, మెరిట్ చూసుకుని చేస్తున్నాం.

అధ్యక్షా, ప్రజాప్రతినిధులు ఎక్కడైనా ఏమైనా చిన్నచిన్న ఉద్యోగాలు వేయించడానికి వీలుపడుతుందా అని అడిగితే ముఖ్యమంత్రిగారు కూడా ప్రభుత్వ ఉద్యోగాలలో మెరిట్ తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ఆ ప్రకారంగా ఈరోజు రిక్రూట్‌మెంట్స్ జరుగుతున్నాయి. మనం కొన్ని విషయాలలో పోలికలు కూడా చూసుకోవాలి. మనం ఏదైనా లైన్ పెట్టుకున్నప్పుడు ఎక్కడ నుండి లైన్ మొదలు పెడుతున్నాం, జీరో నుండి మొదలుపెడుతున్నామా, 25 నుండి మొదలవుతున్నామా ఏ లెవల్ నుండి మొదలవుతున్నామనేది చూసుకోవాలి. సాధారణంగా గత ప్రభుత్వం మనకు ఒక లైన్. బెంచ్ మార్క్ అంటాము కదా! గత ప్రభుత్వంలో ఈరోజు ప్రతిపక్ష నాయకుడు మనస్సులో మాట అని చిన్న వయస్సులోనే ఒక పుస్తకం రాసుకున్నాడు.

(అధికార పార్టీ సభ్యుల నుండి నవ్వులు)

అధ్యక్షా, సాధారణంగా రిటైర్ అయిన తరవాత చాలా మందిలో మార్పులు వస్తాయి. 36, 37 సంవత్సరాలప్పుడు ఎవరూ రాయరు. ఆయన ఎందుకు రాశారో తెలియదు. రిటైర్ అయిన తరవాత బాల్యం నుండి విద్య, సంసారిక జీవితం ముగిసిన తరవాత చివరి రోజుల్లో రాసుకుంటారు. ఆయనకు ఎందుకు అంత తొందరో తెలియదు. ఆయన మనస్సులో ఏమి ఉందో చూడాలి. బెంచ్ మార్క్ అనేది అవసరం. వారు ప్రభుత్వ సరళీకరణ అని రాస్తూ.... పేజి నం. 61లో ఏమంటారంటే ప్రభుత్వ ఉద్యోగులు, అడ్మినిస్ట్రేషన్, వ్యవస్థ పట్ల తనకున్న మనస్సులో మాట, అవినీతి గురించి ప్రజల అభిప్రాయాన్ని సేకరించినప్పుడు వారి దృష్టిలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ ఉద్యోగులలో 66శాతం, పౌరసరఫరాల శాఖలో 65శాతం, రెవెన్యూ అధికారులలో 64శాతం, పోలీసులలో 62శాతం, స్థానిక సంస్థలలో 52శాతం మంది అవినీతిపరులని తేలిందని ఆయన మనస్సులో మాట అనే పుస్తకంలో రాసుకున్నారు.

మన ప్రభుత్వం వచ్చిన తరవాత హెల్త్ డిపార్టుమెంటులో అవసరాన్ని బట్టి 50,000మందికి పైగా నియమించాం. అవసరాన్ని బట్టి ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వంలో విలీనం చేశాం. అలాగే అవసరాన్ని బట్టి 6100 మంది పోలీసులను నియమించాం, విలేజ్, వార్డ్ సెక్రటేరియట్‌లో 1,35,000 మందిని ఎక్కడైతే అవసరముందో అక్కడ ఏర్పాటుచేశాం. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ సెక్యూరిటీ, తగిన జీతాలు ఉండాలని ఆప్‌కాస్ ద్వారా తీసుకున్నాం. ఇది ప్రభుత్వ విధానమైతే గతంలో వారు రాసిన పుస్తకంలో పేజి.నం.63లో ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, పింఛన్ల పెరుగుదలతో

ప్రభుత్వం అప్పుల వలలో చిక్కుకుపోయే పరిస్థితికి దారితీసిందని రాసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాల బిల్లు పెరుగుదల, రెవెన్యూలోటు పెరుగుదల వల్ల ఈ లోటును అడ్డుకోవడానికి అప్పులు చేయక తప్పదని, రెవెన్యూ మిగులుగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు రాసుకున్నారు. ఇప్పుడు పునర్వ్యవస్థీకరణ ఇబ్బందులు వచ్చాయి. మనం వచ్చిన తరవాత ఆర్థికంగా ప్రపంచవ్యాప్తంగా తగ్గుదలతోపాటు దేశంలో భాగంగా మనం ఉన్నాం. ఆ తరవాత కొవిడ్ కష్టకాలంలో ఎన్నో ఇబ్బందులెదురైనా సంక్షేమ పథకాల్నీ అమలుచేశాం. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా 1990లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెవెన్యూ మిగులు ఉన్నప్పుడు మనస్సులో మాట చెప్పారు. జీతభత్యాల బిల్లు పెరుగుదల వలన రెవెన్యూ లోటు పెరుగుతుందని, ఆ లోటును అడ్డుకోవడానికి అప్పులు చేయక తప్పదని, ఆ అప్పుల మీద వడ్డీలు మరింత అప్పులకు దారితీస్తాయని, ఇదొక విష వలయమని, కోశాగార సమతుల్యాన్ని నిలబెట్టడానికి ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చులను తగ్గించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. అంటే ఎవరినీ రిక్రూట్ చేయవద్దని, ఉన్నవారిని తొలగించాలనేది వారి ఆలోచన. జీతభత్యాల బిల్లులు పెరగడానికి వాటి పెరుగుదలే కాక ఉద్యోగుల సంఖ్య పెరగడం కూడా ముఖ్య కారణం. అంటే ఉద్యోగులు ఎక్కువ ఉన్నారు కాబట్టి జీతభత్యాల బిల్లులు పెరుగుతున్నాయనేది వారి ఆలోచన. ఉద్యోగుల పెరుగుదల వలన సామర్థ్యం పెరగడంలేదు. పైగా అవసరమైన ఉద్యోగుల సంఖ్య ఒకవైపు, ఫైళ్లు పెండింగ్ మరొక వైపు పెరుగుతున్నాయని, ఉద్యోగుల కొరత లేదు కానీ ఉత్పాదకత తక్కువగా ఉందని, ప్రభుత్వ ఉద్యోగుల మీద ఆయనకున్న అభిప్రాయాన్ని మనస్సులో మాట ద్వారా తెలియజేశారు.

అధ్యక్షా, ఆయన రాసిన పుస్తకంలో 79వ పేజీలో నీతి సూక్తి. ప్రభుత్వ ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకోవడం పెంచుకోవాలని, రెగ్యులర్ పద్ధతిలో తీసుకోకూడదనేది ఆయన ఉద్దేశం. చంద్రబాబునాయుడు ఉంటే హెల్త్ డిపార్టుమెంట్‌లో 50,000, గ్రామ సచివాలయాలలో 1,35,000, పోలీసులను 7,000 మందిని నియమించే వారు కాదు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలోకి విలీనం చేసేవారు కాదు, ఇవేవీ చేసేవారు కాదు. ఏదోఒక రూపంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు లేకుండా కాంట్రాక్టు ఉద్యోగులను, పొరుగుసేవల ద్వారా ఏజెన్సీకి ఇచ్చి తీసుకునేవారు, అది ఆయన ఆలోచన. ఎవరి అభిప్రాయం వారిది అంటారు. అభిప్రాయం అంటే వారు ఎరుపు బాగుందని, నేను నీలం బాగుందని అంటే అది ఒక డిబేట్ అవుతుంది. దీనిలో ఏది కరెక్టు అని చెప్పలేదు. వారికి ఎరుపు నాకు నీలం నచ్చింది. ఆ విధంగా వారు తన చేతులతో మనస్సులో మాట పుస్తకంలో రాసుకున్నారు. దీనిలో డిబేట్ ఏమీ లేదు. ఆయన అనుకున్నది ఈరోజు సభలో చెబుతున్నాను. కాబట్టి గత ప్రభుత్వాన్ని ఇప్పటి ప్రభుతాన్ని పోల్చుకోవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మొదటి బిల్లు పాస్ చేసినప్పుడు తమరి అనుమతితోపాటు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ బిల్లు గురించి మాట్లాడడానికి అనుమతి కోరాను. అందులో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని

ప్రభుత్వ శాఖలలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వారి అర్హత, సర్వీసును పరిగణనలోకి తీసుకుని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులరైజ్ చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు.

**మ.12:50**

జూలై, 2019లో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. వర్కింగ్ కమిటీలో చీఫ్ సెక్రటరీ గారు, ముఖ్యమైన ఉద్యోగాలిచ్చే శాఖలకు సంబంధించిన ప్రత్యేక ప్రధానకార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. ఉదాహరణకు చీఫ్ సెక్రటరీ చైర్‌పర్సన్‌గా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంటు సభ్యుడిగా, ఆరోగ్య, వైద్య, విద్య, పంచాయతీరాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల మంత్రులు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌గా ఉండి కసరత్తు చేశారు. నాకు తెలిసి ఎనిమిదిసార్ల కంటే ఎక్కువ సమావేశాలు పెట్టుకోవడమే కాకుండా అనధికారికంగా ఎన్నోసార్లు వాళ్లు చర్చించుకున్నారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన employment regularizationకు సంబంధించి వివిధ కోర్టుల తీర్పులు కూడా ఉన్నాయి. ఇవన్నీ చూసిన తరవాత తుది నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన తేది.02.06.2014 నాటికి వివిధ శాఖలలో పనిచేస్తున్న వారి వివరాలు చూస్తే, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులో 3549 మంది, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో 3396 మంది, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులో 663 మంది, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటులో 638 మంది, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులో 440 మంది, ఎంప్లాయ్‌మెంటు & ట్రైనింగ్ డిపార్ట్‌మెంటులో 300 మంది, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంటులో 251 మంది, వాటర్ రిసోర్సెస్ డిపార్ట్‌మెంటులో 210 మంది, మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో 196 మంది, విమెన్ డెవలప్‌మెంట్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటులో 140 మంది, ఇతరులు 334 మంది మొత్తం 10,117 మంది పనిచేస్తున్నారు.

అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం మనం గమనించాలి. రెగ్యులరైజేషన్ ఒక పద్ధతి ప్రకారం చేయడం జరుగుతుంది. అయితే సహజంగా రెగ్యులరైజ్ చేసేటప్పుడు ఒక పర్టిక్యులర్ డేట్ ఇచ్చి ఆ డేట్‌కి ఇన్ని సంవత్సరాల సర్వీసు అని విధిస్తారు. కానీ ఎన్నోసార్లు ఆలోచన చేసిన తరవాత ఎంతో మంది చెప్పిన తరవాత గరిష్ట ప్రయోజనం ఉద్యోగులకు కలిగేలా అంటే ప్రభుత్వానికి ఉన్న శక్తి మేరకు వాళ్లకు లబ్ధి చేకూర్చాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం ద్వారా కాలపరిమితి విధించకుండా అపాయింటెడ్ తేది.02.06.2014 నాటికి 10,117 మంది అర్హులుంటే వాళ్లందరినీ రెగ్యులర్ ఉద్యోగులుగా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మన అడ్వైజరీ వర్కింగ్ కమిటీ మూడు ఆప్షన్స్ ఇచ్చింది. ఒక ఆప్షన్ వాళ్లను అలాగే పొడిగిస్తూ వాళ్లకు అదనంగా బెనిఫిట్స్ ఇవ్వడమనేది ఒకటి, రెండో ఆప్షన్ వాళ్లను రెగ్యులరైజ్ చేద్దాం, కానీ దశల వారీగా సంవత్సరానికి కొన్ని చేస్తూ వాళ్లకు పరీక్షలు పెడుతూ ఆ పరీక్షల్లో ఎవరైతే పని చేస్తున్నారో వాళ్లకు మార్కుల వెయిటేజీ ఇవ్వడం, ఇవన్నీ కోర్టులు వివిధ సందర్భాల్లో ఇచ్చిన తీర్పుల ఆధారంగా చేయడం, మూడవ ఆప్షన్

రెగ్యులరైజేషన్ ఆ తేదీకి పనిచేసే వాళ్లను లేదా ఇన్ని సంవత్సరాల సర్వీసు ఉండాలనే షరతు ఇచ్చారు. మొదటి, రెండు ఆప్షన్‌లు పక్కనబెట్టి మూడవ ఆప్షన్‌లో కూడా ఇన్ని సంవత్సరాల సర్వీసు ఫలానా తేదీకి అని చూడకుండా ఇచ్చామని సభకు, సభ ద్వారా ఎవరైతే లబ్ధి పొందుతున్నారో ఉద్యోగులందరికీ తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఏవిధంగా జరిగేదంటే ప్రభుత్వ శాఖల్లో తేది.02.06.2014 నాటికి పనిచేస్తున్న వాళ్లు ఎవరైతే ఫుల్‌టైమ్ బేసిస్‌లో అపాయింట్ అయ్యారో వాళ్లందరూ పర్మనెంట్ శాంక్షన్డ్ పోస్టుల్లో కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తూ, ఆ పోస్టులకు ఆల్‌రెడీ ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు నుంచి శాంక్షన్ ఉండి, వేకెన్సీగా గుర్తింపబడి, నోటిఫై అయిన వేకెన్సీల ప్రకారంగా సెలక్షన్ ప్రాసెస్ ఫాలో అయ్యి ఎవరైతే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫాలో అయి అపాయింట్ అయ్యారో వారిలో విద్యార్హతలు కలిగిన వాళ్లకు ఇచ్చేవారు. ఈ కండిషన్స్ చూసినట్లైతే నోటిఫికేషన్ ఆఫ్ వేకెన్సీస్, సెలక్షన్ ప్రాసెస్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, అర్హతలు చూసి ఎంత పారదర్శకంగా జరిగిందో మనం గుర్తించాల్సిన అవసరముందని సభకు గర్వంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సంక్షేమాన్ని ఏవిధంగా ప్రభుత్వం అమలుపరిచిందో, ఏవిధంగా రెగ్యులరైజేషన్ ఆఫ్ కాంట్రాక్ట్ సర్వీసెస్ చేయడం జరిగిందో చూశాం. మరీ ముఖ్యంగా పింఛన్లకు సంబంధించి..... ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ప్రభుత్వం ఏమి ఆశిస్తుందంటే ఎంతో నిబద్ధతతో, చిత్తశుద్ధితో, ఎంతో సిస్టమేటిక్‌గా పనిచేసి రిటైర్ అయ్యేనాటికి safety, security, future ఎట్లా అనేది ఎప్పుడైనా ఒక ముఖ్యమైన అంశం. అందుకనే ఎవరికైనా అది ప్రభుత్వ ఉద్యోగులకు గానీ, ప్రైవేటు ఉద్యోగులకు గానీ పెన్షన్ అనేది ఇంపార్టెంట్. ప్రైవేటు ఉద్యోగులకు కొన్ని దేశాల్లో కొన్ని స్కీమ్స్ ఉంటాయి. వాళ్లు ఉద్యోగం చేసేటప్పుడే సోషల్ సెక్యూరిటీ కింద కొంత మొత్తాన్ని కాంట్రిబ్యూట్ చేస్తారు. తరవాత ఆ సోషల్ సెక్యూరిటీలో నుంచి వాళ్లకు ఏవైతే రిటర్న్స్ వస్తాయో వాటి ద్వారా వాళ్లకు భద్రత కల్పిస్తారు. అయితే ప్రపంచవ్యాప్తంగా పెన్షన్స్ ఒక ముఖ్యమైన అంశంగా తయారైంది. ఇది అన్ని ప్రభుత్వాల్లో తయారైంది. దీనిమీద ఎన్నో రిపోర్టులు వచ్చాయి. ఒక ముఖ్యమైన రిపోర్టు చదువుతాను. భారతదేశంలో పింఛన్లకు సంబంధించి ఒక beautifully written document ఇది. Fiscal cost of reverting to the old pension scheme by the Indian States and assessment. అంటే పాత పింఛను విధానం ఓపీఎస్, కొత్తది న్యూ పెన్షన్ స్కీమ్ ఎన్‌పీఎస్. ఎన్‌పీఎస్‌ని మనం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అని కూడా అంటాం. పాత పింఛను ఓపీఎస్‌ని defined benefit scheme అంటాము. ఎందుకంటే ఓపీఎస్ ప్రకారం రిటైర్ అయ్యేనాటికి ఒక పద్ధతి ప్రకారంగా, ఒక కాలిక్యులేషన్ ప్రకారంగా మనకు బెనిఫిట్ అందుతుంది. Defined Contributory Scheme (D.C. Scheme) అనేది సీపీఎస్. దీనికి కాంట్రిబ్యూషన్ ఏదైతే ఉందో అది డిఫైన్ చేస్తుందని ఈ డాక్యుమెంటులో చాలా చక్కగా రాశారు.

రచిత్ సోలంకి, సోమ్‌నాథ్‌శర్మ, ఆర్.కె.సిన్హా, సమీర్ రంజన్ బెహ్రా, ఆత్రి ముఖర్జీ వీళ్ల ప్రాముఖ్యత ఏమిటనేది నేను తెలియచేస్తాను.

అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన డాక్యుమెంట్ ఆర్.బి.ఐ.పబ్లిష్ చేసింది. Dr.Atri Mukherjee is the Director in the Department of Economic and Policy Research of Reserve Bank of India. ఈమె ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ చేశారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాంబేలో చదివారు. University of Calcutta నుంచి M.Sc., M.Phil., చేశారు. 22 సంవత్సరాలుగా రిజర్వ్ బ్యాంకులో పనిచేస్తున్నారు. రిజర్వ్ బ్యాంకుకు సంబంధించి వివిధ రిపోర్టులలో State Finances గానీ, Annual Reports, Report on currency ఎన్నో రిపోర్టులలో రచయితగా కాంట్రిబ్యూటరీగా ఉన్నారు. Rachitt Solanki, presently he is a member of Fiscal Unit within the RBI's Department of Economic and Policy Research. ఆయన ఎన్నో మానిటరింగ్, అనాలసిస్ చేశారు. Plagiarism అంటే వేరేవాళ్లు రాసింది కాకుండా తానే రీసెర్చ్ చేసి రాసిన డాక్యుమెంట్స్ ఎన్నో ఉన్నాయి. ఆయన 2020-21,2021-22,2022-23 సంవత్సరాలకు సంబంధించి Study of state and Country's Budget మీద రిపోర్ట్స్ రాశారు. ఈయన ఎకడమిక్ క్వాలిఫికేషన్స్ B.Tech in Physics from Indian Institute of Technology, Delhi. ఎం.ఎ., ఎం.ఫిల్. జేఎన్‌టీయూలో చేశారు. Professor of Economics Delhi Arts College & Commerce University లో చేస్తూ ప్రస్తుతం ఆర్.బి.ఐ.లో పనిచేస్తున్నారు.

అధ్యక్షా, సోమ్‌నాథ్ శర్మ, Director, Research at R.B.I. ఆయన Economics Graduate at J.N.U. and Ph.D. from University of Tokyo. R.K.Sinha is Director, Monetory Policy Department in R.B.I. 20 సంవత్సరాలుగా ఆయన ఆర్.బి.ఐ.లో పనిచేస్తూ బెనారస్ హిందూ యూనివర్సిటీ నుండి పిహెచ్.డి. చేశారు. వీళ్లందరూ కలిసి రాసిన డాక్యుమెంటు ఇది. ఇటువంటి ఎన్నో డాక్యుమెంట్స్ ఉన్నాయి. ఇది one of the most relevant document.

**మ.01:00**

అధ్యక్షా, భారతదేశంలో ఆర్‌బీఐ మన ఎకనామిక్ పరిస్థితిని మానిటర్ చేస్తుంది. యునైటెడ్ నేషన్స్ ఇచ్చిన అసెస్‌మెంట్ ప్రకారం మన లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ, ఎంత కాలం మనం జీవిస్తామనే సమాచారం ఆధారంగా 2023లో మనిషి జీవన కాలపరిమితి 73సంవత్సరాలుండగా, 2050 సంవత్సరానికి వచ్చేసరికి 77సంవత్సరాలు అవుతుంది. అంటే ఐదు సంవత్సరాలు మన longevity పెరుగుతుంది. మనం తీసుకునే పౌష్టికాహారం, మెడికల్ సర్వీసెస్ ప్రకారం జీవనకాలం పెరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా 65సంవత్సరాలు పైబడి బ్రతకగలిగిన మనుషులు 2022లో 10 శాతమైతే, 2050కి వచ్చేసరికి 16 శాతం అవుతుంది. అంటే ఆరు శాతం పెరిగింది. ఓపీఎస్ విధానంలో కూడా "Pay As You Go" విధానం ఉంటుంది. ఎన్ని సంవత్సరాలు బ్రతికితే అన్ని సంవత్సరాలు ఆ ప్రభుత్వం/సంస్థ పెన్షన్ ఇవ్వాలి. ఈ ప్రభావం ఎక్కువవుతుంది. దీనిని ప్రపంచంలో ఎవరూ భరించలేరు. ఇదీ వారి ఒపీనియన్.

అధ్యక్షా, change in Demographic Profile అంటే మనిషి బ్రతికే కాలపరిమితి పెరగడం వల్ల rise in physical cost, డబ్బుల రూపంలో దానికి సంబంధించిన ఖర్చులు పెరుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లు తగ్గుతూ వస్తాయి. వీటి ప్రకారం పెన్షన్ సిస్టం sustainable కాదు, ఇది వీలుపడదు అని క్లియర్‌గా అన్ని దేశాలు చెబుతున్నాయి. అమెరికా పెన్షన్ గురించి పరిశోధన చేసింది. వ్యక్తిగత హక్కులకు ఎక్కువ విలువిచ్చే దేశం అది. అక్కడ వివిధ రాష్ట్రాలలో చేతకాక ఒప్పుకున్న ఓపీఎస్‌లో రకరకాల అర్హతలను తగ్గించుకోవడం, ఆ పీరియడ్‌ను సవరించడం, రిక్వైర్‌మెంట్ అంటే అర్హతకు సంబంధించిన వయసు, సర్వీసు కండిషన్స్‌ను మార్చుకోవడం, ఎంప్లాయీని కాంట్రిబ్యూట్ చేయవలసిందిగా ఎంప్లాయర్ చెప్పడం మొదలైంది. ఇది అమెరికాలో దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ మొదలైంది.

అధ్యక్షా, పరిస్థితులు ఈవిధంగా ఉన్నప్పుడు ఓపీఎస్ ఇవ్వాలా, ఎన్‌పీఎస్ ఇవ్వాలా అనే ఆలోచన వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చాలా సిన్సియర్‌గా ఆలోచించింది. ఎన్‌పీఎస్‌ను అమలుపరచాలంటే అది ఉద్యోగికి సరిపోదు. ఎందుకంటే, ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లు తగ్గాయి. ఓపీఎస్ ఇవ్వలేని పరిస్థితి వచ్చినప్పుడు సీపీఎస్‌లో కూడా వడ్డీ రేట్లు తగ్గడం వల్ల రాబడి రాని పరిస్థితి ఉంటుంది. దీనిగురించి ఎంతోమంది నిపుణులతో మాట్లాడి అధికారికంగా, అనధికారికంగా ఎన్నో కమిటీలు వేసి తర్జనభర్జనలు పడిన తరవాత ఈ నిర్ణయానికి వచ్చాము. భావితరాల గురించి మరచిపోయి, ఎంప్లాయీస్ సేఫ్టీ, సెక్యూరిటీ గురించి మరచిపోయి ఓపీఎస్ వెంటనే ఇవ్వాలంటే బాగానే ఉంటుంది. ఓపీఎస్ ఇస్తే వచ్చే ఐదు, పదేళ్లు కూడా బాగానే ఉంటుంది. ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ కూడా కట్టక్కర్లేదు. కానీ, ఆ తరవాత మాత్రం ఓపీఎస్ కాదు కదా, అసలు జీతభత్యాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంటుందని నేను కరాఖండిగా చెబుతున్నాను. ప్రపంచవ్యాప్తంగా ప్రతిఒక్కరూ యాక్సెప్ట్ చేస్తున్నారు. పెన్షన్ ఔట్ గో inelastic అంటారు. దానిని ఏ విధంగానూ మార్చలేము. ఈ సర్వే ప్రకారం ఓపీఎస్ కంటిన్యూ చేస్తే ఈరోజు ఎంత ఖర్చవుతుందో అంతకు నాలుగున్నర రెట్లు ఖర్చవుతుంది. సీపీఎస్‌కు ఎంత ఔట్‌గో ఉన్నదో అంతకు నాలుగున్నర రెట్లు ఓపీఎస్ అమలుచేయడం వల్ల ఖర్చవుతుందని మన రాష్ట్రానికే కాదు మొత్తం భారతదేశానికి వర్తించే రిపోర్టు ఇది.

అధ్యక్షా, దీనిని దృష్టిలో పెట్టుకునే భారతదేశంలో 2003-04లో న్యూ పెన్షన్ స్కీముకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించి ఎంత ఖర్చవుతుందనే దానిపై కొన్ని స్లైడ్స్ చూద్దాము.

(సభలో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ చూపిస్తూ వివరించసాగారు)

దేశవ్యాప్తంగా ఓపీఎస్ ప్రకారం 1991-92లో ఎంత ఉన్నదో, 2022-23కి వచ్చేసరికి ఏవిధంగా ఉన్నదో ఈ క్లిప్పింగ్ చూస్తే అర్థమవుతుంది. బ్లూకలర్ లక్ష కోట్లలో ఉన్నది. పెన్షన్ ఔట్‌గో ఎరుపుకలర్ జీడీపీ స్థూల ఉత్పత్తిలో ఎంత భాగం పెరుగుతుందో తెలుస్తుంది. అంటే 1991-92లో పెన్షన్ ఔట్‌గో సున్నా అయితే, 1991-92లో నామమాత్రంగా ఉన్నది. 2022-23 తరవాత విపరీతంగా

పెరిగిపోయింది. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రతి ఐదు, పది సంవత్సరాలకూ పీఆర్సీ వచ్చి బేసిక్ పెరుగుతూ ఉంటుంది. మనిషి జీవనకాలం పెరిగినప్పుడు ఇక మనం ఏమీచేయలేని పరిస్థితికి వచ్చేస్తాము.

అధ్యక్షా, దేశవ్యాప్తంగా ఒక రాష్ట్రం ఇష్టం ఉండి చేయవచ్చు, ఇంకో రాష్ట్రం హడావుడిగా చేయవచ్చు. ఎన్‌పీఎస్ వచ్చిన తరవాత హడావుడిగా కొన్ని రాష్ట్రాలు చేశాయి. 2003లో సీపీఎస్‌ను హిమాచల్‌ప్రదేశ్ అడాప్ట్ చేసుకొన్నది. 2004లో పంజాబ్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘఢ్, ఝార్ఖండ్ అడాప్ట్ చేసుకున్నాయి. 2005లో మధ్యప్రదేశ్, మణిపూర్, ఒడిశా, అసోం, గుజరాత్, ఉత్తరప్రదేశ్, గోవా, బిహార్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, 2006లో హరియాణ, కర్ణాటక, సిక్కిం, 2008లో అరుణాచల్‌ప్రదేశ్, 2010లో జమ్ము అండ్ కశ్మీర్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరం, 2013 కేరళ అడాప్ట్ చేసుకున్నాయి. హడావుడిగా చేయడానికి ఉండదు. ప్రతి సంవత్సరం ఒత్తిడితో జరిగేది కాదు. మీరు చెయ్యాల్సిందే అని రూల్ పెట్టడానికీ లేదు. రాష్ట్రాలు కూడా చూసుకుంటూ ఈవిధంగా అయితే గానీ చెయ్యలేమనే నిర్ణయానికి వచ్చాయి. రెండు రాష్ట్రాలు తప్ప. తమిళనాడు రాష్ట్రం వాళ్ల సొంతం. కేంద్రానికి ఎన్‌పీఎస్ ఏవిధంగా ఉన్నదో అలాగే తమిళనాడు ప్రభుత్వం కూడా సొంతంగా నడుపుతున్నది. పశ్చిమబంగ రాష్ట్రప్రభుత్వ హెచ్.ఆర్. కాస్ట్ మోస్ట్ మినిమం. దేశం మొత్తం మీద ఆ రాష్ట్రమే ఆ విధంగా ఉన్నది. అందుకే వారు గెటాన్ అవగలుగుతున్నారు. అయినా, కూడా వారికి బరువవుతోంది.

ఎన్‌పీఎస్, ఓపీఎస్ కంపారిజన్ నెక్స్ట్ స్లైడ్‌లో చూస్తే సభ్యులకు బాగా అర్థమవుతుంది. న్యూ పెన్షన్ స్కీము, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీము ఒకటే. 2023 నుండి 2050కి వచ్చేసరికి దేశవ్యాప్తంగా నాలుగు లక్షల కోట్లకు పెరుగుతుంది. ఒకవేళ అదే ఓపీఎస్ ప్రకారమైతే ₹18లక్షల కోట్లకు చేరుతుంది. ఈ విధానం అసలు చేయగలిగినదేనా, కాదా? ప్రభుత్వం తాత్కాలికంగా ఒక వ్యక్తిని సంతృప్తిపరచేందుకు ఎన్నైనా చెప్పచ్చు. దీర్ఘకాలికంగా ఆలోచిస్తే సాధ్యాసాధ్యాలు చూసుకోవాలి. ప్రజా పరిపాలనలో ఈనాటి పరిస్థితి చూడాలి, అలాగే భావితరాల పరిస్థితినీ చూడాల్సిన బాధ్యత ఉంది. కొంతమంది వలే సరే ఇప్పుడు చేసేయండి, అని చెప్పి ఐదేళకో, పదేళ్లకో వ్యవస్థ కుప్పకూలితే చాలా బాధ కలుగుతుంది.

**మ.01:10**

అధ్యక్షా, ఆరోజు అందరూ ఒకే మాట అంటారు. పది సంవత్సరాల ముందు ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరించిందనే ప్రశ్న వస్తుంది. వచ్చే ప్రశ్నను పక్కనబెడితే ఆత్మ సాక్షికి మనం సమాధానం చెప్పుకోవలసిన పరిస్థితి కల్గుతుంది. కాబట్టే స్లైడ్స్ అన్నీ చూసిన తరవాత ఒక అవగాహనకు వచ్చినట్లైతే వాస్తవ పరిస్థితి, జరగబోయే పరిస్థితి అర్థమవుతుంది. పరిస్థితిని అర్థం చేసుకుని మధ్యేమార్గంగా ప్రభుత్వం ఏవిధంగా ముందుకు పోవాలన్న విషయమై ఆలోచన చేసింది. అదే కోణంలో మిగతా రాష్ట్రాల పరిస్థితిని బేరీజు వేసుకున్నాం.

అధ్యక్షా, HR Expenditure దేశవ్యాప్తంగా ఉంది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి 2014-15లో State Owned Revenue ₹38,038కోట్లుగా ఉంది. అదే విధంగా 2015-16కు వెళ్లేటప్పటికి State Owned Revenue ₹44,842కోట్లకు చేరింది. 2016-17లో ₹49,374కోట్లు, 2017-18లో ₹53కోట్లు, చివరకు 2020-21సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన రాబడి ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్-ఇన్-ఎయిడ్ కాకుండా, సెంట్రల్ నుంచి వచ్చే డెవల్యూషన్ కాకుండా రాష్ట్రానికి సంబంధించిన ఆదాయం ₹60,823కోట్లు.

అదే విధంగా దాని పైన ఉండే HR Expenditure ₹25,094కోట్లుగా ఉన్న మొత్తం క్రమక్రమంగా పెరిగి ₹30,113కోట్లు, ₹40,618కోట్లు, ₹46వేల కోట్లు, ₹52వేల కోట్లు, ₹53వేల కోట్లు at a time ₹60వేలు, ₹66వేల కోట్లకు చేరుకుంది. వాస్తవంగా ప్రస్తుత సంవత్సరానికే చూడాలి. అందుకు కారణం actual figures వేరే రాష్ట్రాలతో పోల్చుకోవడానికి అవసరమైన మొత్తాలు 2020-21వరకు ఉన్నాయి. అందుకొరకే వ్యత్యాసం తెలుసుకునే నిమిత్తం చెప్పడం జరిగింది. అయితే ప్రస్తుత సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి చూస్తే, పైన చెప్పిన total expenditure ₹66,695కోట్లు కాస్తా ₹83,406కోట్లకు చేరింది. అదే విధంగా percentage of SOR column క్రింద చూస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాబడిలో మనకు సంబంధించిన HR expenditure 66శాతంగా ఉంది. అంటే ఉద్యోగుల జీతాలు, రిటైర్డ్ అయిన ఉద్యోగుల పెన్షన్ల మొత్తం రాష్ట్ర రాబడిలో ఖర్చు శాతం కలిసి ఉంటుంది. 2014-15లో 70శాతం ఉంది. ఆ తరవాత 2015-16లో 91శాతానికి చేరింది, 2016-17లో 93శాతం, 2017-18లో 97శాతం, 2018-19లో 86శాతం, 2019-20లో 100శాతం, 2020-21కి వచ్చేటప్పటికి 110శాతానికి చేరింది. అంటే 2020-21సంవత్సరానికి వచ్చేసరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన రాబడి కంటే కూడా జీతాలు, పెన్షన్లకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉందనే విషయం అందరికీ కనబడుతుంది. కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అనుకుంటే ఎవ్వరికైనా వేరే భావన ఉండొచ్చు. కానీ దేశంలోనే వేరే రాష్ట్రాలతో పోలుద్దాం. పోల్చాల్సిన అవసరం ఎందుకంటే, మిగతా రాష్ట్రాలకు సంబంధించిన డేటా 2020-21వరకు సేకరించాం. వేరే రాష్ట్రాలతో సంబంధం లేకుండా పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంతో పోల్చుకుందాం.

అధ్యక్షా, 2015-16లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 91శాతం ఖర్చు ఉంటే తెలంగాణ రాష్ట్రానికి 53శాతం మాత్రమే ఖర్చు ఉంది. 2016-17లో మనకు 93శాతం ఖర్చు ఉంటే, తెలంగాణ రాష్ట్రానికి 53శాతం ఖర్చు, 2017-18లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 97శాతం ఖర్చు ఉంటే, తెలంగాణ రాష్ట్రానికి 54శాతం, 2018-19లో ఆంధ్రప్రదేశ్‌కు 86శాతం, తెలంగాణ రాష్ట్రానికి ఖర్చు 47శాతం, 2019-20లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 100శాతం ఖర్చుకాగా తెలంగాణ రాష్ట్రానికి అయిన ఖర్చు 49శాతం, 2020-21లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 110శాతం ఖర్చుకాగా తెలంగాణ రాష్ట్రానికి 53శాతం ఖర్చు అయింది. అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రక్కనున్న తెలంగాణ రాష్ట్రానికంటే రెండింతలు ఎక్కువగా ఖర్చు చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంతోనే కాకుండా ప్రక్కనున్న కర్ణాటక రాష్ట్రంతో పోల్చుకుందాం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 91శాతం ఖర్చుచేస్తే, కర్ణాటక రాష్ట్రం 40శాతం ఖర్చు చేస్తోంది. 2016-17లో ఆంధ్రప్రదేశ్ 93శాతం ఖర్చుచేస్తే, కర్ణాటక రాష్ట్రం 37శాతం ఖర్చు చేసింది. 2017-18లో ఆంధ్రప్రదేశ్ 97శాతం ఖర్చుచేస్తే, కర్ణాటక రాష్ట్రం 37శాతం ఖర్చుచేసింది. అదే విధంగా 2018-19లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 86శాతం ఖర్చుచేయగా, కర్ణాటక రాష్ట్రం 42శాతం ఖర్చు చేసింది. 2019-20లో ఆంధ్రప్రదేశ్ ఖర్చు విషయంలో వంద శాతానికి చేరుకోవడమే కాకుండా 2021-22లో 110శాతానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఖర్చు చేరుకుంది. రాబడి కంటే కూడా ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల ఖర్చు ఉంది. అందులో సగం ఖర్చు కూడా కర్ణాటక రాష్ట్రంలో లేదు.

అధ్యక్షా, మరో రాష్ట్రం తమిళనాడు రాష్ట్రంతో కూడా పోల్చుకుందాం. 2015-16లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 91శాతం ఖర్చు ఉంటే, తమిళనాడు రాష్ట్రానికి 40శాతం ఖర్చు ఉంది. 2016-17లో మనకు 93శాతం ఉంటే, వాళ్లకు 43శాతం, 2017-18లో మనకు 97శాతం ఉండగా వాళ్లకు 50శాతం, 2018-19లో మనకు 86శాతం ఉంటే, వాళ్లకు 64శాతం, 2019-20లో మనకు వంద శాతం ఉంటే, వాళ్లకు 66శాతం ఖర్చు ఉంది.

అధ్యక్షా, ఆ విధంగా HR expenditure విషయంలో ఎక్కడా పొంతన లేదు. HR expenditure భారతదేశంలో ఎక్కువగా ఏ రాష్ట్రం ఉందంటే చాలా మంది కేరళం రాష్ట్రం అని చెబుతారు. ఏ ఎగ్జామ్‌కు పోయినా అదే సమాధానం ఉంటుంది. అక్కడ పాలించే వామపక్ష పార్టీలు ఎక్కువ సంవత్సరాలపాటు కేరళం రాష్ట్రంలో 2021-22లో మనం 110శాతం ఉంటే వాళ్లు 91శాతం ఖర్చు విషయంలో ఉన్నారు. వాస్తవాలు ఈవిధంగా ఉంటే రాబోయే కాలంలో ఒకవేళ ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వాలనే ఆలోచన ఉంటే కూడా సాధ్యమయ్యే పనేనా అనేది ప్రశ్నార్థకం. గుజరాత్ రాష్ట్రం కూడా చాలా బాగుందని చెప్పుకోవాలి, ఆ రాష్ట్రంతో పోల్చుకోకూడదు.

అధ్యక్షా, per capita విషయానికి వద్దాం. రాష్ట్ర HR expenditure ముఖ్యంగా ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల మొత్తం ఒక్కో వ్యక్తికి ఎంత ఖర్చు అవుతుందనేది చూడాలి. ఉదాహరణకు ఆరు కోట్ల మంది ఉంటే ఎంత ఖర్చు అవుతుందనేది తెలుస్తుంది. 2020-21లో ₹12,830కోట్లు మనకు ఖర్చు ఉంటే, ₹10,205కోట్లు ప్రక్కనున్న తెలంగాణ రాష్ట్రానికి ఖర్చు ఉంది. అదే విధంగా తమిళనాడు రాష్ట్రానికి ₹9,908కోట్లు. కర్ణాటక రాష్ట్రం ₹7,650కోట్లు. కేరళం రాష్ట్రం ఒక్కటే మనకంటే ఎక్కువగా ఉంది. అందుకు కారణం చరిత్రాత్మకంగా కేరళం రాష్ట్రం మొదటి నుంచి కూడా ఎక్కువగా ఖర్చు పెడుతోంది. అదే గుజరాత్ రాష్ట్రం ₹4,328కోట్లు. ఆ విధంగా పోల్చి చూసుకుంటే, ఇంచుమించుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం HR expenditure విషయంలో highestగా నిలిచింది. వివిధ కారణాల వల్ల ఎక్కువగా HR expenditure ఉండొచ్చు.

అధ్యక్షా, Already highest positionలో ఉన్నాం కాబట్టి పొరపాటున ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకుంటే, నిర్ణయాన్ని అమలుపర్చగలుగుతామా, లేదా అనేది ఒక ఆలోచించాల్సిన అంశం.

ఒకసారి మనం పెన్షన్ల విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం కూడా ఉంది. 2014-15లో మనకు total HR expenditure ₹25,094కోట్లు ఉంటే, పెన్షన్ల మొత్తం ₹6,147కోట్లుగా ఉండేది. ఇప్పుడు ₹83,406కోట్లు HR expenditure అయింది. ₹22,602కోట్లు పెన్షన్లకు ఉంది. అంటే ₹6,147కోట్ల నుంచి ₹22,602కోట్లు మనకు పెన్షన్లకు అవుతుంది. తద్వారా అర్థమవుతున్నది ఒక్కటే. HR expenditure వాస్తవంగా మన కంట్రోల్‌లో ఉండదు. ఆ మొత్తం పెరుగుతూ పోతుంది. అదే విధంగా పెన్షన్ outgo కూడా పెరుగుతూ పోతుంది. మనం ఏదైనా శాశ్వతంగా sustainableగా చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం ప్రజలకు అర్థమయ్యే నిర్ణయం తీసుకుంటే తప్ప పరిపాలన చేసేందుకు ఇబ్బంది అవుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఓపీఎస్‌కు వెళ్లిపోవచ్చు కదా అని కొంతమంది సలహాలిస్తుంటారు. డబ్బు చెల్లించే పని ప్రభుత్వానికి ఉండదు కదా అని కూడా మరి కొంత మంది సూచిస్తుంటారు. వాస్తవంగా వెంటనే డబ్బు కట్టే పనిలేదనే కోణంలో కూడా ఆలోచిస్తే, ప్రస్తుతం Old Pension Scheme క్రిందకు ఎవరైతే ఉద్యోగులు వస్తారో, వాళ్లకు ₹20,400కోట్లు సంవత్సరానికి ప్రభుత్వం పెన్షన్ క్రింద చెల్లిస్తుంది. ఈరోజు ఎవరైతే ఓపీఎస్‌కు సీపీఎస్ ఎంప్లాయిస్ కనుక వాపస్ తీసుకుంటే యాక్చువల్‌గా చెల్లించాల్సిన మొత్తం ₹23కోట్లు మాత్రమే, కట్టే పనే లేదు. Total OPS out flow ₹20,423కోట్లు. అదే విధంగా సీపీఎస్ ఎంప్లాయిస్ కాంట్రిబ్యూషన్ ₹1,510కోట్లు. Existing OPS is ₹21,925కోట్లు. అంటే సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు పోతే మన చేతి నుంచి పడేది only ₹23కోట్లు మాత్రమే. కానీ మనం ₹1,510కోట్లు ఎంప్లాయీస్‌కు కడుతున్నాం. ఒకవేళ మనం సీపీఎస్‌లో ఉంటే ₹1,510కోట్లు కట్టాల్సి వస్తుంది. ఓపీఎస్‌కు పోతే ₹23కోట్లు మాత్రమే కట్టే మొత్తంగా ఉంటుంది. ₹23కోట్లు ఈరోజు కట్టే బదులు ₹1,510కోట్లు కట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందంటే, ఒకసారి ఆలోచన చేయవలసిన విషయం. దీర్ఘకాలంలో అది వీలుపడదు.

**మ.01:20**

అధ్యక్షా, ఒకవేళ సీపీఎస్ ఉద్యోగులంతా ఓపీఎస్‌కు వెళితే 2023లో ₹20,400కోట్లు, 2025లో ₹22,037కోట్లు, 2035లో ₹33,546కోట్లు, 2045లో ₹69,295కోట్లు అంటే 2045నుంచి మన చేయి దాటిపోతుంది. 2004 తర్వాత రిక్రూట్ అయిన ఉద్యోగులంతా 2045 తర్వాత పదవీవిరమణ పొందుతారు. ఈ ఐదు సంవత్సరాలు లేదా 2024 ఎన్నికల వరకు చూసుకోండని, 2050 వరకు ఎందుకు చూస్తారు సార్ అని ఎన్నోసార్లు ముఖ్యమంత్రి గారి వద్దకు వచ్చి మా పార్టీ నాయకులు కూడా చెప్పారు. 2004 తర్వాత చేరిన ఉద్యోగులంతా 2050 వరకు పనిచేస్తారా, లేదా? ఉద్యోగులకు మనం నిజంగా మంచి చేయాలంటే వారి పదవీవిరమణ వరకూ ఆలోచన చేయాలా, లేదా మన ఎన్నికల వరకు ఆలోచించాలా? మనం నిజమైన పాలకులమైతే మన ఎన్నికల గురించి పనిచేయాలా, లేక

ఉద్యోగుల సంక్షేమం గురించి పనిచేయాలా? నిజమైన పాలకులమైతే 2070 వరకు మనం ఆలోచించాలి. అందుకనే మేము 2045వరకు గణాంకాలు తీసుకున్నాము.

అధ్యక్షా, ఎన్నో విషయాల్లో ముఖ్యమంత్రి గారు చాలా వేగంగా మంచి నిర్ణయాలు తీసుకుంటారు. కానీ ఈ విషయంలో మాత్రం ఆయన ఎంతో మధనపడ్డారు. What is the best way అని ఎన్నోసార్లు ఆలోచించాము. ఒక వైపు చూస్తే sustainable కాదు. మరోవైపు చూస్తే వారికి గిట్టదు. మా ఆర్థికశాఖలో కొంతమంది bright youngsters కూడా పార్టిసిపేట్ చేశారు. ఎన్నో రాష్ట్రాల్లో పరిశీలించి, ఎన్నోసార్లు ఢిల్లీకి వెళ్లి, ఎంతోమందితో చర్చించిన తర్వాత సీపీఎస్ విషయంలో ఒక హైబ్రిడ్ మోడల్‌కు వచ్చాము. దీనిని Actuarial Science అంటారు. మాథమేటిక్స్‌ను, స్టాటిస్టిక్స్‌ను వాడి అసెస్‌మెంట్ చేస్తారు. ఎంతమంది ఉద్యోగులు ఉన్నారు, వారి జీతాలు ఎలా ఉన్నాయి, వారికి ఎంత పెన్షన్ వస్తుంది, వారు ఏరోజు రిటైర్ అవుతారు మొదలైనవన్నీ కూడా అసెస్‌మెంట్ చేస్తారు. Actuarial Science అనేది ఒక ప్రత్యేకమైన సబ్జెక్టు. ఈ Actuarial Scienceలో వారు ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నారు. Actuarial scienceలో కూడా మనం ఎంతోమందిని consult చేశాము. వారిలో M/s KA Pandit Consultants Actuariesతో మాట్లాడాము. M/s KA Pandit Consultants తేది.01.02.1943 నాడు ఎస్టాబ్లిష్ అయింది. Actuarial science గురించి అప్పుడు ఎవరికీ తెలియదు. మనకు స్వాతంత్ర్యం రాకముందు పెన్షన్ గురించి ఎవరికీ ఆలోచన కూడా ఉండదు. కానీ, వీళ్లు అప్పటికే ఎస్టాబ్లిష్ అయ్యారు. భారతదేశ వ్యాప్తంగా వీరు most respected people. వీరికి మన దేశంలో మూడు కార్యాలయాలు కూడా ఉన్నాయి. వారిని మనం consult చేసిన తర్వాత మనవద్ద ఎంతమంది ఉద్యోగులు ఉన్నారో చూశాము. మనవద్ద మొత్తం సుమారు 5,07,070మంది ఉద్యోగులు ఉన్నారు. 2,02,520 మంది ఓపీఎస్ ఉద్యోగులు, 3,04,550 మంది సీపీఎస్ ఉద్యోగులు, 3,73,770మంది ఓపీఎస్ పెన్షనర్లు కాగా వారిలో 2,04,663 రెగ్యులర్ పెన్షనర్లు, 1,69,107 ఫ్యామిలీ పెన్షనర్లు మన రాష్ట్రంలో ఉన్నారు. ఈ విషయంలో ఏవిధంగా చేస్తే బాగుంటుందో అంచనా వేశాం. సీపీఎస్ ఉద్యోగులను కూడా sympathise చేయవలసిన బాధ్యత మనపై ఉంది. ఎందుకంటే ఆ మొత్తంపై వచ్చే వడ్డీలు తగ్గిపోవడం, షేర్‌మార్కెట్‌లో పెడితే 20శాతం కంటే ఎక్కువ returns రావు.

అధ్యక్షా, నేడు పనిచేస్తున్న ఉద్యోగుల గురించి, వారు పదవీవిరమణ పొందే నాటి గురించి కూడా మనం ఆలోచన చేయాలి. నేడు పనిచేస్తోన్న ఉద్యోగుల పిల్లల ఉద్యోగాల గురించి కూడా మనం ఆలోచించాలి. M/s KA Pandit Consultants Actuaries సంస్థతో సంప్రదింపులు చేసి తర్వాత వడ్డీరేట్లు, రాబడి మొదలైన వాటిని అంచనా వేసి ఆలోచించిన తర్వాత ఈ రెండు మోడల్స్‌కు మధ్య రకంగా Guaranteed Pension System ఇస్తే అప్పుడు చాలావరకు ఉద్యోగులకు రక్షణ ఉంటుందని భావించాం.

అధ్యక్షా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని scenarios చూశాము. ఒకవేళ మనం ఓపీఎస్‌కు వెళితే మన రెవెన్యూ రాబడిలో రాష్ట్ర పెన్షన్లు 2030నాటికి 16శాతం, 2040నాటికి 19.5శాతం, 2050నాటికి 28.6శాతం, 2100నాటికి దాదాపు 40శాతానికి వెళతాయి. వాస్తవానికి ఈ పెన్షన్ల మొత్తం రాష్ట్ర రెవెన్యూలో 5నుంచి 7శాతం వరకు ఉండాలి. స్థూలోత్పత్తిపై మన రాష్ట్ర అప్పు నిష్పత్తిగా తీసుకుంటే 35శాతం కంటే తక్కువగా ఉంటుంది. ఓపీఎస్‌కు వెళితే 2030నాటికి 53శాతం, 2040నాటికి 77శాతం, 2050నాటికే 107శాతానికి స్థూలోత్పత్తిపై మన రాష్ట్ర అప్పు నిష్పత్తి చేరుకుంటుంది. ఫిస్కల్ డెఫిసిట్ చూస్తే 2030నాటికి ఉండవలసిన 3శాతం, ఓపీఎస్‌కు వెళితే 4.8శాతానికి, 2040నాటికి 6.1శాతంగా, 2050నాటికి 8శాతానికి మనం వెళ్లిపోతాము. అప్పటికి మనం అప్పుచేసే పరిస్థితి ఉండదు. ఎవరూ అప్పు ఇవ్వక మొత్తం రాష్ట్రమే స్తంభించి పోతుంది. ఒకవేళ మనం వాపసు వెళ్తే సీపీఎస్‌లో కార్పస్ ఫండ్ ఉంటుంది. ఇప్పుడు మనం కట్టకుండా వారి డబ్బులు వారికే ఇవ్వవచ్చు కదా అని కొంతమంది సలహా కూడా ఇచ్చారు. వారి డబ్బులు వారికే ఇవ్వడం టెక్నికల్‌గా కుదరదు. ఆ లెక్క వేసుకున్నా 2041నాటికి ఆ మొత్తం సరిపోతుంది. 2050నాటికి ₹56,000కోట్లు, 2060నాటికి ₹1,60,000కోట్లు మనం పెట్టే పరిస్థితి వస్తుంది. ఇవన్నీ చూసిన తర్వాత మన ఉద్యోగులందరి భద్రత, భావితరాలను కూడా దృష్టిలో పెట్టుకుని ఒక నిర్ణయానికి వచ్చాము.

అధ్యక్షా, మనం కేవలం 2024 లేదా 2029 ఎన్నికలు మాత్రమే చూడలేదు. నేడు పనిచేస్తోన్న ఉద్యోగులు ఎప్పుడు రిటైర్ కాబోతున్నారో, నేడు ఉద్యోగంలో చేరేవారు ఎంతవరకు పనిచేస్తారో అనే విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకున్నాము. ఇంతకుముందు స్క్రీన్‌పై ఉన్న ఈ వివరాలే చెప్పాను. మనం ఒకవేళ ఓపీఎస్‌కు వెళితే రాష్ట్ర రెవెన్యూలో మన రాష్ట్ర పెన్షన్ల మొత్తం 2030నాటికి 16శాతం, 2040నాటికి 19శాతానికి చేరుకుని పరిస్థితి మన చేయి దాటిపోతుంది.

**మ.01:30**

అధ్యక్షా, 2003లో ఈ పరిస్థితి ఎందుకు చేయిదాటి పోయిందంటే, మనం ఇంతకు ముందు చూసినట్లు ఆరోజు క్రమక్రమంగా ప్రతి రాష్ట్రం సీపీఎస్‌లోకి వచ్చి చేరింది. ఏదో ఒక ఫత్వా జారీ చేసి మీరంతా చేరుతారా లేదా చేర్చుకున్నట్లు కాదు. భారతదేశం అంతటా చేర్చడానికి ఐదు సంవత్సరాలు పట్టింది. ఇది చూసిన తరువాత మన జీపీఎస్ ప్లాన్ చాలా బ్రహ్మాండమైన ప్లాన్. ఇది చాలా కష్టపడి చేశాం. రాబోయే కాలంలో భారతదేశంలోని అన్నీ రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగస్తులకు వర్తించే జీపీఎస్ చాలా బాగుందనుకుంటాయి, ఈ జీపీఎస్ విధానాన్నే అనుసరించినా కూడా అందులో ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఈరోజు నిర్భయంగా, నిర్మొహమాటంగా, ధైర్యంతో, ఆలోచనతో చెబుతున్నాను. ఎందుకంటే అంత ఆలోచన చేశాం. ఏదైనా ఒక పని చేసేటప్పుడు ఆలోచన ఉండాలి. నిజంగా మనం సొంత ప్రయోజనానికో, స్వలాభానికో చేసిన ఆలోచన కుదరకపోవచ్చు. అయితే మంచి ఆలోచనచేసి ఒక మంచి దారిలో వెళ్లి ఒక లక్ష్యాన్ని చేరుకోవాలనుకుంటే అది సక్సెస్ అవుతుంది. ఇది అటువంటి సక్సెస్.

ఎందుకు చెబుతున్నానంటే దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉండగా జీపీఎస్ విధానాన్ని మన రాష్ట్రం తీసుకువస్తున్నందుకు అందరూ సంతోషిస్తున్నారు. అసలు న్యూఢిల్లీలో మన ప్లాన్ చూసిన పెద్దపెద్ద నిపుణులు కూడా ఆశ్చర్యపోవడమే కాకుండా సంతోషపడుతున్నారు. ఇంత beautiful Idea ఎలా వచ్చిందంటున్నారు. That much of heart and soul went into this. ఇక్కడ ఫైనాన్స్ డిపార్టుమెంట్ అధికారులు ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా మంచి జరగాలని కోరుకొని సమయాన్ని వెచ్చించి చేసిన పని కాబట్టి ఈ విధమైన రూపకల్పన జరిగింది. ఇందులో salient featuresలో అన్నింటికంటే ముఖ్యమైనది last drawn basic pay ఏదైతే ఉందో ఆ మొత్తంలో యాభై శాతం గ్యారంటీ ఇవ్వడం జరుగుతుంది. ఒక వేళ మనం పింఛనుదారులం అనుకుంటే మనం ఏ కారణం వలనన్నా ఇప్పుడున్న సీపీఎస్ విధానంలో ఉద్యోగస్తుని చివరి నెల జీతం ₹50,000 అనుకుంటే సీపీఎస్ విధానం ద్వారా రావల్సినది ₹25,000. ఏ కారణం వలనైనా మార్కెట్ల మీద ఆధారపడినది సీపీఎస్ విధానం కాబట్టి మనకు రావల్సిన ₹25,000 రాకుంటే ప్రభుత్వం బాధ్యత తీసుకుని ఈరోజు ఏదైతే మనం చట్టం చేస్తున్నామో ఆ చట్టం ద్వారా అందులో సగభాగం ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదేనని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, దీనితోపాటు జీవిత కాలం అంతేనా లేదా inflation / DA relief ఏదైతే ఉంటుందో ఆ డీఏ రిలీఫ్ లేకుంటే జీవితకాలం అంతే కదా అంటే ఈ విషయాన్ని ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి గారి ముందుకు తీసుకురాగా, ముఖ్యమంత్రి గారు ఎక్కువ సమయం కూడా తీసుకోకుండా డీఏ రిలీఫ్ వర్తింపచేయడం న్యాయమే కదా అని వెనువెంటనే అంగీకరించడం జరిగింది. డీఏ కూడా వర్తింపచేయడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. తరువాత కుటుంబ పింఛను విషయానికి వస్తే, ప్రభుత్వ ఉద్యోగి తన పదవీకాలం ముగియక మునుపే మరణించినట్లైతే ఆ ఉద్యోగి భార్య లేదా భర్తకు చనిపోయిన ఆ ఉద్యోగి పొందిన చివరి నెల జీతంలో అరవై శాతం మొత్తాన్ని నెలవారీ కుటుంబ పింఛనుగా ఇవ్వడం జరుగుతుంది. వీటితోపాటు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) ఓపీఎస్ ఉద్యోగులతోపాటు జీపీఎస్ ఉద్యోగులకు కూడా వర్తింపచేస్తామని తెలియజేసున్నాము.

అధ్యక్షా, ఇది కాకుండా last but not the least, తక్కువ సర్వీసు ఉన్న వారికి అంటే పది సంవత్సరాల సర్వీసు పెడితే చాలు అని కోరుకుంటే కూడా ₹10,000లతో మినిమమ్ గ్యారంటీ పింఛనుగా ప్రభుత్వం ఇస్తుందని తెలియజేస్తున్నాను. సభలోని సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు ఏవిధంగా ఉండబోతుందో సీపీఎస్ ఉద్యోగులకు సింపుల్‌గా అర్థం కావాలంటే ఒక ఉదాహరణ, ఆఫీసు సబార్డినేట్ కేటగిరీ తీసుకుంటే ఆ ఉద్యోగి చివరి నెల పొందిన జీతంలో బేసిక్ పే ₹47,966 ఉంటే సీపీఎస్ మంత్లీ కాంట్రిబ్యూషన్ ఉద్యోగి నుంచి, ప్రభుత్వవాటా కలిపి ఇరవై శాతం ఉంటే ₹9,579 అయితే ఏపీ జీపీఎస్ మంత్లీ పెన్షన్ AP GPS Monthly Pension Fifty Percent of basic pay who have completed 33 years వాళ్లకు ₹23,983 రాబోతుంది. వారి తదనంతరం కుటుంబ పింఛను కింద అరవై శాతం, cost of living adjustmentగా Dearness Allowance, Employees Health Scheme, minimum pension scheme వర్తిస్తుంది. ఉదాహరణకు పోలీసు కానిస్టేబుల్ జీతం తీసుకుంటే

₹60,485 ఉంటే వాళ్లది రూ.₹30,243 ప్లస్ వారి తదనంతరం కుటుంబ పింఛను, డి.ఆర్, హెల్త్ స్కీమ్ వర్తించగలదు. అలాగే సెకండరీ గ్రేడ్ టీచర్‌కి చూస్తే ₹78,352లు అయితే వారు పదవీ విరమణచేసే నాటికి నెలకు పింఛను ₹39,170లకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది. సివిల్ అసిస్టెంట్ సర్జన్ ₹1,48,597 ఉంటే వారు పదవీవిరమణ చేసే నాటికి ₹74,299 నెల పింఛను గ్యారంటీతోపాటు డీఆర్ కూడా వర్తింపచేయడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఈవిధంగా చాలాచాలా కృషిచేసి తీసుకువచ్చాము.

అధ్యక్షా, ఇప్పుడు మనం ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఏ లెక్క ప్రకారం చూసినా కూడా ఓపీఎస్‌తో పోల్చుకోకూడదు. మనం ఓపీఎస్‌లో లేము, సీపీఎస్‌లో ఉన్నాం. మనం సీపీఎస్‌తో పోల్చుకోవాలి. అలా చూసినా కూడా ఇంచుమించు ఇరవై శాతం వచ్చేది యాభై శాతం, ఇరవై శాతం గ్యారంటీ లేనిది ఈరోజు యాభై శాతం గ్యారంటీతోపాటు ఇస్తున్నాం. అంటే మనం ఓపీఎస్‌తో కాదు సీపీఎస్‌తో పోల్చుకోవాలి. ఇంతకు మునుపు గ్యారంటీ లేకుండా ఇరవై శాతం అయితే ఇప్పుడు గ్యారంటీతోబాటు యాభై శాతం ఇస్తున్నాము. ఇంతకు మునుపు డీఆర్ లేదు ఇప్పుడు డీఆర్ ఇవ్వబోతున్నాం. ఇంతకు మునుపు ఈహెచ్ఎస్ లేదు ఇప్పుడు ఈహెచ్ఎస్ సదుపాయం కల్పించబోతున్నాం. ఇలా ప్రతి ఒక్కటీ చూస్తే ఇంచుమించు ఓపీఎస్ దగ్గరకు వస్తూ మనం ఏదైతే కచ్చితంగా చేయగలుగుతామనే పద్ధతిలోకి తీసుకురావడం జరిగింది.

Before I conclude, చరిత్ర ఎంతోమంది గొప్పగొప్ప నాయకులను సృష్టించింది. వారు ఎప్పుడైతే నాయకత్వం వహించారో, ఎప్పుడైతే ప్రతిష్ఠాత్మకమైన పోస్ట్‌లో ఉన్నారో వారు ఏదో ఒక వారి ఆలోచన, భావన తెలియజేయడం జరిగింది. అవి మనం, మన భావితరాలు అర్థం చేసుకుని గుర్తుంచుకోవాల్సిన అవసరం కూడా ఉంది. ఇంతకు ముందు నేను బడ్జెట్ ప్రసంగం చదువుతూ చాలా గొప్ప వ్యక్తి గురించి మాట్లాడటం జరిగింది. He was the Third President of United States of America and one of the Founding Father of the United States of America. George Washington, Abraham Lincolnతోపాటు Thomas Jefferson గొప్పవారు. మొట్టమొదట George Washington ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు Thomas Jefferson, Secretary of State (Home Minister)గా ఉన్నారు. ఆ తరువాత John Adams Second Presidentగా ఉన్నప్పుడు ఈయన Vice Presidentగా ఉన్నారు. ఆ తరువాత ఈయన President అయ్యారు. ఎందుకు ఈయన గొప్ప అంటే ఈయన Louisiana ప్రాంతాన్ని కొనుగోలు చేశారు. ఈరోజు అమెరికా గురించి అందరికీ అవగాహన ఉంది. అమెరికా central partలో Louisiana, Mississippi, Missouri భాగమంతా అంతకుముందు ఫ్రెంచ్ ఆధీనంలో ఉండేది. Napoleon Bonaparte is Emperor of France. ఈయన చాకచక్యంగా ఫ్రాన్స్ నుంచి Louisiana కొనడానికి అప్పట్లో 15 మిలియన్ డాలర్లు అంటే కనీవినీ ఎరుగని డబ్బు. కానీ ఆయన ఎంతో దూరదృష్టితో Louisiana కొనుగోలు చేశారు. ఈరోజు ప్రపంచంలో single big extent of land, most fertile land అంటే బ్రహ్మాండంగా అమెరికా దేశానికి అంతా కూడా ఏదైతే Food Products Supply చేస్తుందో అంత single bit land of

21,45,000 SQ.KMs. ఆయన beautiful words చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అన్నీ దేశాలలో ఉండవలసిన అవసరం ఉంది. ఏమన్నాడంటే all men are created equal. అంటే ఏ బేధాలు లేకుండా భగవంతుడు ప్రతి ఒక్కరినీ సమానంగా సృష్టించాడు. ఆయన ఎంత గొప్ప వ్యక్తి అంటే 76సంవత్సరాల వయస్సులో తన పదవీ విరమణ తరువాత University of Virginiaను స్థాపించాడు.

**మ.01:40**

Government exists for the interest of the governed, not for the governers. ఎవరినైతే పాలిస్తున్నామో వాళ్ళ కోసం ప్రభుత్వం ఉంది తప్ప, వాళ్ళు మన కోసం కాదు. ఎంత చక్కటి ఆలోచనో చూడండి. ఇలాంటి గొప్ప ఆలోచనను ముఖ్యమంత్రిగారు మనసులో పెట్టుకున్నారు. వాస్తవంగా, న్యాయంగా, నిజంగా చెప్పాలంటే మన లోయస్ట్ ఉద్యోగులకు కూడా with all our respect and all affection and everything still higher than per capita income of this Country, భారతదేశంలో నివసించే ఏ వ్యక్తి తలసరి ఆదాయం చూసినా, వాళ్ళకంటే రెండింతల ఆదాయంలో మన లోయస్ట్ కేటగిరీ అంటే వంద మంది భారతీయులని చూసుకుంటే, 98 మంది మన కంటే తక్కువలో ఉన్నారు. అలా అని మనం చేసిన సర్వీసెస్‌గానీ, ఎంత పట్టుదలతో, అంకితభావంతో పని చేస్తున్నామో దానికి గుర్తింపుగా, ఇన్ని సంవత్సరాలు సర్వీసు చేసిన తరవాత మనల్ని, మన కుటుంబాన్ని బాగా చూసుకోవాల్సిన బాధ్యత ఉందనేది 100శాతం valid argument. అందుకే ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి completely we acknowledge and appreciate. వారి భద్రత గురించి చాలా బాగా ఆలోచించి, రాబోయే కాలంలో కచ్చితంగా వాళ్ళందరి బాగు కోరి తీసుకున్న నిర్ణయమని తెలియజేస్తున్నాను. We all exist only when the State exist అని మనందరం గుర్తు పెట్టుకోవాలి. అసలు దేశం, రాష్ట్రం ఉంటేనే కదా మనముండేది. కాబట్టి దేశం, రాష్ట్రం, ప్రజలు, ఉద్యోగులు, అందరూ బాగుండాలంటే మనం ఈరోజు తీసుకునే నిర్ణయం శాశ్వతంగా ఉండాలి. అది అమలుచేయగలిగి ఉండాలి. మళ్ళీ 2003లో లాగా కుప్పకూలి, నా వల్ల కాదని చెప్పి, మళ్ళీ మొదటికొచ్చి, మొదటికే మోసం కాకుండా ఉండాలనే దూరపు ఆలోచనతో తీసుకొన్న నిర్ణయం అని తెలియజేస్తూ మీ ద్వారా, సభద్వారా రాష్ట్రానికి, ప్రజలకు, ఉద్యోగులకు అందరూ మనస్ఫూర్తిగా అర్థం చేసుకుని సపోర్టు చేయాలని, ఈ బిల్లును పాస్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను. జైహింద్.

(సభ్యులు బల్లలు చరిచారు)

**MR.SPEAKER:** Now the question is:

“That the Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023 be taken into consideration.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried, and the Bill is Considered.

I shall now put the Clauses to Vote. There are no amendments to Clauses 2 to 10, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 10, Clause 1, Enacting Formula and Long Title

Please say 'aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and Clauses 2 to 10, Schedule, Clause 1, Enacting Formula and Long Title form part of the bill.

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance to move the motion for passing the Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

"That the Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023 be passed."

**MR.SPEAKER:** Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Passed.

**4. THE ANDHRA PRADESH GOODS AND SERVICES TAX (SECOND AMENDMENT) BILL, 2023**

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance & Commercial Taxes to move the motion for leaving to introduce Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023.

**MR.SPEAKER:** Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023.

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Introduced.

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance & Commercial Taxes to move the motion for taking into consideration of the Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

"That the Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023 be taken into consideration."

**MR.SPEAKER:** Motion moved, I shall now request the Minister for Finance and Planning to explain the salient features of the Bill.

**శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH):** అధ్యక్షా, జీఎస్టీ వచ్చిన తరవాత రాష్ట్రాలకు సంబంధించి పన్ను విధించే అర్హతలు, హక్కులు అన్నీ జీఎస్టీలోకి subsume చేస్తూ నిర్ణయాలు తీసుకున్నారు. కానీ రాజ్యాంగపరంగా కొన్ని హక్కులున్నాయి కాబట్టి, జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ చట్టసభలలో ర్యాటిఫై చేసి పంపించాల్సిన అవసరముంది. ఇది ఆన్‌లైన్ గేమింగ్ బిల్. వాస్తవానికి దీనితో మన రాష్ట్రానికి సంబంధం లేదు. ఎందుకంటే మనం ఇదివరకే దీనిని బ్యాన్ చేశాం. అంటే మన రాష్ట్రంలో ఆన్‌లైన్ గేమింగ్‌గానీ, సింగిల్ గేమింగ్‌గానీ, ఈ-జూదంగానీ, క్యాసినోస్‌గానీ ఏమీ లేవు. వాటిని ఫోన్‌లో ఆడడానికి కూడా అనుమతి లేదు. అది నేరం అవుతుంది. వాస్తవానికి దేశవ్యాప్తంగా తీసుకున్న నిర్ణయం ప్రకారం పన్ను రేటు ఏదైతే చెబుతున్నారో, ఆ రేటుకి అంగీకారం తెలపడం తప్ప, మన రాష్ట్రంలో ఆడడానికి లేదు. ఎందుకంటే 2020లోనే గేమింగ్ నిషేధ చట్టాన్ని మనం పాస్ చేశాం. తద్వారా మన రాష్ట్రంలో ఆడడానికి లేదు. The Bill provides to levy and collection of G.S.T on Casinos, Horse Racing, Online Gaming etc. Basically దీంట్లో Specified Actionable Claims అనే పదం పెట్టారు. అంటే జూదానికి వెళ్లినపుడు గెలిస్తే డబ్బులు వస్తాయంటే, అది యాక్షనబుల్ క్లెయిమ్ అవుతుంది. అందుకే ఈ పదం పెట్టడం జరిగింది. ఈ పదం పెట్టడం ద్వారా ఆన్‌లైన్ గేమింగ్, ఆన్‌లైన్ మనీగేమింగ్, డిజిటల్ అసెట్ ఇవన్నీ పన్ను పరిధిలోకి వస్తాయి. వేరే దేశాల్నించి ఆపరేటర్స్ ఎవరైనా ఉన్నా, వాళ్లు చేసినా పన్ను విధించడానికి జీఎస్టీ 50, 51వ సమావేశాలలో నిర్ణయం తీసుకున్నారు. మనకి ఇది ఒక ఫార్మాలిటీ తప్ప, ఇది మన రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదు. Because of the format we have to pass it.

**MR.SPEAKER:** The question is:

"That the Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Considered.

I shall now put the Clauses to Vote. There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title

Those who are for the motion, Please say 'aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and Clause 2 to 5, Clause 1, Enacting Formula and Long Title form part of the bill.

**MR.SPEAKER:** I shall now request the Minister for Finance & Commercial Taxes to move the motion for passing the Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** I beg to move:

"That the Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023 be passed."

**MR.SPEAKER:** Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Goods and Services Tax (Second Amendment) Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Passed.

## ప్రభుత్వ తీర్మానం (GOVERNMENT RESOLUTION):

**MR.SPEAKER:** I request the Minister for Finance to move the resolution.

**SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING):** Under Rule No.77 of Rules of Procedure and

Conduct of Business in Andhra Pradesh Legislative Assembly, I propose to move the following resolution:

"Request to the Government of India to amend Government Securities Act, 2006.

"Whereas, the Government Securities Act, 2006 provides that the Public Debt Act, 1944 shall cease to apply to the Government Securities to which the Government Securities Act, 2006 is applicable and to all matters for which provisions have been made by this Act;

And whereas, certain securities/items issued by the State Governments are still outstanding under the Public Debt Act,1944;

And whereas, the subject matter of such a law is relatable mainly to the matter enumerated at entry 43 in the list II of the Seventh Schedule to the Constitution of India;

And whereas, the Parliament has no power to make such law for the States with respect to the matter enumerated in entry 43 in list II aforesaid except as provided in Articles 249 and 250 of the Constitution of India.

And whereas, it is felt desirable to amend the Government Securities Act, 2006 to delete reference to the State of Jammu & Kashmir which has been reorganized into two Union Territories through Jammu & Kashmir Reorganization Act, 2019, to incorporate certain features of special securities issued under the Public Debt Act, 1944, but not covered under the Government Securities Act, 2006 and to provide for saving of actions taken/items outstanding, under the Public Debt Act, 1944;

And whereas, it is felt desirable to repeal the Public Debt Act, 1944 which will become redundant after the aforesaid amendment to the Government Securities Act, 2006:

Now, therefore, in pursuance of clause (1) of article 252, the Andhra Pradesh State Assembly hereby resolves that the Parliament be empowered

A. To amend section 1 of Government Securities Act, 2006 by the Government of India, to delete reference to the State of Jammu & Kashmir, wherever it appears in the GS Act, 2006, to reflect present status of the erstwhile state, which has been reorganized into two Union Territories through Jammu & Kashmir Reorganization Act, 2019;
B. To amend definition of the 'Government Security' as provided in section 2 of the Government Securities Act, 2006 and also amend section 5 of Government Securities Act, 2006 to incorporate features of special securities issued under the PD Act, 1944, specifically, to save their non-transferability; and
C. To amend sections 31 & 35 of the Government Securities Act, 2006 for repealing the Public Debt Act, 1944 and also to provide for saving of certain actions taken/items outstanding under the Public Debt Act, 1944".

మ.01:50

**MR.SPEAKER:** Government resolution moved by the Minister for Finance is before the House.

Those who are for the resolution, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The Resolution is adopted.

**MR.SPEAKER:** I would like to make an announcement.

## గౌరవ సభాపతిచే ప్రకటన (ANNOUNCEMENT BY THE HON'BLE SPEAKER):

"I am to announce to the House, that I have received the following message from the Legislative Council. In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023, (L.A.Bill No.41 of 2023), as passed in Andhra Pradesh Legislative Assembly at its sitting held on 26th September, 2023 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration. I also state that the Andhra Pradesh Legislative Council has passed the said Bill on 27th September, 2023 without any amendments."

## లఘు చర్చ (సీఆర్డీయే–అంతరవలయ రహదారి వరుస (అలైన్‌మెంట్) మార్చుటలో అవినీతి)

## SHORT DISCUSSION ON "CRDA – CORRUPTION IN CHANGING THE ALIGNMENT OF INNER RING ROAD":

**MR.SPEAKER:** Short discussion on "CRDA - Corruption in changing the alignment of Inner Ring Road".

**శ్రీ పేర్ని వెంకట్రామయ్య (SRI PERNI VENKATARAMAIAH) (మచిలీపట్నం):** అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని నారా చంద్రబాబునాయుడు, పొంగూరు నారాయణ, నారా లోకేశ్ కథలో కథ, కథలో కథ అంటే ఒక కథలో నుండి ఇంకొక కథలోకి మార్చేశారు. గిన్నెలో గిన్నె, గిన్నెలో గిన్నె వేసినట్లు ఇదివరకు రోజుల్లో జాతరలో చూసినట్లు చేశారు. రాజధాని ఏర్పాటులో ఉన్న అవినీతి అంతా, ఒక అవినీతి కథలో నుండి ఇంకొక అవినీతి కథ అలా కథలో నుండి ఇంకొక కథలోకి వెళితే మనకి కనపడుతుంది. అమరావతి చరిత్ర అంతా ఈ గిన్నెలో గిన్నె, అవినీతి కథలో కథలే.

**మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER):** పూర్వం నీతి కథలు, ఇప్పుడు అవినీతి కథలు.

**శ్రీ పేర్ని వెంకట్రామయ్య (SRI PERNI VENKATARAMAIAH):** అధ్యక్షా, నారా చంద్రబాబునాయుడు, నారాయణ, నారా లోకేశ్ అమరావతి చరిత్ర అంతా ఈ ముగ్గురి పారాయణే. రాష్ట్రం విడిపోయిన తరవాత వీరు ముగ్గురూ కలసి 2014లో ప్రభుత్వం రాగానే అదిగో రాజధాని నూజివీడులో అని కొన్నాళ్ళు, ఇదిగో రాజధాని గుంటూరు నాగార్జున యూనివర్సిటీ దగ్గర

ఏర్పాటుచేస్తున్నారని కొన్నాళ్లు ఈనాడు, ఆంధ్రజ్యోతిలో రాశారు. రాజధాని అక్కడ ఇక్కడ అని ఈ రాబందులు తిరుగుతూ జనాన్ని ఏమార్చుతూ పచ్చగా మూడు పంటలు పండుతున్న మనం కూర్చున్న ఈ పచ్చని నేలపై ఆ ముగ్గురు రాబందులు వాలారు. వాలడమే కాకుండా రాజధాని అమరావతిలో ఏర్పాటుచేస్తామనే పేరుతో నారా చంద్రబాబునాయుడు, నారాయణ, నారా లోకేశ్ ముగ్గురూ తోడు దొంగలుగా మారి రాజధాని నిర్మాణం పేరుతో పెద్ద గూడుపుఠాణి చేశారు. గూడుపుఠాణీలకు ప్రారంభంగా 30.12.2014న జీవో ఎం.ఎస్ నం.255 విడుదల ద్వారా దొంగతనాలకు తలుపు తీశారు. ఇక్కడే కథ ప్రాంభమైంది. అక్కడ నుండి ఆ కథలో నుండి మరొక కథ, అవినీతి కథలన్నీ 2014 నుండి 2019 మార్చి, ఏప్రిల్ వరకూ ఆ అవినీతి కథలన్నీ కొనసాగుతూ వచ్చాయి. పుంఖానుపుంఖాలుగా ఆ అవినీతి కథలన్నీ ఈ ఐదు సంవత్సరాలలో పరుగెడుతున్నాయి.

అధ్యక్షా, దోపిడీ దొంగలు సాధారణంగా పగలంతా రెక్కీ చేసి రాత్రి దోచుకుంటారు. అదేవిధంగా దొంగలు రెక్కీ చేసినట్లుగా నారా చంద్రబాబునాయుడు, నారాయణ, నారా లోకేశ్ వీళ్లు ముగ్గురూ కూడపలుక్కుని స్కెచ్ గీసుకొని బయటకు వచ్చి నారాయణతో, చంద్రబాబునాయుడుగారితో అధికారులను పిలిపించి జీవోలు ఇచ్చారు. ఈ రాజధానికి సంబంధించి పుంఖానుపుంఖాలుగా జీవోలు విడుదల చేశారు. వీరి దొంగతనం దొరికిపోయి జైలుకి వెళ్లాక చంద్రబాబునాయుడుగారు ఇది నా ఒక్కడి నిర్ణయం కాదు, ఇది సమష్టిగా కేబినెట్ తీసుకున్న నిర్ణయం. ముఖ్యమంత్రి అంటే మంత్రులతో సమానమే. కేవలం కేబినెట్‌కు అధ్యక్షత వహిస్తాను అంతే అని చెబుతున్నారు. జగన్మోహన్ రెడ్డిగారు నన్ను ఒక్కరినే అరెస్టు చేయడమేంటి? మొత్తం కేబినెట్ 25 మందిని జైలులో వేయమని అధికారులకు చెబుతున్నట్లు ఉంది. ఎత్తేవి అన్నీ ఏత్తేసి ఇవన్నీ సమష్టి నిర్ణయాలు అని ప్రవచనాలు చెబుతూ సీఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌ను పరాయి ఊరిలో ఉన్న ఇంకొక గజదొంగకు ఇచ్చారు. ఈ మధ్యనే ఆ తోడుదొంగను కూడా అక్కడ జైలులో పెట్టారు. ఆ దొంగతనం కేసులో అతను కూడా జైలుకు వెళ్లాడు. ఆ తోడు దొంగకు మాస్టర్‌ప్లాన్‌ను తయారుచేయమని అప్పగించి మాస్టర్‌ప్లాన్ చేస్తే దానికి దరి, అంతం ఉండదు. రోజుకు ఒక రకంగా దానిని మారుస్తారు.

అధ్యక్షా, ఈ మాస్టర్‌ప్లాన్ కథలో మరో అవినీతి కథ. ఇన్నర్ రింగ్‌రోడ్డు కథ. ఈ ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎలా మొదలవుతుందంటే పరాయి ఊళ్లో దొంగకు మాస్టర్ ప్లాన్, సీడ్ కేపిటల్ తయారుచేయమని ఇచ్చారు, అతను తీసుకొచ్చిన మాస్టర్ ప్లాన్‌లో ఇన్నర్ రింగ్ రోడ్డు ఉంటుంది. అది నారా చంద్రబాబునాయుడికి, నారాయణకి, నారా లోకేశ్‌కి ముగ్గురికీ నచ్చదు. మన పక్క రాష్ట్రం తోడుదొంగ తీసుకువచ్చిన ఇన్నర్ రింగ్ రోడ్డు వలన ఎవరో బాగుపడుతారు. వారెవరో బాగుపడితే ఎట్లా అని అమరావతిలో ఇన్నర్ రింగ్‌రోడ్డు ఉండాలి. మాస్టర్ ప్లాన్ ఉండాలి. ఇన్నర్ రింగ్‌రోడ్డుతో వారు, వారి వాళ్లంతా బాగుపడాలనే ఆలోచనతో ముగ్గురూ మాస్టర్ ప్లాన్‌లో ఉన్న ఇన్నర్ రింగ్‌రోడ్డుని పక్కకు పడేసి 14.04.2016 STUP Consultancy Private Ltd., అనే చెన్నై కంపెనీకి ఇన్నర్ రింగ్‌రోడ్డు ప్లాన్ తయారుచేయాలని ఆర్డర్ ఇచ్చారు. STUP Consultancy Private Ltd., 01.12.2016న

అమరావతిలోని నిడమర్రు నుండి నది దాటుకుని ఎనికేపాడు, తాడిగడప నుండి తిప్పుతూ ఇన్నర్ రింగ్‌రోడ్డు తయారుచేసి గుండ్రంగా గీసుకుని తీసుకొచ్చారు. దానిని చూసి ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో ముద్దాయిగా ఉన్న ఏ2 పొంగూరు నారాయణ కోపంతో ఊగిపోయారు. జగన్మోహన్‌రెడ్డిగారు మోదీగారితో మాట్లాడడానికి వెళ్లినప్పుడు వాళ్లకు లాగా బాత్‌రూమ్‌లోనే సోఫాలోనే కూర్చుని మాట్లాడే పనివాడు కాదు. సీఆర్‌డీఏ ప్లానింగ్ ఉన్నతాధికారులంతా ఈ కేసు వచ్చిన తరవాత జడ్జిగారి దగ్గరకు వెళ్లి మొత్తమంతా చెప్పారు. ఈ కంపెనీ ఇన్నర్ రింగ్‌రోడ్డు మాస్టర్ ప్లాన్ తీసుకెళితే బూతులు తిట్టారని ఆ బూతులతో సహా జడ్జిగారికి చెప్పారు. ఈరోజు ఏ2 నారాయణగారు తిట్టిన బూతులతో సహా జడ్జిగారికి చెబితే నారాయణగారు తన దగ్గరే కూర్చోబెట్టి ఈ అమరావతి ప్రాంతంలో నిడమర్రు దగ్గర ఇన్నర్ రింగ్‌రోడ్డును తన చేతిలో పెన్ను తీసుకుని సాగదీసి కంతేరు, కాజ వరకూ దానిని సాగదీశారు.

**మ.02:00**

ఐఆర్‌ఆర్ కేసులో ఎ2గా ఉన్న నారాయణగారు ఆరోజున మున్సిపల్‌శాఖ మంత్రిగా ఉన్నారు. అక్కడ కూర్చున్న సీఆర్‌డీఏ అధికారులు, ప్లానింగ్ అధికారులు ఈయన లెక్చరర్ కాదు కదా, ఇంజనీరులాగా భలే గీశారని అనుకున్నారు. ఆ గీసిన గీతను కళ్ళు పెద్దవిగా చేసి మ్యాప్ తీసి చూస్తే నిడమర్రు దగ్గర ఉన్న రోడ్డు కంతేరు దగ్గరకు ఎందుకు వెళ్ళిందా అని చూస్తే ఆ గీతకు రెండువైపులా లింగమనేని రమేష్ పొలాలు ఉన్నాయి. హెరిటేజ్ కంపెనీ పొలాల గుండా వెళ్లింది. రామకృష్ణా టౌన్‌షిప్ ఓనర్ బాబి గారి వెంచర్ల పక్కనుండి వెళ్ళేలా గీతను గీశారు. లింగమనేని రమేశ్‌గారికి అక్కడ ఉన్న పొలాల మొత్తం వైశాల్యం 355ఎకరాలు. అలాగే నారా చంద్రబాబునాయుడుగారి శ్రీమతి భువనేశ్వరిగారు, వారి అబ్బాయి నారా లోకేశ్‌గారు ఇద్దరూ హెరిటేజ్‌కు డైరెక్టర్లుగా ఉన్న హెరిటేజ్ కంపెనీకి కూడా 15ఎకరాలు ఉన్నాయి. ఆ భూములను వారు ఇన్నర్ రింగ్‌రోడ్డు గీత గీసే కొద్దిరోజుల ముందే కొన్నారు. లింగమనేని రమేశ్‌గారి 355 ఎకరాలు, హెరిటేజ్ 15, ఆర్‌కే టౌన్‌షిప్ వెంచర్ల ప్రక్కగా వెళ్ళేలా గీశారు. అధికారులందరూ నారాయణగారు అమాయకులు అనుకున్నాము, లేదు విషయం ఉంది అనుకున్నారు. మరలా నారాయణగారు పెన్ను తీసి చూసుకుంటూ వెళ్లి తాటిగడప, ఎనికేపాడు ప్రస్తుతం కామినేని హాస్పిటల్ దగ్గర ఉన్న 100 అడుగుల రోడ్డులో గుండా పెట్టి ఉంది. ఈ 100 అడుగుల రోడ్డు గుండా పెట్టి ఉన్న గీతను కొట్టేసి దానికి పక్కగా పెనమలూరు, నిడమానూరు దగ్గర గీశారు. కంతేరు, కాజ దగ్గర గీశారంటే పైనుండి ఏదైనా ఒత్తిడి ఉందేమో, హెరిటేజ్ కంపెనీ ఉంది, లింగమనేని రమేష్ 355 ఎకరాలు ఉంది పైనుండి ఏమైనా ఒత్తిడి ఉందేమో, అందువల్ల గీశారేమో అనుకుని పెనమలూరు-నిడమానూరు దగ్గర ఎందుకు గీశారా అని చూస్తే ఆ గీత వెంబడి పది నారాయణ కాలేజీలు ఉన్నాయి. అది చూసి సీఆర్‌డీఏ కమిషనర్ పడిపోయారు. ప్రక్కనున్న ప్లానింగ్ అధికారులు నీళ్ళు చల్లి కమిషనర్‌గారిని లేపి, సార్ ఇటువంటివన్నీ మామూలే కంతేరు దగ్గర మార్చినట్లే ఇక్కడ కూడా చేశారు అని చెప్పారు. అక్కడున్నవి నారాయణగారి ఆస్తులని మీకెలా తెలుసు అని ఎవరికైనా అనుమానం రావచ్చు, పెన్ను పెట్టి గీత గీసిన చోట నారాయణ కాలేజీలు కానూరు దగ్గర

రెండు క్యాంపస్‌లు, పోరంకి దగ్గర రెండు, ఈడ్పుగల్లు దగ్గర ఒక క్యాంపస్ , నిడమానూరు దగ్గర రెండు క్యాపంస్‌లు, డోన్‌ఆత్కూర్‌లో ఒక క్యాంపస్, గూడవల్లిలో రెండు క్యాంపస్‌లు మొత్తం పది క్యాంపస్‌లు ఉన్నాయనేది యథార్థమని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అలాగే ఈ కథ అంతా 14.12.2016న జరిగితే మొత్తం మార్పులుచేర్పులు అన్నీ చేసిన తరవాత ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఏ1గా ఉన్న సహచర శాసనసభ్యుడు, రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబు నాయుడుగారికి 23.12.2016న తీసుకువెళ్ళి చూపించారు. ఆయన 08.02.2017న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చారు. ఇక్కడ మరలా అసలు కథలోకి వెళదాము. ఈ కేసులో ఎ14గా ఉన్న వ్యక్తి ఢిల్లీలో మాట్లాడుతున్నారు. అసలు ఐఆర్‌ఆర్‌తో తనకేమి సంబంధం అంటున్నారు. గతంలో తండ్రీకొడుకులు ఏం చేశారో మర్చిపోయినట్లు ఉన్నారు. ఎలా సంబంధమో నేను చెబుతాను. చినబాబు గారు 2008 నుండి 2017వరకు హెరిటేజ్ కంపెనీకి డైరెక్టర్‌గా పనిచేసి 2017, మార్చిన డైరెక్టర్ పదవి నుండి తప్పుకున్నారు. హెరిటేజ్ కంపెనీలో లోకేశ్‌గారు, వాళ్ళ అమ్మగారు ఇద్దరూ డైరెక్టర్లుగా ఉన్నప్పుడు అమరావతిలో భూములు కొనాలని హెరిటేజ్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో తీర్మానం చేసి కొనుగోలు మొదలుపెట్టారు. అప్పటికి అమరావతిని రాజధాని అని కూడా ప్రకటించలేదు. అమాయకులైన తెలుగుదేశం పార్టీ నాయకులతో, కార్యకర్తలతో 2019 నుండి 2024 వరకు ఎవరిమీద ఎక్కువ కేసులు ఉంటే ఎవరు ఎక్కువ రోజులు జైలులో ఉంటే అంత పెద్ద నామినేటెడ్ పదవి ఇచ్చే బాధ్యతను లోకేశ్ తీసుకుంటానని నిన్నటివరకు మీటింగులలో చెప్పారు. ఇప్పుడేమో నాకు ఈ కేసుకు ఏమిటి సంబంధం అంటున్నాడు. ఊళ్ళల్లో ఉండే అమాయికులను రెచ్చగొడుతున్నాడు. కేసులు పెట్టించుకోండి, జైలుకు వెళ్లండి మన ప్రభుత్వం వచ్చాక నామినేటెడ్ పదవులు ఇస్తాను అంటాడు. ఇప్పుడు కేసులో ముద్దాయిగా తేలావు కదా జైలుకు వెళ్లమంటే తనవరకూ వచ్చేసరికి నాకేమి సంబంధం, నన్ను అక్రమంగా ఇరికిస్తున్నారు అంటాడు.

**శ్రీ గుడివాడ అమర్‌నాథ్ (SRI GUDIVADA AMARNATH):** (మైకు లేకుండా) యాంటిసిపేటరీ బెయిలుకు అప్లై చేశాడు.

**శ్రీ పేర్ని వెంకట్రామయ్య (SRI PERNI VENKATARAMAIAH):** అధ్యక్షా, అమాయకులను జైలుకు వెళ్ళమంటున్నాడు, కేసులు పెట్టించుకోమంటున్నాడు, గొడవలు పడమంటున్నాడు, పోలీసుల్ని తన్నమంటున్నాడు. తనవరకు వచ్చేసరికి యాంటిసిపేటరీ బెయిలుకు అప్లై చేసుకుంటున్నాడు. బాధ్యత తీసుకుంటాను అన్న మనిషి ఇలా ఉంటే పాపం ఇది నిజమనుకున్నాడు, వాళ్ళ అబ్బాయి రోడ్లవెంట తిరుగుతూ మా అబ్బాయి కొత్తగా మాట్లాడుతున్నాడు, కొత్తగా కేసులు పెట్టించుకుంటే నామినేటెడ్ పదవులు ఇస్తానంటున్నాడని డెబ్బై ఐదేళ్ళ వయోభారంలో ఉన్న వాళ్ళ తండ్రి దోపిడీ చేసి జైలుకు వెళితే మా నాన్న నామాట విని బ్రహ్మాండంగా జైలుకు వెళ్లాడు అని ఆనందపడాలి కదా! లబోదిబోమంటూ ఢిల్లీకి వెళ్ళి ప్లీడర్ల చుట్టూ, రాష్ట్రపతి, ప్రధానమంత్రి చుట్టూ

తిరుగుతున్నాడంటున్నారు. ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రికలు ఇక్కడ కూర్చొని కథలు రాస్తున్నాయి. ఊళ్ళో జనాలకు ఒక సూత్రం, తండ్రీకొడుకులకు ఒక సూత్రం. వీళ్ళ అమ్మగారు రాజమండ్రిలో కూర్చొని సూక్తులు చెబుతున్నారు. అసలు జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం కేవలం ₹371కోట్లు గురించి ఇంత రాద్ధాంతం, రచ్చ చేస్తున్నారు, యాగీ చేసి మా ఆయన్ని జైలుకు పంపారు, నాకున్న షేర్లలో రెండు శాతం షేర్లు అమ్మితేనే ₹400కోట్లు వస్తాయి, కేవలం ₹371కోట్లు గురించి మా ఆయన దొంగతనం చేశారని అంటారా అని ఆమె సూక్తులు చెబుతున్నారు. ఆమె చెప్పేదేమంటే వాళ్ళ ఆయన ₹30వేల కోట్లు ఎత్తేశాడంటే పోనీలే మా ఆయన ₹30వేల కోట్లు ఎత్తేశాడని అనుకునేవారా? నేను ఆమెని ఒక్కటే అడుగుతున్నాను. మీకు నిజంగానే అంత తులతూగే సంపద, ₹371కోట్లు బఠాణీలు వంటివి అయితే మరి అమరావతి రాజధానిగా ప్రకటించకముందే హెరిటేజ్‌కు భూములు కొనాలని ఎందుకు తీర్మానం చేశారు?  మరి ఈ కక్కుర్తి ఎవరిది? తీర్మానం చేసింది  తల్లీకొడుకులే కదా! డబ్బులు వారివే కదా, హెరిటేజ్ కంపెనీ నుండే వచ్చాయి కదా! అవి కాకుండా లింగమనేని రమేశ్ దగ్గర నాలుగున్నర ఎకరాలు తీసుకున్నారు కదా!

**మ.02:10**

అధ్యక్షా, లింగమనేనీ రమేశ్ కథ ఇన్నర్ రింగ్‌రోడ్డులో 350 ఎకరాలు తిప్పినందుకు పాల కంపెనీకి ఒక ఐదు ఎకరాలు ఇచ్చి కరకట్ట క్రింద ఒక ప్యాలెస్‌ని కూడా అప్పజెప్పారు. ఒక రోజు స్టేట్‌మెంట్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఇలా అన్నారు. “what are you talking” అండీ, ఈ కరకట్ట ప్యాలెస్‌ని ల్యాండ్ పూలింగ్ క్రింద లింగమనేని రమేశ్ గారు గవర్నమెంట్‌కి ఇచ్చారు. ఆ ప్యాలెస్‌తో నాకేమి సంబంధం? ఒకసారి గవర్నమెంట్‌కి ఇచ్చాక అది ప్రభుత్వానిది కాబట్టి నేను నివాసం ఉంటున్నాను అని అన్నారు. ఆ ఇంటికి ఈ రోజుకి కూడా లింగమనేని రమేశ్ గారి పేరు మీద ఇంటి పన్నుని కడుతున్నారా అని మొదటి ముద్దాయి అయిన చంద్రబాబుగారిని అడుగుతున్నాను. మరో ప్రక్క లింగమనేని రమేశ్‌గారు హైకోర్టు వెళ్లి ఒక చక్కటి కథను చెబుతారు. ఏమని చెప్పారో ఒక్కసారి వినండి.  As a token of respect, in view of bifurcation of the State and as a part of Patriotism Mr.Ramesh contributes to the extent  possible for the development of the New Capital. As there is no infrastructure even for the residence of the Hon’ble Chief Minister, who is a “Z plus category” security person to utilize his residential building either for the residence of the Hon’ble Chief Minister or for such other public purpose.

లింగమనేని రమేశ్ గారు హైకోర్టుకి ఇచ్చినటువంటి కాగితం. దేశభక్తి పొంగిపొరలి స్వాతంత్ర సమరంలో గాంధీగారు అడగగానే ఒంటి మీద నగలు మహానటి సావిత్రిగారు తీసి ఇచ్చినట్టుగా ఈ మహానటుడు లింగమనేని రమేశ్‌గారు ఈ ప్యాలెస్‌ని తీసుకువెళ్లి చంద్రబాబునాయుడుగారికి దేశభక్తి క్రింద అంటే ఈ రాష్ట్రం విడిపోతే ఇల్లు కూడా లేని ముఖ్యమంత్రిగారికి token of patriotism క్రింద ఇచ్చారని  ఆయన చెబుతారు. ఒక కళ్యాణమండపం తీసుకొని ప్రతి రోజు కాఫీలు, టిఫిన్‌లు వంటలు

రెడీ చేసి పంపించే ఆవిడ చంద్రబాబునాయుడు పదవీకాలం చివర్లో అనగా జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోయేముందు ₹27లక్షలు ప్యాలెస్ అద్దె క్రింద లింగమనేని రమేశ్ పేరు మీద నేరుగా బ్యాంక్‌లో transaction చేసింది. లింగమనేని రమేశ్ ఎక్కడా కూడా ₹27లక్షలు నారా చంద్రబాబునాయుడుగారి భార్య అయిన నారా భువనేశ్వరిగారి దగ్గర నుంచి ఎందుకు వచ్చాయో వివరణ ఇంకా చెప్పలేదు. నాకు చెప్పనక్కరలేదు 2022, 2023 దాకా ఏరోజు కూడా కరకట్ట బంగ్లాకి సంబంధించిన అద్దెల గురించి లావాదేవీల గురించి చెప్పలేదు. నారా భువనేశ్వరిగారి దగ్గర నుంచి వచ్చిన ₹27లక్షలు కూడా ఎందుకు వచ్చాయో కూడా చెప్పలేదు. ఆవిడను అడిగితే ఎందుకు ₹27లక్షలు అంటే అద్దె అంటారు. 2శాతం షేర్‌లను అమ్మితే ₹400కోట్లు వచ్చేవాళ్లకి బఠానీలాంటి ఈ ₹27లక్షలు ఎందుకు వేశారో, ఎందుకు ఇచ్చిపుచ్చుకున్నారో వీళ్ల కుటుంబానికి లింగమనేని రమేశ్‌కి ఉన్న లావాదేవిలు ఎంటో ప్రపంచానికి చెప్పరు. ఎవరికీ చెప్పరు, తెలియదు, అర్థం కాదు.

అధ్యక్షా, ఇన్నర్ రింగ్‌రోడ్డు కథలోనుంచి అసలు కథలోకివెళ్లితే మరొక కిరాతక, జుగుప్సాకరమైన కథ వస్తుంది. నారా చంద్రబాబునాయుడు (A1), పొంగూరు నారాయణ(A2) వీళ్లిదరూ కలసి అమాయక, పేద, దళితులు, వెనుకబడ్డ కులాల వారిలో భయాన్ని, అభద్రతాభావాన్ని కలుగజేసి వారు బ్రతుకుతున్న అసైన్డ్ భూములను అప్పనంగా నొక్కేసే దయనీయమైన కథ కూడా ఇందులో మనకు కనబడుతుంది.

అధ్యక్షా, 2014లో రాష్ట్రాన్ని కిరాతకంగా ముక్కలు చేశారు. కేంద్రం రాష్ట్ర రాజధానిని ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయాన్ని అధ్యయనం చేయాలని శివరామకృష్ణన్ కమిటీని 28.03.2014వ తేదీన నియమించింది. క్షుణ్ణంగా అధ్యయనం చేసి 27.08.2014వ తేదీన రిపోర్ట్‌ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి అందజేశారు. దానిని బేఖాతరు చేస్తూ 01.09.2014న అమరావతిలో రాజధాని నిర్మాణం చేస్తామని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం మేరకు జీవో ఆర్‌టి నం.3234 ద్వారా రాజధాని ఏర్పాటుకు ఒక కమిటీని కూడా ఏర్పాటుచేశారు. ఎవరయ్యా ఆ పండితులు అని ఒకసారి చూస్తే మొదటిగా యనమల రామకృష్ణుడు ఉంటాడు. రెండవ పండితుడు పొంగూరు నారాయణ, మూడవ పండితుడు ప్రత్తిపాటి పుల్లారావు, నాలుగవ పండితుడు దేవినేని ఉమ, ఐదవ పండితుడు నారా లోకేశ్, ఆరవ పండితుడు రావెల కిషోర్‌బాబు, ఈ ఆరుగురు పండితులను రాష్ట్ర రాజధానిని ఎక్కడ నిర్మించాలి ఏమేమి చేయాలని అధ్యయనం చేసి సలహాలను ఇవ్వడానికి కమిటీని ఏర్పాటు చేశారు. తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మూడు మండల్లాలోని 25గ్రామాలలో రాజధానిని ఏర్పాటు చేయాలని 01.01.2015వ తేదిన ల్యాండ్ పూలింగ్ ద్వారా భూమిని తీసుకోవాలని ఒక జీవో జారీ చేశారు. ఆ జీవోఎంఎస్ నం.1 మళ్లీ అక్కడ నుంచి ఇంకొక కథ మొదలైంది. పై కమిటీలో పొంగూరు నారాయణ (A2) గానీ నారా లోకేశ్ (A14) తప్ప మిగతా వాళ్లందరు డమ్మీలా, బొమ్మలా, కీలుబొమ్మలా ఏమిటనేది నేను చెప్పనక్కరలేదు. క్రైమ్ నం.16/2022లోని పొంగూరు నారాయణ (A2), నారా లోకేశ్ (A14) ఇద్దరూ కలసి గ్రామాలలో

తిరుగుతూ అనధికారికంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి పూలింగ్‌కి లొంగని వారిని ప్రచారంతో భయభ్రాంతులను చేస్తూ సీఆర్‌డీఏకి పూలింగ్ ద్వారా రైతుల భూములను ఇప్పించడం వీళ్లిద్దరి బాధ్యతగా నడిచింది.

అధ్యక్షా, అసలు క్రూరమైన కథ ఇక్కడ ప్రారంభమైంది. నారా చంద్రబాబునాయుడు(A1), పొంగూరు నారాయణ (A2), నారా లోకేశ్ (A14) ముగ్గురూ కలసి కమిటీల ద్వారా దళితులు, వెనుబడిన తరగతులకు చెందిన చిన్న, సన్నకారు రైతాంగానికి చెందిన అసైన్డ్ భూములపై వారి దృష్టి పడింది. ఈ 25 గ్రామాలల్లోని అనామక కమిటీల ద్వారా పేద, దళిత, వెనుకబడిన తరగతులకు చెందిన అసైన్డ్ భూములను, వారు అనుభవిస్తున్న పోరంబోకు భూములు, గవర్నమెంట్ భూములు, ఈ భూములను ఒక్క పైసా కూడా ఇవ్వకుండా ప్రభుత్వం తీసుకుంటుందని పెద్దయెత్తున ప్రచారం చేస్తూ భయాందోళనలు సృష్టించారు. అప్పుడు పొంగూరు నారాయణ (A2) తమ వాటాదారుడైన రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బాబీ, ఆయన మనషుల ద్వారా మందడం, రాయపూడి, లింగాయపాలెం, ఉద్ధండరాయునిపాలెం, కొండమరాజుపాలెం గ్రామాలలో ఉన్న అసైన్డ్ భూముల రైతులందరిని ప్రలోభపెట్టి, భయపెట్టి, భయాందోళనలు కలుగజేసి ₹2,3,4,5 లక్షలు వాళ్ల చేతుల్లో పెట్టి అసైన్డ్‌మెంట్ పట్టాలను లాక్కొని వారితోనే ఖాళీ స్టాంప్ పేపర్ల మీద, ప్రామిసరీ నోట్ల మీద, తెల్లకాగితాల మీద వారి సంతకాలు సేకరించి un-registered GPAలు రాయించుకున్న పరిస్థితులు మనకు కనపడతాయి. ఇకపోతే పొంగూరు నారాయణ (A2), రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బాబీ, అలాగే పొంగూరు నారాయణ తమ్ముడు అయిన పొంగూరు సుబ్రహ్మణ్యం వాళ్ల మనుషులు, కుటుంబసభ్యుల పేరు మీద దళితులు, బీసీలను ప్రలోభపెట్టి తక్కువ డబ్బులు ఇచ్చి వాళ్లందరి దగ్గర 148ఎకరాల భూమిని భూములను చేజిక్కించుకున్నారు. ఆ చేజిక్కించుకునే క్రమంలో బ్రహ్మానందరెడ్డి, గుమ్మడి సురేశ్ వంటి మధ్యవర్తులు వీళ్లకు సంపూర్ణంగా సహకరిస్తారు.

అలాగే నారా చంద్రబాబునాయుడు (A1), పొంగూరు నారాయణ (A2) వీళ్లిద్దరూ కలసి అసలు కథను ఇప్పుడు మొదలెడతారు. నారాయణ విద్యాసంస్థల నుండి ₹16.50కోట్లు రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బాబీకి బ్యాంకుల ద్వారా డబ్బులు వస్తాయి. అలాగే బాబీ దగ్గర నుండి ఆయన దగ్గర పనిచేస్తున్న కొల్లి శివరాం, వెంకటేశ్, వల్లూరి శివకోటేశ్వరరావు, బొబ్బిలి దుర్గాప్రసాద్, ల్యాండ్ ఏజెంట్‌లుగా ఉన్న చెన్నం గోపి, వెలుగుబంటి రాంబాబు, వీరాంజనేయులు, ఆవుల వెంకట్రావు, కట్టా శంకర్ వాళ్లందరి బ్యాంక్ లావాదేవీలన్నీ కూడా డబ్బులు డ్రా చేసి ఈ పని అంతా కూడా పేదలు , ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములు 148ఎకరాలను వీళ్లందరూ ఈవిధంగా లాక్కున్న పరిస్థితి. ఇవన్నీ కూడా on record పరిస్థితులు. అప్పటి గుంటూరు కలెక్టరు సీఆర్‌డీఏ కమిషనర్, మున్సిపల్ రెవెన్యూ సెక్రటరీలు ఇద్దరూ కూడా పొంగూరు నారాయణ చేస్తున్న ప్రతిపాదన అంటే అసైన్డ్ లేదా ప్రభుత్వ అక్రమిత భూములను కూడా ఎవరి చేతుల్లో ఉంటే వారికి ల్యాండ్ పూలింగ్ సౌకర్యం

ఇద్దామని చెప్పి నారాయణ మాటమాటకీ వీళ్లను వత్తిడి చేస్తుంటే వాళ్లు ఒకటే చెప్పారు. ఇవన్నీ కూడా అఫిషియల్ మీటింగ్స్ ఎక్కడ కూడా రూమ్‌లో కూర్చుని మాట్లాడిన మీటింగ్‌లు కాదు.

**మ.02:20**

అధ్యక్షా, ఇవన్నీ అధికారిక సమావేశాలే. ఎక్కడో రూముల్లో కూర్చుని మాట్లాడిన మాటలు కావు. ఈ అధికారిక సమావేశాల్లో నారాయణగారి వత్తిడికి తట్టుకోలేక అప్పుడున్న సీఆర్‌డీఏ కమిషనర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ శాఖల ముఖ్య కార్యదర్శులు 9/1997 చట్టం ఒకటుందని చెప్పారు. ఎంతసేపూ డబ్బు ఒకటే కాదు. 9/1997 చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వానికి అవకాశం లేదు, మనం చేయడానికి వీలులేదని వాళ్లు చెప్పినప్పటికీ ఆయన పట్టువదలని విక్రమార్కుడిలాగా అది మీకు సంబంధం లేని విషయం, పైన బాస్‌తో నేను మాట్లాడతాను, నేను మీచేత చేయిస్తానని చెప్పాడు. ఈనాడు, ఆంధ్రజ్యోతిలలో నువ్వు బల్లకింద కూర్చుని ఉన్నావా, నువ్వేమైనా బాత్రూమ్‌లో నారాయణ దగ్గర కూర్చున్నావా అని అంటే అధికారులందరూ జడ్జిగారి దగ్గర చెప్పారని చెబుతున్నారు. ఇది ఇంతటితో ఆగలేదు. ఈ చీకటి ప్రతిపాదనని అంగీకరించకుండా అప్పటి అడ్వకేట్ జనరల్, అప్పటి లా సెక్రటరీ ఇద్దరూ జీ.ఓ.ఎం.ఎస్.నం.41 విడుదలప్పుడు వాళ్లు ఫైల్ నోటింగ్స్‌లో న్యాయపరమైన చిక్కులు వస్తాయి, ఇది చట్ట వ్యతిరేకమని రాసినప్పటికీ కూడా అవన్నీ బేఖాతరు చేస్తూ కేబినెట్ అప్రూవల్ పేరు మీద జీ.ఓ.ఎం.ఎస్.నం.41 విడుదల చేసి అక్కడి నుంచే అసలు దుర్మార్గాన్ని మొదలుపెట్టారు. అప్పటి గుంటూరు కలెక్టర్ గారు అమరావతిగా ప్రకటించిన మూడు మండలాలు మంగళగిరి, తాడేపల్లి, తాడికొండ మూడు మండలాల్లోని తహశీల్దార్లకు వారి దగ్గరున్న అసైన్డ్ ల్యాండ్స్, ప్రభుత్వ పోరంబోకు రికార్డులు నాకు పంపించండి అని కలెక్టర్ గారు ఉత్తర్వులు ఇచ్చారు. వెంటనే ఈ మూడు మండలాల తహశీల్దార్లు కలెక్టర్ గారికి అయ్యా మా మండలంలో ఏ అసైన్డ్ రికార్డు గానీ, ఏ పోరంబోకుకు సంబంధించిన రికార్డులు గానీ మాదగ్గర ఏవీ లేవు, మొత్తం వరదల్లో కొట్టుకుపోయాయని రిప్లై రాశారు. వాస్తవంగా కలెక్టరేట్‌లో 'డి' సెక్షన్‌లో రికార్డు అంతా ఉంటుంది. మండలాఫీసులో లేకపోయినా సరే కలెక్టర్ ఆఫీసు 'డి' సెక్షన్‌లో మొత్తం అసైన్డ్ రికార్డు ప్రభుత్వ పోరంబోకు రికార్డు మొత్తం ఉంటుంది గానీ దానినెవరూ చూడరు. ఎందుకంటే ఏ1, ఏ2లు చూడనివ్వరు. నారా చంద్రబాబు నాయుడుగారు, పొంగూరి నారాయణ, లోకేశ్ వీళ్లెవరూ అధికారులని ఆ రికార్డులు చూడనివ్వకుండా వెంటనే ఉత్తర్వులు ఇచ్చారు.

అసైన్డ్ భూములు, నిషేధిత భూములు, నిషేధం లేని భూములు ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్నవి మీకు కనబడితే పూలింగ్ కింద ఆ భూములు తీసుకుని వాళ్లకు ప్లాట్లు ఇవ్వమని ఉత్తర్వులు ఇచ్చారు. వీళ్లందర్నీ శివాయ్‌జమేదార్ల కింద ట్రీట్ చేసి వాళ్లందరికీ జీ.ఓ.ఎం.ఎస్.నం.41 ప్రకారం పూలింగ్ ద్వారా వారికి ప్లాట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వమని పైనుంచి ఆదేశాలిచ్చారు. ఈ అమానవీయమైన, చట్టవ్యతిరేక చర్య ద్వారా దళితులు, బీసీల, భూమిని అప్పనంగా కొట్టేసింది ఎంతో తెలుసా? రాజధాని సీడ్ కేపిటల్‌కి ఆనుకుని సరిహద్దుల చుట్టుప్రక్కల 76,330 చదరపు గజాలు

పొంగూరు నారాయణ, ఆయన కుటుంబ సభ్యులు పొందారు. కుటుంబ సభ్యులకి ఇస్తే అతనికి సంబంధం ఏంటని అంటే సీడ్ కేపిటల్‌లో వచ్చిన ప్లాట్లు ఒక్కొక్క ప్లాటు 25,000 గజాలు, 9000 గజాలు, 8000 గజాలు, 6000 గజాలు ఈ విధంగా అన్నీ పెద్దపెద్ద ప్లాట్లు చేశారు. దీనికి సంబంధించి కౌలు కూడా ఇచ్చారు. కౌలు కింద ₹1,92,11,482 వాళ్ల కుటుంబ సభ్యులకు ముడితే అందులో ₹25లక్షలు నారాయణ మెడికల్ కాలేజీ అకౌంట్‌కి కౌలు డబ్బులు పడిన మరుసటిరోజే పడతాయి. వెంటనే మిగతా డబ్బులన్నీ క్యాష్ డ్రా చేసి పట్టుకుపోతారు. ఇదీ ఈ అసైన్డ్ భూముల భాగోతం. అంటే చట్ట వ్యతిరేకంగా 1977 అసైన్డ్ భూముల చట్టంలో ఉన్న 9వ క్లాజు ప్రకారం దళితులకు, వెనుకబడిన కులాలకు భూములు ప్రభుత్వం పంచిపెడితే అది అన్యాక్రాంతమైతే మొదటిసారిగా ఆ భూమి ఎవరి అన్యాక్రాంతమైతే, ఎవరైతే అనర్హుడు, డబ్బులున్నవాడు, అగ్రవర్ణాల వ్యక్తి ఆ భూమిని ఆక్రమించుకుని ఉంటే ఆయనని తొలగించి మొదటి విడత కింద పట్టా పొందిన దళితుడు గానీ, ఆ పట్టాదారుడి వారసులకు గానీ ముందుగా ఒకసారి అప్పజెప్పాలి. రెండోసారి కూడా అన్యాక్రాంతమైతే 2008లో జరిగిన చట్టం మార్పు ద్వారా ప్రభుత్వమే తీసుకుని, దానిని ప్రభుత్వ అవసరాలకు వాడుకోవచ్చని చట్టం చెబుతున్నది.

(ప్యానల్ చైర్మన్ డా.మోపురుగుండు తిప్పేస్వామి అధ్యక్షస్థానం వహించారు)

శాసనాలు చేసేవారు, చట్టాలను కాపాడవలసిన వారు, పేదలు, దళితులు, గిరిజనుల హక్కులను కాపాడవలసిన పాలకులే దళితులను, గిరిజనులను, పేదలను, వెనుకబడిన కులాలవారిని ఈవిధంగా దోచుకు తింటుంటే ప్రజాస్వామ్యాన్ని వీరందరూ 2014 నుంచి 2019 దాకా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడకు తీసుకువెళ్లారు? ప్రభుత్వంలో ఉన్న పెద్దలందరూ కలిసి పేదల పీకలు కొయ్యడం గాక ఇంకేముంటుంది? నిష్కర్షగా, నిర్దయగా దళిత, గిరిజన, బలహీనవర్గాల, భూమిలేని నిరుపేదల పీక కొయ్యడం తప్ప అప్పుడు అధికారంలో కూరున్న వీళ్లందర్నీ కేసు పెట్టి బొక్కలో వేయడం తప్ప ఏమి చేయాలి? ఈ ప్రభుత్వానిది తక్షణ కర్తవ్యమేమిటి? ఇంతకు మించి వేరే ఏమైనా ఉందా? శిక్షించాలా, అక్కరలేదా అనేది మీద్వారా సభని, సమాజాన్ని అడుగుతున్నాను. ఇవాళ మాకేమి సంబంధం, ఇది కలెక్టివ్ డెసిషన్, ఇది కేబినెట్ నిర్ణయం అని చిలకపలుకులు పలికే చంద్రబాబునాయుడు గారిని ప్రశ్నిస్తున్నాను. కేబినెట్‌లో ఏరోజైనా నేను, పొంగూరు నారాయణ, హెరిటేజ్ కంపెనీ భూములు కొనుక్కుంటున్నామని ఎప్పుడైనా చంద్రబాబు నాయుడుగారు చెప్పారా? కేబినెట్ మీటింగ్ మినిట్స్‌లో ఎప్పుడైనా రాశారా? రాయలేదు కదా! అది రాయకుండా వారు చేసే దోపిడీకి, దుర్మార్గాలకు కేబినెట్‌ని అడ్డం పెట్టుకుని తప్పుడు పనులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తప్పకుండా వారికి తగిన శిక్ష భగవంతుడు, న్యాయస్థానాలు తొందరలోనే వేస్తాయని మనస్ఫూర్తిగా విశ్వసిస్తూ నాకు ఈ అవకాశం కల్పించిన స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ (SRI VASANTHA VENKATA KRISHNAPRASAD) (మైలవరం):** అధ్యక్షా, ఇన్నర్ రింగ్ రోడ్డు అంశంపై మాట్లాడడానికి నాకంటే ముందు నాని అన్నకు

అవకాశమిచ్చారు. ఈ అంశంపై ఆయన మాట్లాడిన తర్వాత నేను మాట్లాడితే వేటకూర తిన్న తర్వాత తోటకూర తిన్న విధంగా ఏమి మాట్లాడాలో అర్థం కాని పరిస్థితి ఉంది. ఆనాడు సీఆర్డీఏ ఇన్నర్ రింగ్ రోడ్డు మొత్తం పొడవు ఒక దశలో 94 కిలోమీటర్లని, మరో దశలో 97 కిలోమీటర్లని చివరకు 106కిలోమీటర్లుగా చూపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ సమయంలో స్వర్గీయ రోశయ్యగారు మాట్లాడుతూ రింగు రోడ్డంటే వేలికి పెట్టుకునే రింగు మాదిరిగా గుండ్రంగా ఉండదని, స్థానిక భౌగోళిక పరిసిత్థులను బట్టి కొండలు, గుట్టలు, చెరువులు, జనావాసాలు ఉండవచ్చని, రహదారి నిర్మాణానికి అనుగుణంగా అలైన్‌మెంట్‌ను మార్చడం జరుగుతుందని చెప్పారు. దీనిని గత ప్రభుత్వం వేరే విధంగా అన్వయించుకుని వారు ఎక్కడైతే భూములను కొన్నారో ఆ భూములకు సమీపంగా వెళ్లే విధంగా ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చారు. ఎక్కడైతే లింగమనేని ఎస్టేట్స్ సంస్థ, ఆర్.కె.సంస్థ, లోకేశ్ భూములను కొనుగోలు చేశారో వాటి ప్రక్క నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్లడం దేశ చరిత్రలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే చూస్తున్నాం. ఈ ప్రతిపాదన పెట్టకముందు ఆ ప్రాంతంలో ఎకరం భూమి రేటు ఆరేడు లక్షల రూపాయలు కూడా లేదు. ఈ సభలో అనేక మంది ప్రముఖులు, రియల్ ఎస్టేట్ వ్యాపారంపై అవగాహన కలిగన సభ్యులున్నారు. వీరిలో ఏ ఒక్క సభ్యునికీ ఈ ప్రాంతంలో ఒక్క ఎకరం భూమి కూడా లేదు. ఏనాడైతే ఈ ప్రాంతంలో రాజధాని నగరం, ఇన్నర్ రింగ్ రోడ్డు రాబోతున్నాయని ప్రకటించారో కేవలం లింగమనేని ఎస్టేట్స్ సంస్థకు చెందిన కంపెనీల పేరు మీదనే 355 ఎకరాలకు పైగా భూమిని కొనుగోలు చేశారు. వారి బినామీల పేరుమీద ఎన్ని వందల ఎకరాల భూమిని కొన్నారో ఎవరికీ తెలియదు.

**మ.02:30**

అధ్యక్షా, అప్పుడు అక్కడ ఎకరం కేవలం ఆరు లేదా ఏడు లక్షలు ఉండేది. ఎకరం ఆరేడు లక్షలు ఉన్నప్పుడు రింగ్ రోడ్డు వచ్చే విషయం తెలియని స్థానికులను, పేదలను మోసం చేసి భూములు కొన్నారు. సరే, మేము మాత్రమే కొంటే ఎలా అని వారితోపాటు సమానంగా హెరిటేజ్ సంస్థ చేత కంతేరు వద్ద సుమారు 15ఎకరాలు భూములు కొనిపించారు. హెరిటేజ్ సంస్థకు వందలాది ఎకరాలు వివిధ ప్రాంతాల్లో ఉండచ్చు. వారు కొనడంలో తప్పులేదు. వారు ప్రధాన రహదారిలో కొనచ్చు. కానీ, ఎక్కడో ఏడు కిలోమీటర్ల లోపల కంతేరు దగ్గర భూములు కొనడమేమిటి, అక్కడకు ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్లడమేమిటని మనం ఆలోచించాలి. కొన్ని పచ్చ పత్రికలు, కుల గురువులు వాదనలు చేస్తున్నారు. భూమి కొనకుండా, ప్రభుత్వం నుండి ఖర్చుపెట్టకుండా రైతులు ఇచ్చినదానిపై అసలు ఈ కేసు ఏమిటి? దీనివల్ల వచ్చిన నష్టమేమిటి అని వాదిస్తున్నారు. అసలు కీలకమంతా ఇక్కడే ఉన్నది. ఏడెనిమిది లక్షలు కూడా విలువ చేయని భూములు కొనడం, ఆ భూములు కొన్న ప్రాంతంలోనే ఇన్నర్ రింగ్ రోడ్డు రావడం జరిగింది. వారి ఆఫీసుల్లో పెద్ద పెద్ద మ్యాపులు, ఇన్నర్ రింగ్ రోడ్డు ప్లాన్లు పెట్టుకుని వారు కొన్న భూములను ఆ రోజే కోట్ల రూపాయలకు అమ్మారు. లింగమనేని ఎస్టేట్స్, వల్లభ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్

అనే సంస్థకి 56ఎకరాల భూమిని రిజిస్టర్ చేయడమైంది. కొన్నది రూపాయి, అమ్మింది బోలెడు కోట్లు. ఈవిధంగా ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారు.

అధ్యక్షా, ఇంతకుముందు నాని అన్న మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దలు తాము ఉన్న గెస్ట్ హౌస్‌ని జాతి ప్రయోజనాల కోసం ఇచ్చారని చెప్పారు. ఒక సందర్భంలో ఆనాటి ముఖ్యమంత్రి ఈనాటి ప్రతిపక్షనేత స్వయంగా ఆ భూమి ప్రభుత్వపరమైందని శాసనసభలో చెప్పారు. ముఖ్యమంత్రి పదవి నుండి దిగిపోయాక, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే ₹27లక్షలు అద్దె కట్టారు. అసలేం జరిగింది. ఎందుకు ఆ గెస్ట్‌హౌస్ ప్రభుత్వానికి వెళ్లిందని చెప్పారు? తరవాత అద్దె చెల్లించడం వెనక మర్మమేమిటి? ఏమీ తెలియదని చెప్పే లోకేశ్‌గారు ఆ సంస్థ ప్రతినిధిగా రెజల్యూషన్ పాస్ చేసి కంతేరు దగ్గర భూములు కొనడానికి సంతకం పెట్టారు. అమ్మినది మాత్రం లింగమనేని సంస్థ. ఒక పక్క నారాయణ. మరో పక్క అప్పటి ముఖ్యమంత్రిగారే రహస్యంగా ఉంచవలసిన సమాచారాన్ని వాళ్ల అనుయాయులకు చెప్పి వ్యవస్థలను మేనేజ్‌చేసి పేదల భూములు కొట్టేసి, పెద్దపెద్ద సంస్థలు వస్తున్నాయని మభ్యపెట్టి కోట్ల రూపాయలకు తిరిగి విక్రయించారు. రామకృష్ణ హౌసింగ్‌సంస్థ జాతీయ రహదారి పక్కన అపార్ట్‌మెంట్స్ కట్టారు. హైదరాబాదులో ప్రముఖ ప్రాంతాలలో కూడా లేని రేట్లు ఇక్కడ చ.అ. ₹5,000 నుండి ₹7,000లకు అమ్మేట్లుగా వ్యవస్థలను మేనేజ్‌చేసి అలైన్‌మెంట్స్‌లో మార్పు చేసి ప్రజలను మభ్యపెట్టి దేశవిదేశాలలో వేలమందికి అమ్మారు. పేదప్రజలను మోసం చేశారు. వీరు జైళ్లకి వెళ్లేటప్పుడు మాత్రం అమాయకంగా మాకేమీ తెలియదు, పనులు మొదలుపెట్టలేదు, ఒక్క ఎకరం భూమిని కూడా మేము తీసుకోలేదు, కోటి రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదని చెప్పే మాటలు నయవంచన అని నేను మనవిచేస్తున్నాను. దీనిమీద 2022, మార్చి మంగళగిరి శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి గారు సి.ఐ.డి.కి ఫిర్యాదు చేయడం, వారు విచారణ మొదలుపెట్టి కొంత ముందుకు వెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఎన్నో అవకతవకలలో స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్‌నెట్, మూడోది ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారం. ఈ రకంగా రాజధాని చుట్టూ అలముకొని ఇన్ని అక్రమాలు జరిగాయి. వీటిపై విచారణ చేయాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా నేను ఒక కథ చెప్పదల్చుకున్నాను. The raise of Ottoman Empire. ప్రపంచంలో ఎంతోమంది శక్తివంతమైన నాయకులు వచ్చారు, చరిత్రగతిని మార్చారని ఆర్థికశాఖ మంత్రిగారు ఇంతకుముందు చెప్పారు. అలాగే, చరిత్రలో 1420లో Ottoman సామ్రాజ్యానికి మహమ్మద్-II అనేరాజు రాజ్యాధికారం చేపట్టాడు. వెంటనే పక్కనున్న 2,500 సంవత్సరాల సుదీర్ఘచరిత్ర గల రోమన్ సామ్రాజ్యంపైకి యుద్ధానికి బయలుదేరాడు. అతని మంత్రులు, పెద్దలు చాలామంది అమ్మో, మన స్థాయికి అంత సాహసం చేయవద్దు, చేస్తే ఇబ్బంది పడతామని అన్నారు. 25సంవత్సరాల వయసులో ఆనాటి Ottoman రాజు వారి మాట కాదని పక్కనున్న రోమన్ సామ్రాజ్యంపైకి దండయాత్ర చేసి ప్రపంచ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కేవలం 45 రోజుల యుద్ధం చేసి గెలిచాడు. ఆ యుద్ధంలో 21వ రోజు ఫిరంగి వెనక్కిపేలి తీవ్రంగా గాయపడ్డప్పుడు సన్నిహితులు ఇక యుద్ధం వద్దు,

మనం ఇబ్బంది పడతాము, నీవు నీ ప్రాణం మీదకి తెచ్చుకున్నావని అన్నారు. అయినా, అతని అకుంఠిత దీక్ష, పట్టుదల వల్ల రెండు రోజుల్లో కోలుకుని యుద్ధం పునఃప్రారంభించి రోమన్ సామ్రాజ్యాన్ని కైవశం చేసుకున్నాడు. ఈ దేశంలో ఈ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి గారు అప్పటి కేంద్రప్రభుత్వంపై, సోనియాగాంధీగారిపై తిరుగుబాటు చేస్తుంటే వారి సన్నిహితులు బలమైన నేతతో గొడవ ఎందుకు అని చెప్పారు. అలాగే, మన రాష్ట్రంలో పత్రికలను వెన్నుదన్నుగా పెట్టుకుని, 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకున్న నాయకులతో ఎదురువెళితే ఇబ్బందిపడతాము, అక్కడ రాజగురువులు ఉన్నారు, విషపు రాతలు రాసేవారున్నారు అని చెప్పారు. అయినా వీటిని నేను లెక్క చేయను అంటూ దిల్లీ కోటను ఢీకొట్టిన జగన్మోహన్‌రెడ్డిగారి మీద ఏ-14గా ఉన్న లోకేశ్ "జగన్మోహన్‌రెడ్డికి నేను భయం అంటే ఏమిటో చూపిస్తానని" చెబుతున్నారు. దిల్లీ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన జగన్మోహన్‌రెడ్డిగారెక్కడ, ఆయన పెట్టిన 174మంది సైనికుల్లో ఆర్.కె. గారి చేతుల్లో ఓడిపోయిన లోకేశ్ ఎక్కడ అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారు కళ్లు తెరవనంతవరకూ ఆయన కాకమ్మ కబుర్లు చెప్పారు. ఇప్పుడు మొత్తం పాదయాత్ర ఆగిపోయింది. తండ్రి జైల్లో కూర్చున్న తరవాత ఈయన వెళ్లి దిల్లీలో కూర్చుని కబుర్లు చెబుతున్నారు. ఈ రెండు పోలికలు అటు రాజవంశంలో, ఇటు ప్రజాస్వామ్యంలో మనకి చరిత్రను పరిచయం చేస్తాయి. ప్రపంచ చరిత్రలో ఆనాడు మహమ్మద్-II ఏర్పరచిన Ottoman సామ్రాజ్యం 450 సంవత్సరాలపాటు దిగ్విజయంగా కొనసాగింది. ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డిగారు స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజల కోసం పెట్టిన పథకాలతో నిత్యనూతనంగా విలసిల్లుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. జగనన్న అమ్మఒడి, ఆసరా, చేయూత, రైతు భరోసా వంటి పథకాల అమలులో ఇంకా ఎవరైనా మిగిలిపోయారా, వారికి నేను అండగా ఉండాలని వారికోసం పరితపించే వ్యక్తి మన ముఖ్యమంత్రిగారు. గత ప్రభుత్వంలో మా వాళ్లు రాజధానిలో భూములు కొన్నారా, లేదా, మన జేబులు నిండాయా, కడుపులు నిండాయా అని చూసుకునేవారు. ఈ వ్యత్యాసాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. పేదల పక్షపాతికే అంతిమంగా ప్రజలు పట్టం కడతారు. ప్రతి ఒక్కరికీ ఒక కాలం ఉంటుంది. వ్యవస్థలను, కోర్టులను ఎంతకాలం మేనేజ్ చేసినా ఇప్పుడు రాజమండ్రి జైలులో కూర్చోవలసి వచ్చింది. వారికి కలసివచ్చే కాలం పోయింది. ఏదేమైనా జగన్మోహన్‌రెడ్డి గారు నమ్మినది ఒకటే. భగవంతుని ఆశీర్వాదంతో పరిపాలన చేస్తామని చెప్పారు, అదే కొనసాగుతుంది. తప్పు చేసినవారు తప్పకుండా ఈ వ్యవస్థలో దోషులుగా నిలబడాల్సిందే. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**మ.02:40**

**CHAIRMAN**: Reply by the Minister for Revenue.

**శ్రీ ధర్మాన ప్రసాదరావు (SRI DHARMANA PRASADARAO):** అధ్యక్షా, Land related issues నేను ప్రస్తావిస్తాను. Alignment, Municipal Administrationకు సంబంధించినది కాబట్టి సంబంధిత మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్‌గారు సభకు వివరిస్తారు. ఇద్దరం కలిసి రిప్లై ఇస్తున్నాం.

అధ్యక్షా, భారత రాజ్యాంగంలోని under Article 164 of the Constitution of India ''Ministers are appointed by the Governor on the advice of the Chief Minister. A Minister cannot enter his office without taking Oath of Office and Secrecy administered by the Governor. Every Minister takes Oath of Office that he will do right to all manner of people in accordance with the Constitution and the law, without fear or favour or ill-will. Every Minister would also take oath of secrecy in the name of God that he will not directly or indirectly communicate or reveal to any person or persons any matter which was brought to his consideration or is known to him as a Minister''.

అధ్యక్షా, ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు ఒక మంత్రి ఇలాంటి ప్రమాణం తీసుకుని పాలనలోకి వస్తాడు. అది ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే ముఖ్యమైన కారణం కూడా ఉంది. నేను సంబంధిత అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు చాలా ఆశ్చర్యమేసింది. ఇంత అడ్డగోలుగా వ్యవహారాలు చేస్తారా అనిపించింది. లోతుగా పరిశీలించినప్పుడు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. ఈ సభలోనే నేను మెంబర్‌గా ఉన్న రోజుల్లో సీఆర్‌డీఏ గురించి చర్చ జరిగింది. చర్చలో పాల్గొనే అవకాశం నాకు కూడా ఇచ్చారు. ఆ సందర్భంగా నేను చాలా డీటైల్డ్‌గా మాట్లాడాను. అన్ని విషయాలను అందులో కవర్ చేశాను. ఇప్పుడు మళ్లీ ప్రభుత్వంలో ఉన్న వ్యక్తిగా, మరికొంత రికార్డ్ స్టడీ చేసే అవకాశం కూడా వచ్చింది.

అధ్యక్షా, కేపిటల్ నిర్ధారణ విషయంలో గత ప్రభుత్వం ఏనాడూ పద్ధతిగా వ్యవహరించలేదు. మొదట్లోనే తప్పు జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలోనే పదేళ్లు ఉండే అవకాశం ఉండింది. అక్కడ ఉండకుండా మూటాముల్లె సర్దుకుని వచ్చారు. దురాలోచనతో గత ప్రభుత్వం ఒక ఎక్స్‌పెరిమెంట్ హైదరాబాదులో చేసింది. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉండే భూములను ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి తద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇస్తున్నామనే సమాచారాన్ని సంపన్నులకిచ్చి వాళ్ల ద్వారా ప్రయోజనం పొందే ఆలోచనతో ప్రణాళికను గత పాలకులు అమలుపరిచారు. అలా చేయడం వల్ల సంపదంతా కొంత మంది చేతుల్లోకి పోయింది. సీక్రెసీని విడుదల చేయడం వల్లే నష్టం వాటిల్లింది. ఎప్పుడైతే తెలంగాణ రాష్ట్రంలో corruption activityలో ఆనాటి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడుగారు దొరికారో అక్కడ నుంచి మూటాముల్లె సర్దుకుని ఇక్కడకు వచ్చారు. వచ్చీరాగానే ఇక్కడ కూడా పెద్ద ప్రణాళికను రూపొందించుకుని అమలుచేశారు. అంతా స్టడీ చేసినప్పుడు నాకు చాలా ఆశ్చర్యమేసింది. మొట్టమొదట్లోనే తప్పిదాలు చేశారు.

అధ్యక్షా, కేపిటల్ నిర్ధారణ విషయంలో కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం చేసిన తరవాత ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటుచేసింది. ఆ కమిటీ ప్రభుత్వానికి సూచనలు, సలహాలిస్తుంది. గొప్ప వాళ్లు, మేధావులతో ఏర్పాటుచేసిన కమిటీగా మనం చెప్పుకోవాలి.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

అందులో కంట్రీ ప్లానింగ్ అధికారులు కూడా సభ్యులుగా ఉంటారు. కేసీ శివరామకృష్ణన్ గారి అధ్యక్షతన ఎక్స్‌పర్ట్ కమిటీని రాజధాని నిర్ధారణ కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఆ కమిటీ రిపోర్టు ఇచ్చింది కానీ ఆ రిపోర్ట్‌ను గత ప్రభుత్వం పక్కన పెట్టింది. Manipulationకు వీలుండదనే భావనతో ఆ రిపోర్టు ఇంప్లిమెంటేషన్‌ను పక్కనబెట్టి ఇందాక సభ్యులు చెప్పినట్లుగా వేరే కమిటీని వాళ్లకు అనుకూలంగా రిపోర్టు ఇచ్చేట్టుగా ఏర్పాటుచేశారు. ఆ కమిటీకి ఆనాటి మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రిగా పనిచేసిన నారాయణ గారిని అధ్యక్షుడిగా ఉంచారు. ఆ కమిటీ ఇచ్చే రిపోర్టును అమలుచేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేసి పని ప్రారంభించారు. సెలక్షన్ కూడా తప్పిదమే. శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌కు వ్యతిరేకంగా నారాయణగారి కమిటీ ఏర్పాటైనది. అయినా వాళ్లు అనుకున్నదే జరగాలనే ఉద్దేశంతో ప్రణాళికను అమలుపరిచారు. గేమ్‌ప్లాన్ ప్రకారం మొదలు పెట్టారు. అప్పటి నుంచి అధికారం పోయేవరకు తప్పులు చేసుకుంటూ సాగారు. నేను గతంలో కూడా చాలా డీటైల్డ్‌గా సభలో మాట్లాడాను. ల్యాండ్ పూలింగ్‌కు చట్టంలోనే ఒక అవకాశం ఉంది. Act No.30 of 2013లో ఆనాడు వాళ్లెందుకు డీవియేట్ అయ్యారో అర్థం కాని విషయం. ఆనాడు Act No.30 of 2013లో చెప్పినట్లు చేసినట్లైతే రియల్‌గా ఉండే రైతులకు చెందాల్సింది చెందుతుంది, మిగతాది ప్రభుత్వానికి వెళ్తుంది కనుక Act No.30 of 2013ను ప్రక్కన పెట్టారు. సభ ద్వారా పౌరులందరికీ ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇవన్నీ కొన్ని సందర్భాల్లో దర్యాప్తు సంస్థలు రుజువు చేయలేకపోవచ్చు, ఎక్కడో టెక్నికాలిటీస్ పట్టుకున్న కారణంగా కొన్ని కేసులు నిలబడకపోవచ్చు. కానీ నైతికంగా ఒక ప్రభుత్వం అలా చేయొచ్చా? అంత అధర్మంగా వ్యవహరించవచ్చా? బాధ్యత లేకుండా స్వార్థంతో పనిచేయొచ్చా? పరిశీలిస్తే ఆశ్చర్యం కల్గుతుంది. వంద సంవత్సరాల క్రితం బ్రిటీషర్స్ కాలంలో దేశంలో ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ అమలులో ఉండేది. దాని వల్ల రైతులకు అన్యాయం జరుగుతోందని దేశవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు నడిచాయి, దేశంలోనే పెద్ద ఘర్షణ జరిగిన తరవాత, అనేక కోణాల్లో స్టడీ చేసిన తరవాత పార్లమెంట్ తెచ్చిన ప్రిన్సిపల్ యాక్ట్ నం.30 ఆఫ్ 2013. అన్ని రాజకీయ పార్టీలు కోరిన తరవాత పాత చట్టాన్ని తొలగించి చేసి 2013లో కొత్త చట్టం తెచ్చారు. యాక్ట్‌లో చాలా సిస్టమేటిక్‌గా కావల్సినవి నెగోషియేట్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. యాక్ట్‌లోని నెగోషియేషన్ ఛాప్టర్‌లోనే ప్రొవిజన్ ఉంది. చివరకు ఆ చట్టాన్ని ప్రక్కన పెట్టి దందా ప్రారంభించారు. Main role was played by the then Minister, Sri P. Narayana in Land Pooling Scheme for Capital. అతనితో ప్రారంభించారు. Every decision of locating Capital in Thulluru, Tadepalli and Mangalagiri Mandals was violative of the A.P. State Re-Organization Act and the recommendations of the Expert Committee appointed by the Government of India headed by Sri K.C. Sivaramakrishnan.

అధ్యక్షా, నేను ఇప్పుడే చెప్పాను. ఎక్స్‌పర్ట్ కమిటీ ఇచ్చిన సిఫార్సుల్లో అసలు ఈ ప్రాంతమే లేదు, ఈ ప్రాంతం వద్దని చెప్పారు, అనువుగా లేదనే విషయాన్ని స్పష్టంగా నివేదికలో చెప్పారు. భూమి లేదని

కూడా చెప్పారు. చివరకు వాళ్లను కూడా అవమానించారు. చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైనది శివరామకృష్ణన్ కమిటీ. శివరామకృష్ణన్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వానికి సరైన ఉద్దేశం లేదు, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఆలోచించేట్టుగా ప్రభుత్వం లేదని గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అంతగా వారిని గత ప్రభుత్వం అవమానించింది.

అధ్యక్షా, ఆ తరవాత గేమ్‌ప్లాన్‌లో భాగంగా అసలు కేపిటల్ ఎక్కడ పెడతామనే విషయాన్ని ఆనాడు గోప్యంగా ఉంచారు. వాళ్ల మనస్సులో ఒకటి పెట్టుకుని మిగతా వాళ్లను అటూ, ఇటూ డైవర్ట్ చేశారు. అక్కడ కేపిటల్ ఏర్పాటు అవుతుందని, మరోచోట కేపిటల్ ఏర్పాటు జరుగుతుందనే విధంగా అపోహలు సృష్టించారు. మరికొంత మంది రాయలసీమ ప్రాంతంలో కేపిటల్ నిర్మాణం జరుగుతుందనే విధంగా ప్రజల్లో అయోమయం క్రియేట్ చేశారు. కానీ పాలకులు మాత్రం ఈ ప్రాంతాన్నే నిర్ధారించుకున్నారు. ఇప్పుడే సభ్యులు చెప్పినట్లుగా ఈ ప్రాంతాన్ని కేపిటల్‌గా ఫిక్స్ చేసుకున్నారు కనుక అప్పుడే భూములు కొనడం ప్రారంభించారు. జిరాయితీ భూములను కూడా కొన్నారు. ఇందాక సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్‌గారు, పేర్ని నానిగారు చెప్పినది అక్షరాల నిజం. ఆనాడు భూములు అతి చౌకగా కొనేశారు. ముందు కొన్న భూములు జిరాయితీ భూములు. జిరాయితీ భూములను కొన్న తరవాత మొదటిగా జి.ఓ.నం.1 విడుదల చేశారు. జి.ఓ.నం.1లో చెప్పినదేమిటంటే, ఏ భూమికి ఎంత ఇవ్వాలి అనే విషయంలో ఒక టేబుల్‌ను తయారుచేశారు. దాంట్లో జిరాయితీ భూములు, అసైన్డ్ భూములు అని పేరు పెట్టారు. ఆయా భూములన్నింటిలో రకరకాల కేటగిరీలున్నాయి. 1954కు ముందు వచ్చినవి POT Act పరిధిలోకి రావు. 1977లో ఒక యాక్ట్‌ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీసుకురావడం జరిగింది. అది చాలా పవర్‌ఫుల్ చట్టం. అసైన్డ్ చేయబడ్డవారి హక్కులను రక్షించే విధంగా తయారైన పవర్‌ఫుల్ చట్టం.

**మ.02:50**

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో అమలుచేయబడుతున్న ఈ చట్టం దేశంలోనే ఒక గొప్ప చట్టం. ఆ భూమిని ఎవరికి బదిలీ చేసినా అసైనీకి ఆ భూమి తిరిగి వస్తుంది. జిరాయితీ భూములకు ఈ రేట్లు ఇవ్వవచ్చని ఒక టేబుల్ పెట్టారు. 1954కు ముందు చేసే భూములకు ఒక రేటు ఇవ్వవచ్చని పెట్టారు. నివాస ప్రాంతాలకు ఒక రేటు, కమర్షియల్ ప్రాంతాలకు మరో రేటును ఒక టేబుల్‌లో చూపించారు. అసైన్డ్ అనే కాలమ్‌లో మొదట ఖాళీగా పెట్టారు. ఇది ఎంత అన్యాయమో చూడండి. ఈ జీవో 01.01.2015న వచ్చింది. 1954తర్వాత పీఓటీలోకి వచ్చిన భూములన్నీ అలానే ఉంచి అసైన్డ్ చేసిన భూములకు ప్రభుత్వం ఏమీ ఇవ్వదని వారిని భయపెట్టడం ప్రారంభించారు. అమాయకమైన రైతులకు ఏమీ రాదనే ప్రచారం బాగా ఈ మూడు మండలాల్లో చేసి అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయడం మొదలుపెట్టారు. అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదని ప్రతి పౌరుడికి తెలుసు. 1977నుంచి నేటివరకు గత 50సంవత్సరాల క్రితం జరిగిన చట్టం గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు.

రిజిస్ట్రేషన్ ఆఫీసులో బెదిరించి సబ్‌రిజిస్ట్రార్ చేత ఆ భూములను రిజిస్ట్రేషన్ చేయించారు. నాకు ఈ విషయం ఎలా తెలుసంటే 161 Cr.p.c స్టేట్‌మెంట్‌లో నేను వాటిని చూశాను. ఆవిధంగా బెదిరించి రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత రెజెక్ట్ చేయడం అంటే వీరికి అయిపోయినట్లుగా ఒక సాక్ష్యాన్ని సృష్టించారు. యాన్యుటీ అసైనీకి వచ్చినా మళ్లీ వారికి ఇచ్చే విధంగా, వారికి ప్రతి సంవత్సరం ఎకరానికి ₹50వేల చొప్పున వచ్చే one time benefit మొత్తం కూడా వీరికి ఇచ్చే విధంగా వ్రాసుకున్నారు. ఆ భూములను కొనడానికి డబ్బు ఎక్కడ నుంచి వచ్చిందని investigation చేస్తే నారాయణగారి సంస్థల నుంచి different వ్యక్తులకు వచ్చిందని తేలింది. మళ్లీ డబ్బు వచ్చినపుడు డైరెక్టుగా నారాయణ గారి సంస్థలకు వెళ్లింది. ఇంత దోపిడీ, ఇంత అన్యాయం ఆనాడు జరిగింది.

అధ్యక్షా, ఈవిధంగా చేయడం కోసం జీవో నం.1 పర్మిట్ చేయదు. దానికోసం ఒక సంవత్సరం తర్వాత జీవో నం.41విడుదల చేశారు. ఈ జీవోను సంవత్సరం తర్వాత ఎందుకు తేవలసి వచ్చింది? కేపిటల్ రీజియన్ కోసం ఒక నిర్ణయం తీసుకుంటే ముందుగానే ఆ జీవోను తీసుకురావాలి కదా! అసైనీలను భయపెట్టి చట్టరహితంగా వారిని గ్రిప్‌లోకి పెట్టుకోవడానికి ఒక సంవత్సరం ఆపి వారికి అపోహలన్నీ కలిగించి సంవత్సరం తర్వాత ఈ జీవో నం.41 ఇచ్చారు. జీవో నం.1ను సీఆర్డీఏ ఇవ్వవచ్చు కానీ purely రెవెన్యూశాఖకు సంబంధించిన జీవో నం.41 మునిసిపలు పరిపాలన శాఖ ద్వారా ఇచ్చారు. ఆనాడు సీఆర్డీఏ అధికారులు, సెక్రటరీలు, న్యాయశాఖాధికారులు, అడ్వకేట్ జనరల్ మొదలైన వారంతా ఇతరుల భూములను దొంగ వ్యక్తుల పేర్లపై మార్చే కార్యక్రమం సాధ్యం కాదని వ్యతిరేకించారు. వారంతా వ్యతిరేకించినా చేశారు. Important core area అయిన ఈ మూడు మండలాల్లో వారు అనుకున్న వారి పేర్లను తేవాలంటే అసైన్డ్ భూముల రికార్డులన్నీ మాయం చేసి సంబంధిత తహశీల్దారులతో అసైన్డ్ భూముల రికార్డు లేదని వ్రాయించారు. ఆ భూములు ప్రస్తుతం ఎవరు కలిగివున్నారో వారందరికీ హక్కు కల్పిద్దామని జిల్లా కలెక్టరు మిగిలిన అధికారులతో వ్రాయించారు. రాష్ట్రంలో ఉన్న వీళ్ల మనుషులందరినీ తీసుకువచ్చి వారితో రిజిస్ట్రేషన్లన్నీ చేయించారు.

అధ్యక్షా, రిజిస్ట్రేషన్ చేసిన సమయంలో నారాయణ సంస్థల నుంచి వచ్చిన డబ్బును కొంతమంది బ్రోకర్ల ద్వారా వీరికి అందించి వారి పేర్లను దీనిలోకి తెచ్చి వీరికి భూమి ఇచ్చే విధంగా చేసి ఆ భూమిని రిజిస్టర్ చేసి రిజిస్ట్రార్ వద్ద రెజెక్ట్ చేయించి వారిని తెలుగుదేశం నాయకులతో బెదిరించి వారంతా భూమిని అమ్మినట్లుగా వ్రాయించుకున్నారు. ఎన్నో అబద్ధాలు, ఘోరాలు చేసి అసైన్డ్ భూమిని వారు అనుకున్న వారి పేర్లమీద మార్పించారు. వారి లెక్క ప్రకారం ప్లాటు ఇస్తే ప్లాటు, యాన్యుటీ ఇస్తే ఆ డబ్బును కూడా వీరికే చెల్లించే విధంగా వారు చేసుకున్నారు.

అధ్యక్షా, పీఓటీ యాక్టుకు వ్యతిరేకంగా ఇవ్వకూడదని జీవోను మునిసిపలు పరిపాలన శాఖ ఇచ్చింది. ఎవరూ పీఓటీ చట్టాన్ని ఉల్లంఘించరాదు. ఈ విషయం ఆనాడు రెవెన్యూశాఖకు కూడా తెలియదు. నారాయణ గారి శాఖలోనే ఆ జోవోను జారీచేశారు. ఈ విషయం కేబినెట్‌కు కూడా

తెలియదు. జీవో ఇచ్చిన 22రోజుల తర్వాత అంతా అమలైన తర్వాత దీనిని ముఖ్యమంత్రి గారు అప్రూవ్ చేశారు. చట్టానికి వ్యతిరేకంగా చేసిన జీవో గురించి కేబినెట్ సహచరులకు కూడా తెలియదు. చట్టంలో not transferable అని చెబుతున్నా ఆ రికార్డులన్నీ లేవని చెప్పించిన తర్వాత సీఐడి అధికారులు ఎంక్వైరీ చేసిన తర్వాత ఆ రికార్డులన్నీ అవైలబుల్‌గా ఉన్నాయి. ఒరిజినల్ అసైనీలు ఎవరనే రికార్డు కూడా ఉంది. వారు తప్పు చేశారని అనడానికి ఇంతకంటే ఏమి సాక్ష్యాలు కావాలి? ఈ మూడు మండలాల్లోనే రికార్డు పోతుందా? సబ్ రిజిస్ట్రార్స్‌ను భయపెట్టి అసైన్డ్ భూములను రిజిస్టర్ చేయిస్తారా? ఆ సాక్ష్యాలను పెట్టుకుని ప్రభుత్వం అసైనీకి ఇచ్చే డబ్బంతా ఖాతాల్లో వేసుకుంటారా? ఈ వాస్తవాలన్నీ ప్రజలకు తెలిస్తే ఎవరైనా హర్షిస్తారా? ప్రజల సంక్షేమం కోసం పనిచేయవలసిన ప్రభుత్వం వారినే అడ్డగోలుగా ఇంత పెద్దఎత్తున దోపిడీ చేస్తుంటే ప్రభుత్వాల పట్ల, ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం, విశ్వాసం పోదా? ప్రభుత్వాలు ఏర్పడడం ఈ దోపిడీ కోసమేనా అనే భావన కలుగుతుంది కదా! ఏదైనా చేసేముందు అడ్వకేట్ జనరల్ opinion కూడా వారికి అక్కర్లేదు. ఆ అడ్వకేట్ జనరల్ ఒక ఒపీనియన్ ఇస్తే ఆయనను మార్చేశారు. బ్రాహ్మణుడు, ఉత్తముడు అయిన ఆయన ఉన్నది ఉన్నట్లుగా వ్రాసేస్తే ఆయనను ఆ మరునాడే తొలగించారు. అధికార యంత్రాంగం తప్పు చేసిందని నేను అనను. న్యాయశాఖ, సంబంధిత కార్యదర్శి, జిల్లా కలెక్టరు, సీఆర్డీఏ కమిషనరు కూడా వారు ఆనాడు చేసిన పనిని వ్యతిరేకించారు.

**మ.03.00**

అధ్యక్షా, ఏదో ఒక చిన్నదానిని పట్టుకుని కోర్టులో నేను తప్పు చేయలేదని చెబుతున్నారు. ప్రజల చేత ఎన్నికై ఉండొచ్చు కానీ ప్రజల దృష్టిలో నైతికత కోల్పోయినట్లే కదా! ఇంత పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిపోయినట్లే కదా! హైదరాబాద్ పది సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకోకుండా పరిగెత్తుకుంటూ ఇక్కడికి వచ్చారు. ఆ ఉమ్మడి రాజధాని హైదరాబాదును ఉపయోగించుకుంటూనే, ఇక్కడొక మంచి రాజధానిని నిర్మించుకుని వచ్చినట్లైతే బాగుండేది. కానీ అక్కడ దొంగపనిచేసి ఇక్కడకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇక్కడ అందరి కొంప ముంచారు. ఇక్కడకు వస్తూనే దొంగపని ప్రారంభించారు. అక్కడ దొంగపని చేశామన్న కనీసం పశ్చాత్తాపం కూడా లేదు, ఇవన్నీ నిజాలే. ఇంత అడ్డగోలుగా ఈ ప్రాంతంలోని భూములను ఏమి చేశారంటే జీవోనం.41 ప్రకారం భూములిచ్చిన వారందరికీ ఇంటి, వాణిజ్య స్థలాల రూపంలో ఇస్తామని చెప్పారు. ఆ భూములు వీళ్ల పేరునే ఇచ్చుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఆ ఇచ్చే భూమి కూడా కోర్ కేపిటల్‌లోనే అంటే గవర్నర్ బంగళా, సెక్రటేరియేట్ శాఖాధిపతుల కార్యాలయాలున్నచోటనే. ముఖ్యమైన ఏవైతే కోర్ కేపిటల్ ఉంటుందో ఆ దగ్గరలో ఉన్న భూమి తీసి ఈ దొంగలందరికీ పంచి ఇస్తారు. ప్రైమ్ ఏరియాలోనే ఇస్తారు. ఈ విధంగా సెట్ చేసి భూములు కేటాయిస్తారు.

